సోమవారం
29-1-2024
సంపుటి : 20 సంచిక : 139
పేజీలు : 12 + 24
వెల : రూ. 6/-
www.ninadam.co.in
# నినాదం
నిఖార్సైన జర్నలిజం
Mahabubnagar, Nizamabad, Hyderabad, Warangal, Karimnagar, Khammam, Nalgonda,


నియంత పాలన...
# కూలింది
## ప్రజా పాలన వచ్చింది..!

- కేసీఆర్‌ది ఆర్థిక, సాంస్కృతిక విధ్వంసం
- తెలంగాణకు అప్పులు.. కేసీఆర్ కుటుంబానికి ఆస్తులు
- సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టివి ప్రజాస్వామిక అడుగులు
- ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతారు
- ధ్వంసమైన తెలంగాణను బాగుచేసుకోవడమే ముందున్న లక్ష్యం
- కాంగ్రెస్ పాలనలో ఉద్యమకారులకు సముచిత స్థానం
- టీపీసీసీ అధికార ప్రతినిధి, మాజీ మావోయిస్టు నేత గాజర్ల అశోక్ అలియాస్ ఐతు

ఒక ఉద్యమ కబ్జా కోరు నుంచి.. ఒక నియంత నుంచి.. భూస్వామ్య, మతోన్మాద భావజాలం కలగలసిన ఒక అప్రజాస్వామిక పాలకుడి నుంచి ఈ రోజు తెలంగాణ ఊపిరి పీల్చుకుంది.




పదేళ్లుగా తీవ్ర అణచివేతకు గురైన స్వేచ్ఛా గొంతుకను తిరిగి పొందింది. తెలంగాణ అంటేనే పోరుగీతిక.. తెలంగాణ అంటేనే త్యాగాల నిలయం.. అంతటి ఆత్మాభిమాన నేలన.. ఒక నియంత పాలనను ప్రజలు భరి స్తారా..? రాచరిక పోకడను సహి స్తారా..? అది జరగని పని.. అందుకే ఈ ఎన్నికల్లో కేసీఆర్ దగాకోరు పాలనను ప్రజలు విసిరి కొట్టారు. కేసీఆర్ దుబారా పాలనను మట్టికరి పించారు. మంచి మాటున తెలంగాణను నిండాముంచిన కేసీఆర్‌ను.. తిరిగి ఇంటికి పంపించారు. ప్రజలే చరిత్ర నిర్మాతలని మరో సారి నిరూపించారు.. ఇప్పుడు ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కచ్చితంగా ప్రజాస్వామిక పాల నను అందిస్తుంది. ఇందుకు నిదర్శనమే.. పదేళ్లు కనీసం గోడను కూడా తాకడానికి అవకాశం లేని ప్రగతి భవన్‌ను.. ప్రజాభవన్‌గా మార్చారు సీఎం రేవంత్ రెడ్డి.. ముందుముందు మరెన్నో సంస్క రణలు చేపట్టబోతున్నారు.. అని అంటు న్నారు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమి టి అధికార ప్రతినిధి, మాజీ మావోయిస్టు నేత గాజర్ల అశోక్ అలియాస్ ఐతు. ఉమ్మడి వరం గల్ జిల్లాలోని భూపాలపల్లి, ములుగు, పర కాల నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపులో అత్యంత కీలక పాత్ర పోషించిన గాజర్ల అశోక్‌తో ప్రత్యేక ప్రతినిధి మాట్లాడారు. ఈ సంద ర్భంగా అనేక అంశాలను పంచుకు న్నారు. ఈ పదేళ్లలో తెలంగాణకేమో అప్పులు మిగలగా.. కేసీఆర్ కుటుంబానికి మాత్రం అపారమైన ఆస్తులు పెరిగాయని అన్నారు.

➢ మిగతా 2వ పేజిలో..

రెండు రోజుల్లో క్యాంపుకు....
# ఆరున ఓటింగుకు...

- 17 మంది విహార యాత్ర
- అవిస్వాస ఖర్చు యాభై లక్షలు

ఈ మేజర్ మున్సిపాలిటీలో ప్రధాన సమస్యలు అలాగే ఉన్నాయి గానీ కౌన్సిలర్ల విహారయాత్రకు మాత్రం సర్వం సిద్ధమైంది. అవిశ్వాసం పేరిట 17 మంది కౌన్సిలర్లు మరో రెండు రోజుల్లో టూర్ కు వెళ్లనున్నట్లు విశ్వసనీయ సమాచారం. వారం రోజుల తర్వాత కలెక్టర్ నిర్ణయించిన ముహూర్తానికి అంటే వచ్చే నెల ఆరున డైరెక్ట్‌గా ఓటింగ్ కు హాజర య్యేలా ప్లాన్ సిద్ధం చేసుకున్నట్లు తెలిసింది. ఈ విషయమై సోషల్ మీడియాలలో తీవ్రమైన చర్చ జరుగుతున్నది. నినాదం కథనాలు కలకలం రేపుతున్నాయి.






2
(క్యాతనపల్లి చైర్మన్‌గిరీ పార్ట్ - 2)

(రామకృష్ణాపూర్, నినాదం న్యూస్) : మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీ కౌన్సిలర్లు మరో రెండు రోజుల్లో క్యాంపుకు బయలుదేరనున్నట్లు తెలిసింది. 22 మంది కౌన్సి లర్లకు గాను 17 మంది కౌన్సిలర్లు అవిశ్వాసం కోరుతూ కలెక్ట ర్‌కు తీర్మానం ఇచ్చారు. ఈ క్రమంలో ఆ 17 మంది మరో రెండు రోజు ల్లో విహారయాత్రకు బయలుదేరనున్నట్లు విశ్వసనీయ సమాచారం. కాదా ఈ వ్యవహారంపై మున్సి పాలిటీ వ్యాప్తంగా సోషల్ మీడియాలో తీవ్రమైన చర్చ నడుస్తున్నది. సొంత పార్టీ చైర్మన్, వైస్ చైర్మన్‌ల పైనే అవిశ్వాస తీర్మానం పెట్టి మరీ క్యాంపుకు బయలుదేరడానికి సిద్ధమవడం వెనుక వీరి ఆలోచనా ధోరణి ఏమిటన్నది ఎవరికీ అంత పట్టడం లేదు. అభివృద్ధి కోసమే అయితే కౌన్సిల్లో ఈ 17 మందిని అడ్డుకునే వారెవరు అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అవిశ్వాసం పెట్టే అంత బలము న్నప్పుడు అదే బలంతో కౌన్సిల్లో ప్రశ్నించి ప్రజల కోసం పనిచేయవచ్చు కదా అనేది వారి వాదన. కాని వారు ఇప్పుడున్న చైర్మన్, వైస్ చైర్మన్‌ల పనితీరు బాలేదని చెప్పుకుంటున్నారు.

రేవంత్‌కు సీఎం పదవి
# కేసీఆర్ పెట్టిన భిక్ష

- కాళేశ్వరం నీళ్లు తెచ్చి రైతుల కాళ్ళు కడిగాం
- రైతుబంధు రూ. 15 వేలకు పెంచలేదు..
- సగం మంది కాంగ్రెసోళ్లు జైల్లో ఉండేవారు..
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు




**మెదక్, జనవరి 28 (నినాదం న్యూస్):** రేవంత్ రెడ్డికి సీఎం పదవి కేసీఆర్ పెట్టిన భిక్ష అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. పదవి వస్తే బాధ్యత పెరగాలి.. కానీ ఆ పదవిని రేవంత్ కించపరిచేలా వ్యవహరి స్తున్నారని హరీశ్‌రావు మండిపడ్డారు. మెదక్ అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగిం చారు. జ్వరం వచ్చినా మెదక్ మీటింగ్ కదా అని ఓపిక చేసుకుని వచ్చానని ఆయన పేర్కొ న్నారు. మెదక్ పార్లమెంట్ ➢ 2వ పేజిలో..

# రాముడి ప్రాణప్రతిష్ట కోట్లాది మందిని కట్టిపడేసింది

మన్ కీ బాత్‌లో దేశప్రజలను ఉద్దేశించి ప్రసంగించిన ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, జనవరి 28 (నినాదం న్యూస్):** ప్రధాని నరేంద్ర మోడీ ఆది వారం తన రేడియో కార్యక్రమం మన్ కీ బాత్ ద్వారా ఈ ఏడాది తొలిసారిగా దేశప్రజలను ఉద్దే శించి ప్రసంగిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెండు రోజుల క్రితం మనమందరం 75వ రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా జరుపుకున్నాం. ఈ ఏడాది మన రాజ్యాంగం 75 ఏళ్లు పూర్తి చేసుకుంది. దాంతో పాటు సుప్రీంకోర్టు ఏర్పడి 75ఏళ్లు అయింది. ➢ 2వ పేజిలో..






గవర్నర్ ప్రసంగం అంతా
## అబద్దాల పురాణం

- కాలం కలిసి వస్తే వానపాములు కూడా నాగుపాములై బుసలు కొడుతాయి
- పోయింది అధికారం మాత్రమే.. పోరాట పటిమ కాదు : కేటీఆర్



**హైదరాబాద్, జనవరి 28 (నినాదం న్యూస్) :** అమలు కాని హామీలు ఇచ్చి కాంగ్రెస్ అధికా రంలోకి వచ్చిందని కేటీఆర్ తెలి పారు. రూ. 2 లక్షల రైతు రుణ మాఫీ చేయలేదు. రైతుబంధు కింద వారం ➢ 2వ పేజిలో..


కేసీఆర్ ఉద్యమాలు అందరికీ
## స్ఫూర్తిదాయకం
బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత



**హైదరాబాద్, జనవరి 28 (నినాదం న్యూస్):** మధ్య ప్రదేశ్‌లో పీడిత్ అధికార్ యాత్రను బీఆ ర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ప్రారం భిం చారు. కేసీఆర్ ఉద్యమాలు అంద రికీ స్ఫూర్తిదాయకమన్నారు బీఆర్ ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత.

➢ మిగతా 2వ పేజిలో..

సీఎంను కలిసిన సినీ
## ప్రముఖులు




**హైదరాబాద్, జనవరి 28 (నినాదం న్యూస్) :** నూతన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని టాలీవుడ్ ప్రముఖులు మర్యాదపూ ర్వకంగా కలిశారు. నేడు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆయ నకు శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ దిల్ రాజు, తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ ప్రెసిడెంట్ కెఎల్ దామో దర ప్రసాద్, కౌన్సిల్ సెక్రెటరీ వైవీఎస్ చౌదరి, తెలంగాణ స్టేట్

➢ మిగతా 2వ పేజిలో..

# నితీశ్...రికార్డు

రికార్డుస్థాయిలో తొమ్మిదోసారి బిహార్ సీఎంగా ప్రమాణం

- ఏడాదిన్నరలో మళ్లీ కూటమి మార్చిన నితీశ్ కుమార్
- మలుపులు తిరుగుతున్న బిహార్ రాజకీయ చదరంగం
- బీజేపీ నుంచి ఇద్దరికి డిప్యూటీ సీఎంలుగా అవకాశం



తరచూ రాజకీయ భాగస్వాములను మార్చే జేడీయూ అధినేత నీతీశ్ కుమార్ మరో సారి కూటమిని ఫిరాయించారు. రంగులు మార్చడంలో ఊసరవెల్లికి గట్టి పోటీ ఇస్తు న్నారని కాంగ్రెస్ విమర్శించింది. బిహార్ ప్రజల అభీష్టాన్ని ఆయన విస్మరిస్తున్నారని దుయ్యబట్టింది. ఆర్జేడీ, కాంగ్రెస్‌తో కలిసి ఏర్పాటు చేసిన మహాకూటమి నుంచి జేడీయూ అధినేత నీతీశ్ కుమార్ వైదొ లిగి.. బీజేపీ మద్దతుతో కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేశారు. బిహార్‌లో మరోసారి ఎన్‌డీయే సర్కార్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ➢ 2వ పేజిలో..




# నియంత పాలన కూలింది... ప్రజా పాలన వచ్చింది..!

**ప్రశ్న : గాజర్ల కుటుంబం అంటేనే విప్లవోద్యమ చరిత్ర.. మీ నేపథ్యం చెప్పండి?**

**అశోక్ :** గాజర్ల కుటుంబం అంటనే విప్లవోద్యమ చరిత్ర అని మీరు అంటున్నారు.. అది సరికాదు.. ఎందుకంటే.. తెలంగాణలో పల్లెపల్లెనా.. ప్రతీ కుటుంబంలో కనీసం ఒక్కరైనా విప్లవకారుడు ఉంటారు. భూస్వామ్య వ్యవస్థను, ఈ దోపిడీ వ్యవస్థను, దొరతనాన్ని కూలదోయడానికి.. సమసమాజ స్థాపన కోసం ఎందరో తల్లులు తమ బిడ్డలను అడవిలోకి పంపించారు. వందలు, వేలాదిమంది తమ ప్రాణాలను తృణప్రాయంగా ప్రజల కోసం అర్పించారు. అందులో మాదొక కుటుంబం. మా కుటుంబంలో మొదటగా గాజర్ల సారయ్య అలియాస్ ఆజాద్, భాస్కరన్న 1990లోనే అప్పటి పీపుల్స్ వార్ పార్టీలో చేరి విప్లవోద్యమంలో చిట్యాల దళకమాండర్, జిల్లా కమిటీ సభ్యులు, నిజామాబాద్ జిల్లా కార్యదర్శి, పార్టీలో మొదటి ప్లాటూన్ కమాండర్‌గా, రాష్ట్ర, కేంద్ర కమిటీల స్థాయిలో పనిచేస్తూ ఎన్ కౌంటర్‌లో అమరులయ్యారు. అలాగే మరో సోదరుడు గాజర్ల రవి, అలియాస్ గణేష్, ఉదయ్ పేరుతో చర్చల ప్రతినిధిగా వచ్చారు. ప్రస్తుతం ఆయన కేంద్ర కమిటీలో కొనసాగుతున్నారు. నేను కూడా వారి అడుగుజాడల్లోనే నడిచాను. గాజర్ల అశోక్‌గా ఉద్యమంలోకి వెళ్లిన నేను ఐతుగా దండకారణ్యంలో రాష్ట్ర నేతగా పనిచేశాను. ఉమ్మడి వరంగల్ జిల్లాలో అనేక ప్రాంతాల్లో వివిధ హెూదాల్లో పనిచేశాను. సుమారు మూడు దశాబ్దాలపాటు విప్లవోద్యమంలో ఉన్నా. అయితే.. అనారోగ్య కారణాలతో 2016లో జనజీవన స్రవంతిలో కలిశాను.

**ప్రశ్న : ప్రత్యక్ష రాజకీయాల్లోకి ఎందుకొచ్చారు.. కాంగ్రెస్ పార్టీలోనే ఎందుకు చేరారు?**

**అశోక్ :** నేను విప్లవోద్యమంలో మూడు దశాబ్దాలపాటు ఉన్నాను. నా జీవితమంతా ప్రజల మధ్యనే సాగింది. అయితే.. నీళ్లు, నిధులు, నియామకాల నినాదంతో ప్రత్యేక తెలంగాణ అనేది ఎన్నో దశాబ్దాల కల. విప్లవ పార్టీగా పీపుల్స్‌వార్ కూడా తెలంగాణను బలంగా కోరుకుంది. ఉద్యమాన్ని ముందుకు నడిపించింది. ప్రజలను చైతన్యపర్చింది. ఎందరో విద్యార్థి అమరుల త్యాగాల పునాదులపై తెలంగాణ ఏర్పడింది. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గౌరవించి, ఇక్కడి ప్రజల కష్టాలు కేవలం ప్రత్యేక రాష్ట్రంతోనే తీరుతాయని నమ్మిన కాంగ్రెస్ పార్టీ అధినేత్రిగా ఉన్న సోనియాగాంధీ.. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారు. ఏపీలో పార్టీకి తీవ్ర నష్టం జరుగుతుందని తెలిసి కూడా సాహస నిర్ణయం తీసుకున్నారు. నిజానికి.. కేవలం రాజకీయ అవసరాల కోసం టీఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేసిన కేసీఆర్.. తన గారడీ మాటలతో ప్రజా ఉద్యమాన్ని తన చేతుల్లోకి తీసుకున్నారు. నిజంగా చెప్పాలంటే.. చాలా తెలివిగా తెలంగాణ ఉద్యమాన్ని కబ్జా చేశాడు. అందుకే.. ఆయనకు ప్రజల ఆకాంక్షలపై, ప్రజాస్వామిక విలువలపై గౌరవం లేదు. ప్రజలు, ప్రజాస్వామికవాదులు, ప్రజాసంఘాలు.. ఇలా సకల జనుల పోరాటఫలితంగా తెలంగాణ వచ్చింది. కానీ.. స్వరాష్ట్రంలో వీళ్లందరికీ విలువలేకుండా పోయింది. కేవలం.. కేసీఆర్, కేటీఆర్, కవిత, హరీశ్‌రావులకు తెలంగాణ సొంతమన్నట్లుగా వ్యవహరించారు. ఇదంతా చూసిన నేను.. ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలని అనుకున్నాను. ఈ దేశంలో మోడీ పాలనలో సాగుతున్న విధ్వంసకాండను ప్రజలకు వివరించేందుకు భారత్ జోడో యాత్రతో కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు ప్రజాస్వామిక అడుగులు వేసిన రాహుల్‌గాంధీతో కలిసి నడవాలని అనుకున్నాను. ప్రజాస్వామిక తెలంగాణ కోసం పోరాడుతున్న టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డితో కలిసిపని చేయాలని అనుకున్నాను. అందుకే కాంగ్రెస్ పార్టీలో చేరా. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం నా వంతు కృషి చేశా.

**ప్రశ్న : కేసీఆర్‌ది అప్రజాస్వామిక పాలన అన్నారు.. ఎందుకు?**

**అశోక్ :** ముమ్మాటికీ కేసీఆర్‌ది అప్రజాస్వామిక పాలనే.. నియంత పాలనే.. ఇందిరాపార్క్ దగ్గర ధర్నాచౌక్‌ను ఎత్తేశాడు. ప్రజలు, ప్రజాసంఘాలు, ఉద్యోగులు, కార్మికులు.. తమ కష్టాలను చెప్పుకోవడానికి అవకాశం లేకుండా చేశాడు. ఎవరైనా రోడ్డు ఎక్కితే అరెస్టులు చేయించారు. ప్రజా గొంతుకలకు చోటు లేదు. మేధావులకు విలువలేదు. కళాకారులకు స్థానం లేదు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకూ ప్రజల్లో విలువలేకుండా చేశాడు. కేవలం వారిని సంతకాలకే పరిమితం చేశాడు. పథకాల అమలులో శాస్త్రీయత లేదు. 80వేల పుస్తకాలు చదివిన మేధావికి.. తెలంగాణలో కౌలు రైతులను గుర్తించలేరా..? వారికి నేరుగా రైతుబంధు అందేలా చూడలేరా..? ఒక్క పరీక్షను కూడా కోర్టుకు వెళ్లకుండా.. లీకులు లేకుండా నిర్వహించలేరా..? అంతెందుకు.. ధరణి పోర్టల్‌తో మళ్లీ భూస్వాముల చేతుల్లోకి పేదల భూములు వెళ్లేలా చేసిన దుర్మార్గమైన పాలన కేసీఆర్‌ది. కాళేశ్వరం ప్రాజెక్టుతో చుక్క నీరు రాలేదుగానీ.. లక్షకోట్లు నీళ్లపాలు చేశాడు. ఇప్పుడు చెప్పండి.. ఇలాంటి తెలంగాణ కోసమా.. వందలాదిమంది ప్రాణాలు అర్పించింది.. ఇలాంటి తెలంగాణ కోసం సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చింది. ఇక్కడ మరొక విషయం చెప్పాలి.. ఈ పదేళ్లలో తెలంగాణలో జరిగినంత ఆర్థిక, సాంస్కృతిక విధ్వంసం ఉమ్మడి రాష్ట్రంలోనూ జరగలేదని మేధావులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొత్తంగా త్యాగపూరితమైన ఈ నేల స్వభావాన్నే ధ్వంసం చేశాడు. ప్రజా గొంతుకలు లేకుండా.. కేవలం ఒక లంపెన్ సెక్షన్‌ను తయారు చేశాడు. మరి ఇలాంటి పాలకుడు తమకు అవసరం లేదని ఈ ఎన్నికల్లో కేసీఆర్‌ను ప్రజలు ఇంటికి పంపించారు. అందులో నావంతు పాత్ర నేను పోషించా.

**ప్రశ్న:ఆరు గ్యారంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందా..?**

**అశోక్ :** ఇప్పుడు తెలంగాణలో ప్రజాస్వామిక పాలన వచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు నాయకత్వంలో అన్నివర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుంది. ఎన్నికల ముంగిట ఇచ్చిన హామీ ఆరు గ్యారంటీల అమలు వేగవంతంగా కొనసాగుతోంది. మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణను అప్పులకుప్పగా మార్చారు. దానిని అధిగమించడానికి ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డి.. కార్యాచరణ మొదలు పెట్టారు. ఆ దిశగా వేంగంగా అడుగులు వేస్తున్నారు. కేసీఆర్ నియంత పదేళ్ల పాలనలో తెలంగాణ ప్రజలు ఎంతటి ఇబ్బందులకు గురయ్యారో.. కాంగ్రెస్ పాలనలో చాలా సంతోషకరమైన జీవితం గడిపే వాతావరణం ఇప్పటికే ఏర్పడింది. గ్రామగ్రామాల ప్రజాపాలన సభలు కొనసాగుతున్నాయి. రాజకీయాలకు అతీతంగా.. ఎక్కడ కూడా నాయకుల ప్రమేయం లేకుండా.. కేవలం అధికారుల కనుసన్నల్లోనే దరఖాస్తుల స్వీకరణ చేపడుతున్నారు. ఇంతటి పారదర్శక పాలనలో తప్పకుండా అన్నివర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుంది. రాబోనే పార్లమెంట్ ఎన్నికల్లోనూ తెలంగాణలోని అన్ని స్థానాల్లోనూ కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయం. ప్రజలంతా కూడా తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకోవాలని చూస్తున్నారు.

# రేవంత్‌కు సీఎం పదవి కేసీఆర్ పెట్టిన భిక్ష

పరిధిలోని 7 అసెంబ్లీ స్థానాల్లో 6 చోట్ల మనమే గెలిచాం. స్వల్పఓట్ల తేడాతోనే పద్మమ్మ ఓడిపోయిందని తెలిపారు. ఏది జరిగినా మన మంచికే. ఏవి పాలో, ఏవి నీళ్లో ప్రజలకు అర్థమైంది. బడ్జెట్ లేదని తెలిసినా కాంగ్రెస్ ప్రజలను ఆశపెట్టి మోసం చేసింది. కర్నాటకలో 5 గ్యారంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ 8 నెలలు దాటినా ఆ హామీలను అమలు చేయలేదు. పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పార్టీ గెలిచే సరిస్థితి లేదని అక్కడి ప్రజలు చెప్పారని హరీశ్‌రావు గుర్తు చేశారు. ఆరు నెలల దాటితే ఇక్కడ స్థానిక ఎన్నికలు వస్తాయని, అప్పుడు ప్రజలు మనల్ని వెతుక్కుని ఓటు వేస్తారని హరీశ్‌రావు తెలిపారు. ఉచిత కరెంట్ రావడం లేదు. మోటర్లు, ట్రాన్స్ ఫార్మర్లు కాలిపో తున్నాయి. కరెంట్ మోటార్లను రిపేర్ చేసే వ్యాపారం పెరిగింది. జనరేటర్ల వ్యాపారం పెరిగింది. కాంగ్రెస్ తెచ్చిన మార్పు ఇదే. కాంగ్రెస్ ప్రచారంలో అబద్ధాలు, పాలనలో అసమర్థత కనిపిస్తున్నాయి. పాలించడం చేతగాక ప్రతిపక్షాలను వేధిస్తున్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలనే అమలు చేయాలని కోరుతుంటే అసహనంతో దాడులు చేస్తున్నారు. కేసులు పెట్టి బెదిరిస్తున్నారు. మేం కేసులు పెట్టివుంటే సగం మంది కాంగ్రెస్ వాళ్లు జైళ్లలో ఉండేవారు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

చిత్తశుద్ధి నిరూపించుకోవాలి.. రైతుబంధు రూ. 15 వేలకు పెంచలేదు.. పదివేలు కూడా సరిగ్గా రావడం లేదు. రూ. 2 లక్షల రైతు రుణమాఫీ చేయలేదు. పింఛన్ రూ. 4 వేలు పెరగలేదు. వడ్లకు బోనస్ పెరగలేదు. అక్కాచెల్లెళ్లకు రూ. 2500 రాలేదు. అధికారంలోకి వచ్చి రెండు నెలలైనా పింఛన్ పెంచలేదు. పింఛన్ పెంచడానికి ఏ ప్రక్రియ కూడా అవసరం లేకపోయినా ఎందుకు పెంచడం లేదు? వంద రోజుల్లో హామీలు నెరవేర్చకపోతే ప్రజలు కర్రు కాల్చి వాతపెడతారు.

రూ. 2 లక్షల రుణమాఫీ చేయకుండా పార్లమెంటు ఎన్నికలకు వెళ్తే ప్రజలు ఓటు వేయరు. పార్లమెంటు ఎన్నికల కోడ్ రాకముందే కాంగ్రెస్ హామీలను నిలబెట్టుకుని చిత్తశుద్ధి నిరూపించుకోవాలి అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఇదేనా అభివృద్ధి..? మేం ఎన్నికల మేనిఫెస్టోలో ఇవ్వని హామీలను కూడా అమలుచేశాం.. కాళేశ్వరం నీళ్లు తెచ్చి రైతుల కాళ్ళు కడిగాం అని హరీశ్‌రావు గుర్తు చేశారు. ఇంటింటికి మంచినీళ్లు, 11 లక్షలమంది ఆడబిడ్డలకు కల్యాణ లక్ష్మి, రైతు బంధు హామీలను ఎన్నికల్లో ఇవ్వకపోయినా అమలు చేశాం. కరోనా కష్ట సమయంలో సైతం ప్రభుత్వం దగ్గర పైసల్లేకపోయినా బిల్లులు, ఎమ్మెల్యల జీతాలు ఆపి రైతుంబంధు ఇచ్చాం. ఇప్పుడు ఏ సమస్యా లేకపోయినా కాంగ్రెస్ ఎందుకు ఇవ్వడం లేదు? రేవంత్ పాలనను కేసీఆర్ పాలనతో పోల్చి చర్చలు పెట్టండి. కాంగ్రెస్ దళితబంధు పక్కన పెట్టింది. గొల్లకుర్మలకు గొర్రెలు ఇవ్వడం లేదు. రూ. 2 లక్షల సాయం కూడా అందలేదు. కేసీఆర్ ప్రారంభించిన పనులను అడ్డుకుంటున్నారు. వచ్చిన నిధులను వెనక్కి పంపుతున్నారు. ఇదేనా అభివృద్ధి? అని హరీశ్‌రావు నిలదీశారు.

భవిష్యత్ మనదే.. భవిష్యత్ మనదే..

పార్లమెంటు ఎన్నికల్లో కష్టపడి పనిచేసి మెదక్‌లో భారీగా ఓట్లు వేయిద్దాం అని హరీశ్‌రావు పిలుపు నిచ్చారు. పద్మమ్మ ఓడిపోయినా ప్రజలకు అందుబాటులో ఉంటు న్నారు. మనం చేసిన మంచి పనులను ప్రచారం చేసుకో లేకపోయాం. కాంగ్రెస్ హామీలపై చర్చ పెట్టాలి. ఇచ్చిన హామీలు అమలు చేసేదాక ప్రభుత్వం మెడలు వంచుతాం. అసెంబ్లీలో ప్రజల పక్షాన కొట్లాడుతాం. కార్యకర్తలు అధైర్యపడొద్దు. పార్టీ మీకు అండగా ఉంటుంది. చీకటి తర్వాత వెలుగు వస్తుంది. ఓటమి తర్వాత గెలుపు దక్కుతుంది. మెదక్‌లో గులాబీ జెండా ఎగరేస్తాం అని హరీశ్‌రావు ధీమా వ్యక్తం చేశారు.

## రెండు రోజుల్లో క్యాంపుకు....

# ఆరున ఓటింగుకు...

**ఆదాయం ప్రశ్నించినందుకేనా...** కాగా క్యాతనపల్లి మున్సిపాలిటీ భౌగోళికంగా చాలా పెద్దది. ఇందులో రామకృష్ణాపూర్, క్యాతనపల్లి శేషుపల్లి, దుబ్బపల్లి, కుర్మపల్లి గద్దెరాగడి, తిమ్మాపూర్ లాంటి ప్రధాన ప్రాంతాలు ఉన్నాయి. వీటిలో రామకృష్ణాపూర్ నుండి మున్సిపాలిటీకి సింగరేణి ఇచ్చే ఆదాయం తప్ప ఇతరత్రా ఎలాంటి ఆదాయం పెద్దగా లేదు. క్యాతనపల్లి, దుబ్బపల్లి, కురుమపల్లి, గద్దెరాగడి, తిమ్మాపూర్ నుండే ప్రధానంగా కొత్త నిర్మాణాల ఆదాయం వస్తోంది. రియల్ ఎస్టేట్ అధికంగా తిమ్మాపూర్, గద్దరాగడి లోనే నడుస్తున్నది. అయితే మున్సిపల్ ఆదాయానికి ఇవే ప్రధాన వనరుగా మారడంతో ఇక్కడినుండి వచ్చే ఆదాయంతోనే మున్సిపాలిటీ నడపాల్సిన పరిస్థితి ఉంది. ఈ క్రమంలో ఆదాయంపై ప్రస్తుత చైర్మన్, వైస్ చైర్మన్ ప్రశ్నించినందుకే కొంతమంది కౌన్సిలర్లు అవిశ్వాసం వైపు దృష్టి పెట్టారని అభిప్రాయాలు వినవస్తున్నాయి. ఇదిలా ఉండగా అసలు ప్రస్తుతం ఉన్న చైర్మన్ , తన కుటుంబ సమస్యలు, వ్యక్తిగత సమస్యలు తప్ప మునిసిపాలిటీ పై ఎప్పుడు కూడా చైర్మన్ స్థాయిలో దృష్టి పెట్టలేదని ఆరోపణలు ఉన్నాయి. కేవలం సమావేశంలో హాజరవ్వడం, ఉన్నతాధికారులు, మాజీ ఎమ్మెల్యే పెట్టమన్నచోట సంతకాలు పెట్టడం తప్ప ఆమె పెద్దగా చేసింది ఏమీ లేదన్న అభిప్రాయాలు కూడా వినవస్తున్నాయి.

**ఇద్దరు పొత్తుల యాభై లక్షలు...**

కాగా ఈ అవిశ్వాస ఖర్చు దాదాపు ఈ యాభై లక్షలు ఉంటుందని ఒకరిద్దరి కౌన్సిలర్లు 'నినాదం'తో అన్నారు. 17 మంది లో చైర్మన్, వైస్ చైర్మన్ అభ్యర్థులు ఇద్దరు మినహా మిగిలిన పదిహేను మందికి మనిషికి మూడు లక్షలు ఇచ్చేందుకు అంగీకారం కుదిరినట్లు సమాచారం. ప్రస్తుతం తలా ఒక లక్ష ఇచ్చి అవిశ్వాసానికి తీసుకెళ్లి, విందులు వినోదాలు ఏర్పాట్లు చేసి మరో రెండు లక్షలు ఇచ్చి కౌంటింగ్ కు నేరుగా తీసుకువచ్చేందుకు ప్లాన్స్ వేసుకున్నట్లు సమాచారం. కాగా ఇందులో ఒకరిద్దరి కాస్త ఎక్కువ ఇస్తున్నట్లు కూడా ఆరోపణలు ఉన్నాయి. ఏదేమైనా సంవత్సరం కాలం మాత్రమే ఉండే ఈ పాలకవర్గం కోసం యాభై లక్షలు ఖర్చు చేస్తున్నారంటే ఎంత ఆదాయం ఉండి ఉండవచ్చు అనేది సోషల్ మీడియాలో చర్చ జరుగుతున్నది.

ఆ ఎనిమిది మందికే గిరాకీ ... తరువాతి సంచికలో..

## ఓటమి భయంతోనే ఇండియా

# కూటమిపై బీజేపీ కుట్రలు : నారాయణ



**హైదరాబాద్, జనవరి 28 (నినాదం న్యూస్) :** ఓటమి భయంతోనే ఇండియా కూటమిని బలహీనపరిచేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ విమర్శించారు. ఇండియా కూటమిలో ఇన్నాళ్లు కీలక పాత్ర పోషించిన బిహార్ సీఎం నితీశ్ కుమార్ కక్కిన కూడు తినేందుకే తిరిగి ఎన్డీయే కూటమిలోకి వెళ్లారని దుయ్యబట్టారు. హైదరాబాద్‌లోని ముఖ్దూం భవన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నారాయణ మాట్లాడారు. ఫిబ్రవరి 2, 3, 4వ తేదీల్లో సీపీఐ జాతీయ సమితి సమావేశాలను హైదరాబాద్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. పదేండ్లు అధికారంలో ఉండి ప్రధాని మోదీ దేశానికి చేసింది ఏమీ లేదని.. అందుకే శ్రీరాముడి పేరు చెప్పుకుని గెలిచేందుకు ప్రయత్నిస్తున్నారని నారాయణ విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల ముందు అయోధ్య రామ మందిరాన్ని ప్రారంభించి జనాలు తమవైపు తిప్పుకో వాలని బీజేపీ ప్లాన్ చేసుకుందని.. అందుకే ఆలయ నిర్మాణం పూర్తికాకపోయినా ప్రారంభించారని అన్నారు. బీజేపీ పదేండ్ల కాలంలో కొత్తగా ఒక్క ప్రభుత్వ రంగ సంస్థను గాని, నీటి పారుదల ప్రాజెక్టులను గాని తీసుకురాలేదని.. పైగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలనే ప్రైవేటుపరం చేశారని విమర్శించారు. దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు మోదీ ప్రతిజ్ఞ చేసినట్టుగా కనిపిస్తుందని ఆరోపించారు. ఇక రాష్ట్రంలో అదానీ పెట్టుబడులపైనా నారాయణ స్పందించారు. తెలంగాణ రాష్ట్రానికి ఉపయో గపడేలా, అభివృద్ధి చేసే క్రమంలో వ్యాపారం చేస్తే తమకు అభ్యంతరం లేదని.. రాష్ట్రాన్ని అమ్మే పద్ధతి పట్లనే తమకు అభ్యంతరమని స్పష్టం చేశారు.

# రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమానికి కృషి : టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్

రిటైర్డ్ ఆర్టీసీ అధికారులు, సిబ్బంది సంక్షేమానికి టీఎస్ఆర్టీసీ యాజ మాన్యం కట్టుబడి ఉందని ఆ సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు. దీనికోసం ప్రభుత్వ సహకారంతో కృషి చేస్తామని అన్నారు. ప్రజా రవాణా వ్యవస్థ బాగుకోసం రిటైర్డ్ ఉద్యోగులు అకుంఠిత దీక్షతో నిబద్ధత, క్రమ శిక్షణతో చేసిన సేవలు గొప్పవని ఆయన కొనియా డారు. హైదరాబాద్ ఖైరతాబాద్‌లోని విశ్వేశ్వరయ్య భవన్‌లో స్టేట్ రోడ్డు ట్రాన్స్ పోర్ట్ కార్పొరేషన్స్ రిటైర్డ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆదివారం నిర్వహించిన ఐదో వార్షిక సమావేశానికి సజ్జనార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా 75 ఏండ్లు నిండిన 41 మంది విశ్రాంత ఆర్టీసీ ఉద్యోగులను ఆయన ఘనంగా సన్మానించారు. అనంతరం సజ్జనార్ మాట్లాడుతూ.. రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగుల సలహాలు, సూచనలతో సంస్థలో ఎన్నో వినూత్న కార్యక్ర మాలను ప్రవేశపెట్టామని తెలిపారు. ఆర్టీసీ రెగ్యులర్ అధికారులు, సిబ్బందితో పాటు రిటైర్డ్ ఎంప్లాయిస్ ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని.. టీఎస్ఆర్టీసీ తార్నాక ఆస్పత్రిని సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిగా తీర్చిదిద్దామని పేర్కొన్నారు. తార్నాక ఆస్పత్రిలో గుండె సంబంధిత సర్జరీలు తప్ప.. అన్ని వైద్య సేవలను అందిస్తున్నామని వివరించారు. రిటైర్డ్ ఎంప్లాయిస్‌కు లైఫ్ టైం ఐడీ కార్డులను సంస్థ మంజూరు చేసిందని, స్పౌస్ తో పాటు రిటైర్డ్ ఎంప్లాయిస్‌కి ఉచితంగా బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించినట్లు వివరించారు. ఉమ్మడి ఆర్టీసీలో రిటైరైన ఎంప్లాయిస్‌కు డీలక్స్ బస్సుల వరకు ఇంటర్ స్టేట్‌లో ఉచితంగా ప్రయాణించే వెసులుబాటును కల్పించామని తెలిపారు. పదవీ విరమణ పొందగానే సెటిల్ మెంట్ డ్యూస్ ని ఎప్పటికప్పుడు క్లియర్ చేస్తున్నామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో తమ సమస్యలను రిటైర్డ్ ఆర్టీసీ అధికారులు సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ దృష్టికి రాగా.. వాటిని ప్రభుత్వ సహకారంతో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని వారితో చెప్పారు.




# సీఎంను కలిసిన సినీ ప్రముఖులు..

ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ సునీల్ నారాయణ, సెక్రటరీ కె.అనుపమ రెడ్డి, ఎంప్లాయిస్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ అనిల్ కుమార్, సెక్రెటరీ టీఎస్ఎన్ దొర, ప్రొడ్యూసర్స్ గిల్డ్ ప్రెసిడెంట్ పీవీ రవి కిషోర్, ట్రెజరర్ బాపినీడు, సుప్రియ తదితరులు.. ఆయనను కలిసి పుష్ప గుచ్ఛాలను అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఇందుకు సంబంధించిన ఫోటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ గా మారింది. చిత్ర పరిశ్రమలో ఉన్న సమస్యల గురించి, చిత్ర పరిశ్రమ డెవలప్ మెంట్ గురించి సుదీర్ఘ చర్చలు జరిగినట్లు తెలుస్తోంది. అందరి మాటలను శ్రద్ధగా విన్న రేవంత్ రెడ్డి.. కచ్చితంగా చిత్ర పరిశ్రమ ఎదుగుదలకు కృషి చేస్తామని తెలిపినట్లు సమాచారం.

# కేసీఆర్ ఉద్యమాలు అందరికీ స్ఫూర్తిదాయకం

ఇవాళ ఆమె మీడియాతో మాట్లాడుతూ.. దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఉండాలన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఓబీసీలకు కాంగ్రెస్ ఎందుకు న్యాయం చేయలేదని, కేంద్రంలో బీసీలకు ప్రత్యే మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలన్నారు ఎమ్మెల్సీ కవిత. బీసీల కులగణనను వెంటనే చేపట్టాలన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత 10 సంవత్సరాలు సీఎంగా ఉండి అన్ని వర్గాల ప్రజలకు ఎన్నో మంచి పనులు చేశారని, ముఖ్యంగా రైతుల కోసం కేసీఆర్ చేసినన్ని కార్యక్రమాలు ఎవరూ చేయలేదని చెప్పారు. తెలంగాణను సీఎం కేసీఆర్ పారిశ్రామికంగా అభివృద్ధి చేసి దాదాపు 30 లక్షల మందికి ఉద్యోగాలు కలిగేలా చేశారని గుర్తు చేశారు. పెద్ద పరిశ్రమలు లేని కారణంగా చదువుకున్న పిల్లలు కూడా దూర ప్రాంతాలకు వెళ్లి పనిచేసుకోవాల్సిన పరిస్థితి మధ్య ప్రదేశ్‌లో ఉందని ఈ దుస్థితి మారాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ పెద్దపెద్ద మాటలు మాట్లాడుతున్నారని కవిత దుయ్యబట్టారు. దేశంలో ఓబీసీ న్యాయమూర్తులు ఎంత మంది ఉన్నారని రాహుల్ గాంధీ అడుగుతున్నారని, అది ఎవరి తప్పు? అనేక సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండి ఓబీసీ న్యాయమూర్తుల సంఖ్యను ఎందుకు పెంచలేక పోయిందని ఆరోపించారు.

# నితీశ్...రికార్డు

**హైదరాబాద్, జనవరి 28 (నినాదం న్యూస్) :** బిహార్ ముఖ్యమంత్రి జేడీయూ అధినేత నితీశ్ కుమార్ రికార్డుస్థాయిలో తొమ్మిదో సారి ప్రమాణస్వీకారం చేశారు. రాజ్‌భవన్‌లో నితీష్ కుమార్‌తో గవర్నర్ రాజేంద్ర అర్లేకర్ ప్రమాణం స్వీకారం చేయించారు. తొమ్మిదోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన నితీశ్.. సరికొత్త రికార్డును నెలకొల్పారు. నితీశ్‌తో పాటు మరో ఎనిమిది మందిని మంత్రులుగా ప్రమాణస్వీకారం చేయించారు గవర్నర్. బీజేపీకి చెందిన విజయ్ కుమార్ సిన్హా, సామ్రాట్ చౌదరిలను డిప్యూటీ సీఎంలుగా నియమించారు. జేడీయూ నుంచి ముగ్గురు, బీజేపీ నుంచి ముగ్గురు, హిందూస్థాన్ అవామ్ మోర్చా నుంచి ఇద్దరు, ఒక స్వతంత్ర ఎమ్మెల్యే మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. ఈ ప్రమాణ కార్యక్రమానికి బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా హాజరయ్యారు. మహాకూటమి నుంచి బయటకొచ్చిన నితీశ్.. మళ్లీ ఏడాదిన్నర తర్వాత ఎన్డీయేతో జట్టుకట్టారు. జేడీయూకు చెందిన బిజేంద్ర ప్రసాద్, విజయ్ కుమార్ చౌదరి, శ్వరణ్ కుమార్‌లు, బీజేపీకి చెందిన విజయ్ సిన్హా, సామ్రాట్ చౌదరి, ప్రేమ్ కుమార్, హిందూస్థానీ అవామీ మోర్చాకు చెందిన సతీశ్ కుమార్ సుమన్, స్వతంత్ర ఎమ్మెల్యే సుమిత్ కుమార్‌లను మంత్రివర్గంలోకి తీసుకున్నారు. బిహార్ ముఖ్యమంత్రి పదవికి ఆదివారం ఉదయం రాజీనామా చేసిన నితీశ్ కుమార్.. మళ్లీ బీజేపీ మద్దతుతో సాయంత్రమే సీఎంగా ప్రమాణం చేయడం విశేషం. జీవితంలో ఇక బీజేపీతో కలిసేది లేదని 2022 సెప్టెంబరులో ప్రకటించిన.. నితీశ్ ఏడాదిన్నరలోనే మళ్లీ ఎన్డీఏతో జట్టుకట్టారు. మరికొద్ది రోజుల్లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న వేళ.. బిహార్ రాజకీయ పరిణామాలు ఉత్కంఠ రేపుతున్నాయి

## రాముడి ప్రాణప్రతిష్ట కోట్లాది మందిని కట్టిపడేసింది

2024 మొదటి మన్ కీ బాత్ కార్యక్రమంలో.. రామ మందిరంలో ప్రతిష్టాపన కార్యక్రమాన్ని కూడా ప్రధాని మోడీ ప్రస్తావించారు. ఆయన మాట్లాడుతూ.. 'అయోధ్యలో ప్రాణ ప్రతిష్ఠా కార్యక్రమం కోట్లాది మంది దేశ ప్రజలను ఒక్కతాటిపైకి తెచ్చింది. అందరి భావాలు ఒక్కటే, అందరి భక్తి ఒక్కటే, అందరి మాటల్లో రాముడు దేశంలోని ఎందరో రామభజనలు పాడి శ్రీరాముని పాదాల చెంత అర్పించారు. జనవరి 22 సాయంత్రం దేశం మొత్తం రామజ్యోతి వెలిగించి దీపావళిని జరుపుకుంది. ఈసారి జనవరి 26న జరిగిన కవాతు చాలా అద్భుతంగా సాగింది. అయితే పరేడ్‌లో మహిళా శక్తిని చూడడమే ఎక్కువగా చర్చనీయాంశమైందని ప్రధాని మోడీ అన్నారు. సెంట్రల్ సెక్యూరిటీ ఫోర్సెస్, ఢిల్లీ పోలీసుల మహిళా కంటెంజెంట్లు విధి మార్గంలో కవాతు ప్రారంభించినప్పుడు, ప్రతి ఒక్కరూ గర్వంతో నిండిపోయారు. ఈసారి 13 మంది మహిళా అథ్లెట్లకు అర్జున అవార్డు లభించింది. ఈ మహిళా అథ్లెట్లు ఎన్నో పెద్ద టోర్నమెంట్లలో పాల్గొని భారతదేశ పతాకాన్ని ఎగురవేశారు. దేశంలోని మహిళలు ప్రతి రంగంలో అద్భుతాలు చేస్తున్నారు. మూడు రోజుల క్రితం, దేశం పద్మ అవార్డులను ప్రకటించింది. ఇందులో అట్టడుగు వర్గాలతో మమేకమై సమాజంలో పెద్ద మార్పులు తీసుకురావడానికి కృషి చేసిన వ్యక్తులకు పద్మ గౌరవాలు ఇస్తున్నారు. ఈ వ్యక్తులు మీడియాకు దూరంగా సామాజిక సేవలో నిమగ్నమై ఉన్నారు. పద్మ అవార్డు ప్రకటించిన తర్వాత ఇలాంటి వారిపై సర్వత్రా చర్చ జరగడం సంతోషకరమని మోడీ అన్నారు. ప్రధాని మాట్లాడుతూ, 'ఈసారి ఛత్తీస్‌గఢ్‌కు చెందిన హేమ్‌చంద్ మాంఝీ కూడా పద్మ అవార్డును అందుకున్నారు. వైద్యరాజ్ హేమ్‌చంద్ మాంఝీ కూడా ఆయుష్ సిస్టం ఆఫ్ మెడిసిన్ సహాయంతో ప్రజలకు చికిత్స చేస్తారు. ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్‌లో 5 దశాబ్దాలకు పైగా పేద రోగులకు సేవలందిస్తున్నారు. కాగా, శ్రీమతి యానుంగ్ అరుణాచల్ ప్రదేశ్ నివాసి, మూలికా ఔషధ నిపుణురాలు. ఆది గిరిజనుల సంప్రదాయ వైద్య విధానాన్ని పునరుద్ధరించేందుకు ఆయన ఎంతో కృషి చేశారు. ఈ కృషికి గానూ ఈసారి ఆయనకు పద్మ అవార్డు కూడా లభించింది.

# గవర్నర్ ప్రసంగం అంతా అబద్ధాల పురాణం

రోజుల్లోనే రూ. 7,500 కోట్లు రైతుల ఖాతాల్లో వేసిన ఘనత కేసీఆర్‌ది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది.. కరెంట్ కష్టాలు మొదలయ్యాయి. తెలంగాణ తెచ్చింది గులాబీ జెండానే. పోయింది అధికారం మాత్రమే.. పోరాట పటిమ కాదు. ప్రజల పక్షాన ప్రశ్నించడంలో కేసీఆర్ కంటే పదునైన గొంతు దేశంలో లేదు. రేవంత్ రెడ్డి ప్రజలు ఎన్నుకున్న ముఖ్యమంత్రి కాదు. ఢిల్లీ మేనేజ్‌మెంట్ కోటా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. కేసీఆర్ లేకుంటే తెలంగాణ వచ్చేదా..? తెలంగాణ రాకుంటే సీఎం, డిప్యూటీ సీఎం పదవులు మీకు దక్కేవా..? రేవంత్ రెడ్డి పలికేవన్నీ ప్రగల్భాలే. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తప్పించుకునేందుకు రోజుకో అవినీతి కథ అల్లుతున్నారు. ఇక్కడ అవినీతి.. అక్కడ అవినీతి అని కథలు చెబుతున్నారు. అధికారం మీ చేతుల్లోనే ఉంది.. అవినీతిని వెలికితీయమనే చెబుతున్నాం. అవినీతి జరిగినట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోండి. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా తప్పించుకుంటే వదిలిపెట్టం అని కేటీఆర్ హెచ్చరించారు. అధికారంలోకి వస్తామని కాంగ్రెస్ కూడా నమ్మలేదు అని కేటీఆర్ తెలిపారు. డిక్లరేషన్ల పేరుతో ప్రజలను మోసం చేశారు. కేసీఆర్ చెప్పిందే నిజమైందని ప్రజలు భావిస్తున్నారు. ఉచిత బస్సు పథకంతో ఆటో డ్రైవర్ల బతుకులు ఆగం అయ్యాయి. ఫ్రీ బస్సు పథకంతో బస్సుల్లో యుద్ధాలు జరుగుతున్నాయి. ఏదైనా పథకం తెస్తే ఆలోచించి తేవాలి. గవర్నర్ ప్రసంగం అంతా అబద్ధాల పురాణం. శ్వేతపత్రం పెడితే.. ధీటుగా జవాబిచ్చాం. కేసీఆర్ పంపిన ముగ్గురు సైనికులే అసెంబ్లీలో అదరగొట్టారు. కేసీఆర్ ప్రతిపక్షంలో ఉంటేనే పవర్ ఫుల్. కాంగ్రెస్, బీజేపీ ములాఖత్ అయ్యాయి. మీ గురువులతోనే కాలేదు.. మీతో ఏం అవుతుంది..? రేవంత్ రెడ్డి కేసీఆర్ కాలి గోటికి కూడా సరిపోడు. సిరిసిల్ల నేతన్నలకు బీఆర్ఎస్ అండగా ఉంటుంది అని కేటీఆర్ భరోసా ఇచ్చారు.

## కాంగ్రెస్‌లో చేరినట్లు వస్తున్న వార్తల్లో వాస్తవం లేదు

### బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్



సీఎం రేవంత్ రెడ్డిని రాజేంద్రనగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదివారం ముఖ్యమంత్రి నివాసానికి వెళ్లిన ఆయన.. దాదాపు అరగంట పాటు రేవంత్ రెడ్డితో సమావేశమయ్యారు. దీంతో ప్రకాశ్ గౌడ్ పార్టీ మారబోతున్నట్లు ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో స్పందించిన ప్రకాశ్ గౌడ్.. తాను కాంగ్రెస్‌లో చేరినట్లు వస్తున్న వార్తల్లో వాస్తవం లేదని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రిని కలవడంలో ఎలాంటి రాజకీయ ఉద్దేశం లేదని ప్రకాశ్ గౌడ్ తెలిపారు. తన నియోజకవర్గంలోని భూసమస్యలను పరిష్కరించాలని కోరేందుకు ముఖ్యమంత్రి నివాసానికి వెళ్లానని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరినట్లు చెప్పారు. తన విజ్ఞప్తికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని అన్నారు.

# చిగురు మామిడి మండలంలో మంత్రి పొన్నం పర్యటన







- గ్రామపంచాయతీల ప్రారంభోత్సవాలు,శంకుస్థాపనలు చేసిన మంత్రి.
- సర్పంచులకు ఎన్ని ఇబ్బందులు ఉన్నా గ్రామాలను అభివృద్ధి చేసిండ్రు.
- మంత్రి పొన్నం ప్రభాకర్

**భీమదేవరపల్లి/హుస్నాబాద్ జనవరి 28 (నినాదం న్యూస్):** హుస్నాబాద్ నియోజక వర్గంలోని చిగురుమామిడి మండలంలో తెలంగాణ రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించారు. రేకొండ గ్రామంలో అలీ అండ్ శ్రమజీవి కోఆపరేటివ్ స్టోర్ 501 వార్షికోత్సవ స్వర్ణోత్సవాలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే వ్యవస్థాపక అధ్యక్షులు చాడా వెంకటరెడ్డి తో కలిసి ముద్రంగా నిర్మించిన గోదాములను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రతి రైతు సహకార సంఘంలో సభ్యునిగా చేరాలని అన్నారు. సీతారాంపూర్ గ్రామంలో 20 లక్షల బియ్యంతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. చిన్న ముదుకు నూరులో యాదవ సంఘం కమ్యూనిటీ హాల్ లో ప్రారంభించారు. రామంచ నుండి ముదిమాణిక్యం వరకు నిర్మించబోయే రోడ్డుకు శంకుస్థాపన చేశారు. గంగిరెడ్డి పల్లె గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఉద్దేశించి మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సర్పంచ్ ల పదవి కాలం ఈ నెల 31 న ముగుస్తుంది. కొత్తగా నిర్మించిన గ్రామ పంచాయతీ ల నిర్మాణం వాళ్ళ ఆకాంక్షలకు అనుగుణంగా వారి హయాంలో ప్రారంభించుకోవాలని ఆరాటం ఉంది..తప్పకుండా వాళ్ళ ఆకాంక్ష లకు అనుగుణంగా వీలైనన్ని గ్రామ పంచాయతీలు ప్రారంభిస్తున్నాం..గత 10 సంవత్స రాలుగా జాప్యం జరిగింది.. అభివృద్ధి నిరంతర ప్రక్రియ..శాసన సభ్యులు మారిన ప్రభుత్వాలు మారిన కార్యక్రమం కొనసాగుతుంది.

**ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు**

గత 5 సంవత్సరాలుగా గ్రామాల అభివృద్ధికి మీరు పడ్డ కష్టానికి శుభాకాంక్షలు..ప్రతి సర్పంచ్ కి ఎన్ని ఇబ్బందులు ఉన్నాగ్రామాన్ని పట్టుకొని ఉన్నారు..వచ్చే వేసవి కాలంలో ఎలాంటి తాగు నీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నాం..ప్రజలు ఏ ఇబ్బం దులు ఉన్నా అధికారుల దృష్టికి తీసుకెళ్లాలి

# బంజారా సంస్కృతి ఉట్టిపడేలా డైరీ క్యాలెండర్

## ఎమ్మెల్యేలు బత్తుల, జయవీర్



**మిర్యాలగూడ, జనవరి 28( నినాదం న్యూస్):** బంజారా సంస్కృ తి సాంప్రదాయాలు ఉట్టిపడేలా బంజారా అఫీషియల్ క్యాలెండర్ డైరీ తయారు చేయబడిందని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి లు అన్నారు. ఆదివారం మిర్యాలగూడలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బంజారా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించబడిన డైరీ, క్యాలెండర్‌ను వారు ఆవిష్కరించి మాట్లాడారు. బంజారా పండుగలు, గోత్రనామాలను ప్రచురించడంతోపాటు బంజారాలు పూజించే సంత్ సేవలాల్ మహారాజ్ చిత్రపటం చిత్ర పటాన్ని క్యాలెండర్ డైరీలో ప్రత్యేకంగా పొందుపరచా లని చెప్పారు. ప్రత్యేకంగా క్యాలెండర్ డైరీ తయారు చేసిన బంజారా ఉద్యోగ సంఘ నాయకులను వారు అభినందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ రాష్ట్ర నాయకులు దీరావత్ స్కైలాబ్ నాయక్ బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథ నాయక్, గోపి నాయక్ సబ్ ఇన్స్పెక్టర్లు శ్రీను నాయక్, శ్రీనివాస్ నాయక్ సైదా నాయక్, విజయ్ నాయక్ తిరుపతి నాయక్,రవి నాయక్, పార్వతీ చౌహాన్, ధర్మానాయక్,నానిక్య నాయక్, మక్ల నాయక్,సేట్య నాయక్, శంకర్ నాయక్, రామ్ సింగ్ నాయక్, సిద్ధు నాయక్, వెంకటేష్,ఉపేందర్ రెడ్డి, శ్రీనివాస్,శంకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో ప్రతిఒక్కరికి హక్కులు

- అధికారాల పట్ల అవగాహన కలిగించాలి
- తెలంగాణ జేఏసీ వైస్ ప్రెసిడెంట్ మామిడి నారాయణ
- ప్రతి అంబేద్కర్ విగ్రహం దగ్గర జ్ఞానమాల కార్యక్రమం నిర్వహించాలి
- సీనియర్ జర్నలిస్ట్ అస శ్రీరాములు



**అల్వాల్ జనవరి 28 (నినాదం న్యూస్)** భారతదేశంలోని ప్రతి ఒక్కరికి దేశం పట్ల గౌరవాన్ని పెంచి హక్కులు అధికారా ల పట్ల అవగాహన కలిగించాలని తెలంగాణ జేఏసీ వైస్ ప్రెసిడెంట్ సాంఘిక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ మామిడి నారాయణ చెప్పారు. ఆదివారం లోతుకుంటలోని విశ్వ రత్న అంబేద్కర్ 47వ జ్ఞానమాల కార్యక్ర మంలో ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరికి తమ తమ విజ్ఞానమే వారి వారి భవిష్యత్తును నిర్ణయిస్తుందని అందుకే ప్రతిఒక్కరికి హక్కు లు అధికారుల పట్ల చైతన్యలు చేయాలని కోరారు.అంబేద్కర్ విగ్రహాలు ఏర్పాటు చేసిన ప్రతిచోట జ్ఞానమాల కార్యక్రమాలు నిర్వహిం చాలని సీనియర్ జర్నలిస్ట్ లోతుకుంట జ్ఞానమాల నిర్వహణ కమిటీ సభ్యులు ఆస శ్రీరాములు చెప్పారు.రకరకాల కారణాలు చేత అంబేద్కర్ విగ్రహాలను ఏర్పాటు చేస్తు న్నారని అక్కడ కేవలం జయంతి, వర్ధంతి లకు మాత్రమే అంబేద్కర్ ఆలోచన విధా నాన్ని మాట్లాడి సంబంధిత స్టేజీలు దిగగానే మర్చిపోతున్నారని శ్రీరాములు ఆందోళన వ్యక్తంచేశారు.

లోతుకుంటలో చేపట్టిన జ్ఞానమాల కార్యక్రమం 47 వారాలుగా కొనసాగుతుం దని ఈ కార్యక్రమాన్ని స్ఫూర్తిగా తీసుకొని గత 45వారాలుగా ఓల్డ్ ఆల్వాల్ అంబేద్కర్‌నగర్‌లో గంప రాజయ్య, సివిల్ యాదగిరిల నాయకత్వంలో నిర్వహి స్తున్నారని గత మూడు వారాలుగా యాప్రాల్ గ్రామంలో జ్ఞానమాల కార్యక్రమం ప్రతి ఆదివారం చేపడుతున్నారని అన్నారు. అల్వాల్ లోతుకుంట జ్ఞానమాల కార్యక్రమం లో పోతరాజు శ్రీనివాస్, మాజీ సిఐఎస్ఎఫ్ ఉద్యోగి రమేష్‌లు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆస శ్రీరాములు, అనంత రాజ్, ఓంకార్, ఆస శ్రావణ్‌కుమార్, పురం కన్నయ్య, సీనియర్ నాయకులు రామచందర్ చార్లెస్, సోనులు పాల్గొన్నారు. యాప్రాల్‌లో జరిగిన కార్యక్రమంలో బి కృష్ణ నర్సింగ రావు, కే బాలయ్య, ఎస్ మల్లేష్, బి ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు. కౌకూర్‌లో జరిగిన కార్యక్రమంలో కే బాలయ్య,బి రవీందర్, పోతరాజు శ్రీనివాస్, మేకల రమేష్, గుమ్మడి బాల నరసింహ, దాస్, రామ్ చందర్, సైకిల్ కృష్ణ కౌకూరు సానిటరీ సిబ్బంది పాల్గొని జ్ఞానమాల కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రోడ్డు పనులు పూర్తి చేయకుండా ప్రజలను ఇబ్బంది పెడతారా

- కేంద్రం నిధులన్నీ ఇచ్చినా ఎందుకు పూర్తి చేయలేకపోయారు
- కాంట్రాక్టు పనులన్నీ సిండికేట్‌గా మారి కొందరే చేస్తూ సతాయిస్తారా
- కేంద్రం నిధులిస్తే బిల్లులివ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం సతాయిస్తే ఎందుకు చెప్పలేదు
- మార్చిలోపు శనిగరం - కోహెడ రహదారి పనులను పూర్తి చేయాల్సిందేనని ఆదేశం
- లేనిపక్షంలో చర్యలు తప్పవని హెచ్చరిక
- అధికారులు, కాంట్రాక్టర్లపై బండి సంజయ్ ఆగ్రహం



**కరీంనగర్, జనవరి 28(నినాదం న్యూస్ ):** కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన సీఆర్ఐఎఫ్ నిధులతో చేపట్టిన శనిగరం – కోహెడ రహదారి విస్తరణ పనుల్లో జాప్యంపై బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్లన్నీ దుమ్మకొట్టుకుపోయి ప్రజలు ఇబ్బంది పడుతున్నా, వాహనదారులకు యాక్సిడెంట్లై గాయాల పాలవుతున్నా పట్టించుకోరా అంటూ మండిపడ్డారు. మార్చిలోపు రోడ్డు పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాల్సిందేనని స్పష్టం చేశారు. అట్లాగే పనుల్లో నాణ్యత లోపించినా సహించేది లేదని అధికారులను, కాంట్రాక్టర్లను హెచ్చరించారు.ఈరోజు మధ్యాహ్నం హుస్నాబాద్ నియోజకవర్గం కోహెడ మండలంలోని తంగళ్లపల్లికి విచ్చేసిన బండి సంజయ్ ఈ సందర్భంగా శనిగరం – కోహెడ రోడ్డు విస్తరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికులు అధికారులు, కాంట్రాక్టర్లపై వారి సమక్షంలో పలు ఫిర్యాదులు చేశారు. రోడ్డు పనులు సరిగా చేయడం లేదని, క్యూరింగ్ చేయకపోవడంతో ప్రతిరోజు దుమ్మురేగి నానా ఇబ్బందులు పడుతున్నామని, రోజూ ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోవడం లేదని వాపోయారు. ఎప్పుడో రోడ్డు పనులు పూర్తి కావాల్సి ఉన్నప్పటికీ సాగదీస్తున్నారని చెప్పారు.అక్కడే ఉన్న కాంట్రాక్టర్లతో బండి సంజయ్ నేను కష్టపడి కేంద్రంతో మాట్లాడి సీఆర్ఐఎఫ్ నిధులు తీసుకొచ్చిన. ప్రజలకు ఇబ్బంది లేకుండా సకాలంల పనులు పూర్తి చేయాలి కదా ఎందుకు చేయలేదు. ఎందుకు కుంటిసాకులు చెబుతున్నారు. మీరు సిండికేట్ గా మారి ఇంకొకరిని పూర్తి చేయర మీరు పని చేయరు కేంద్రం నిధులిస్తే%ా% రాష్ట్రం బిల్లులు రాలేదని అంటున్నారు. ఆ విషయం ఎన్నడైనా మీరు చెప్పారా? కనీసం అధికారులు ఏం చేస్తున్నారు ప్రజలకు ఇంత ఇబ్బంది కలుగుతుంటే.. ఎందుకు చర్యలు తీసుకోలేదు అంటూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.ప్రజలకు ఇబ్బంది కలిగితే సహించే ప్రసక్తే లేదని, మార్చి నెలాఖరులోపు ఈ రహదారి పనులన్నీ పూర్తి చేసి ప్రజలు పడుతున్న ఇబ్బందులను తొలగించాల్సిందేనని స్పష్టం చేశారు. పనుల్లో నాణ్యత లేకపోయినా, గడువులోగా పూర్తి చేయకపోయినా చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ఐలాపూర్ మల్లన్న జాతరలో ఎమ్మెల్యే జిఎంఆర్



**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 28(నినాదం న్యూస్):** పటాన్చెరువు నియోజక వర్గంలోని అమీన్పూర్ మండలం ఐలాపూర్ గ్రామంలో ఆదివారం నిర్వహించిన శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి, శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జాతర మహోత్సవంలో పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రజా ప్రతినిధులు ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే జిఎంఆర్ ను ఘనంగా సన్మానించారు. అమ్మవారి కృపతో ప్రజలం దరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ దేవానందం, గ్రామ సర్పంచ్ మల్లేష్, సీనియర్ నాయకులు పట్నం రాజు, మాణిక్ యాదవ్, శ్రీకాంత్, గ్రామ ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు ఉచిత మెడికల్ క్యాంపులు ఎంతో ఉపయోగం

## మాజీఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు





**అల్వాల్ జనవరి 28 (నినాదం న్యూస్):** పేద ప్రజల ఆరోగ్యానికి ఉచిత మెడికల్ క్యాంపులో ఎంతో ఉపయోగపడతావని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. ఆదివారం మచ్చ బొల్లారం డివిజన్లోఆరుష్ మెడికల్ మార్ట్ ఉచిత మెడికల్ క్యాంపు ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు. స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్. మచ్చ బొల్లారం డివిజన్‌లో తోట పెంటరెడ్డి గార్డెన్ దగ్గర నిర్వాహకులు యానందు పండా, డాక్టర్ రాకేష్, ఆధ్వర్యంలో మెడికల్ మార్ట్ క్యాంపును ప్రారంభిం చారు. ప్రజలందరికీ అందుబాటులో ఉండే విధంగా అన్ని రకముల వ్యాధులకు చికిత్స జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. కార్య క్రమంలో సాయి నగర్ కాలనీ ప్రెసిడెంట్ ఆర్ కనకయ్య, నిమ్మ అశోక్ రెడ్డి, నల్ల బలవంత రెడ్డి, రాజసింహారెడ్డి, నాగేశ్వర్రావు, శ్రీశైలం యాదవ్, కృష్ణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్ గౌడ్, వెంకటేష్ యాదవ్, ప్రవీణ్, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు పిల్లలకు ఇవ్వాల్సింది ఆస్తి కాదు ఆత్మవిశ్వాసం

- జనయేత్రి ఫౌండేషన్ వార్షికోత్సవ సభలో..
- ప్రముఖ సిని సంగీత దర్శకులు, నటులు ఆర్ పి పట్నాయక్..






**మిర్యాలగూడ, జనవరి 28(నినాదం న్యూస్ ):** పుట్టిన ప్రతీ వ్యక్తి తన చుట్టూ ఉన్న సమాజహితం కొరకు పాటు పడాలని, తమ పిల్లల కొరకు ఆస్తులు కూడబెట్టడం కొరకు వేంపర్లాడకుండా ఆత్మ విశ్వాసం పెంపొందునట్లు కృషి చేయాలని ప్రముఖ సినీ సంగీత దర్శకులు, నటులు, నంది అవార్డ్ గ్రహీత ఆర్ పి పట్నాయక్ అన్నారు. ఆదివారం మిర్యాలగూడ లోని యస్ వి గార్డెన్ పంక్షన్ హాల్ నందు మునీర్ అహ్మద్ షరీఫ్ అధ్యక్షతన జరిగిన జనయేత్రి ఫౌం డేషన్ తృతీయ వార్షికోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఆయన మునీర్ ఆధ్వర్యంలో ని జనయేత్రి ఫౌండే షన్ కుల, మతాలకు,రాజకీయాలకు అతీతంగా అభాగ్యులకు, అనాధలకు చేస్తున్న సేవలను కొనియాడుతూ మునీర్ బృం దాన్ని అభినందించారు. ప్రపంచ ప్రఖ్యాత బ్లడ్ డోనర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ రక్తం సరైన సమయంలో లభించక చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారని,ప్రతీ ఒక్కరు ఎలాంటి అపోహలు పెట్టుకోకుండా రక్తదాతలుగా ముందుకు వచ్చి ప్రాణాలు కాపాడాలని ఆ దిశగా కృషి చేస్తున్న జనయేత్రి టీం ను ప్రశంషించారు. నాగార్జున విద్యా సంస్థల అధినేత, విశ్రాంత ప్రిన్సిపాల్ అనుముల మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ తన దగ్గర విద్యాభ్యాసం చేసిన మునీర్ చేస్తున్న సేవలను అభినందిస్తూ నిరుద్యోగులకు గతం లో శిక్షణ, మెటీరియల్ ను ఇప్పించడం ద్వారా 14 మంది ఉద్యోగాలు సాధించారని, అదే స్ఫూర్తితో జనయేత్రి ఫౌండేషన్ కూడా నిరుద్యోగులకు బాసటగా నిలవడానికి కృషి చేయాలని, దానికి తన వంతు సహాయ సహకారాలను అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి అవార్డ్ గ్రహీత సాజీదా ఖాన్,పుడమి సాహితీ వేదిక అధ్యక్షులు చిలుముల బాల్ రెడ్డి,ప్రముఖ ప్యారచూట్ అంబాసిడర్ దుర్గా లావణ్య, ప్రముఖ సామాజిక నాయకురాలు కర్నె శిరీష అలియాస్ బర్రెలక్క, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్ గ్రహీత వెంకట్రామ్ నాయక్, ఫౌండేషన్ ముఖ్య సలహాధారులు గుత్తికొండ సుదర్శన్ రెడ్డి, కేరైలి స్కూల్ అహ్మద్,నల్లగొండ జిల్లా ఫౌండేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కంబాల శివలీల, తాజ్ బాబా, పల్లె కిషోర్, ఆజ్మాత్ ఖాన్,పోగుల సందీప్,మదీహా,నర్సింహా, కృష్ణ, యాదగిరి, శ్రీనివాస్ రెడ్డి, జన విజ్ఞాన వేదిక కందుకూరి సుదర్శన్,షేక్ బాబా,ప్రవీణ్, శీరోజ్ బాబా, ఫాహీం, నర్సయ్య, రషీద్,ఆలేముద్దిన్,జరీనా, జానిబాబా, నర్సింహా, జాజుల కృష్ణ,కల్యాణి రెడ్డి, సంజీవ రెడ్డి,మునీబ్,జాకీర్,అమీర్ అలీ, శాంతా బాయ్,రహీమ్ ఖాన్, మారం శ్రీనివాస్, నారాయణ రెడ్డి,శ్రీనివాస్ రావు, లింగారెడ్డి, నూతన్,భువన రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE I ADDL. JUNIOR CIVIL JUDGE MEDCHAL-MALKAJGIRI DISTRICT AT::MALKAJGIRI**

0.S.No. 45 OF 2024

**BETWEEN:**
**Gundagouni Sampoorna Devi & 3 others**

**..Plaintiffs**

AND

**1. The Tahsildar, Malkajgiri, Medchal-Malkajgiri District**
**2. All Concerned**

**...Defendants**

**To,**
**All concerned**

You are hereby informed that Plaintiffs in the above suit hadfiled in the above said Honíble Court seeking for the relief of declaration of legal heir status of late **B.G.Rajeshwar,** S/o. G.Balaiah pertaining to the property i.e., residential Flat No.302, Municipal No.17-28/3/1/T302, (PTIN1170506717) consisting of 1030 Sq.Ft., of super built-up area, in 3rd Floor of the residential complex, "Sai Jyothi Enclave" Apts., at premises No.17-28/3, on Plot Nos.13,14&15, with an undivided share of 23Sq.Yrds., or 19.22Sq.Mtrs., out of its land area of 379.67Sq-Yrds., or 317.40Sq.Mtrs.,together with 100Sq.Ft., of earmarked parking place in the parking area thereto, under Sy>nos.8588&860(860/1), situated at Jyothy Nagar, withinthe limits of GHMC., Malkajgiri Circle, Medchal-Malkajgiri District, and thesaid Flat is bounded by; North: Corridor; South: Open to Sky; East: FlatNo.301 & West : Corridor, Lift & Staircase and the said total complex wasbounded by; North: Open Land in Sy.No.860&861; South: Road 30'.0" wide;East : Road 40'.0" wide & West : H.No.17-28/3, left by **late B.G.Rajeshwar**,s/o, G.Balaiah and the same is stood posted to 14.2.2024. If any person(s) had any objection to it, he/they may approach the above said Honíble Courtby 10.30 a.m., on 14.02.2024 either in person or through their counsel duly instructed. Otherwise, the matter will be decided exparte.

**By order of the Court**

**GAJJALA VENKATA REDDY**
ADVOCATE

# నీళ్లు నిధులు నియామకాలకు మోసం చేసిన కెసిఆర్ పార్టీకి చరమ గీతం

## సిపిఐ ఎంఎల్ ప్రజాప్రద మాస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొట్ల రంగారావు






**వనపర్తి జిల్లా ప్రతినిధి జనవరి 28(నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్రాన్ని సకలజనుల సమ్మెతో పోరాటం చేసి సాధించుకున్న తెలంగాణను బిఆర్ఎస్ ప్రభుత్వం కుటుంబ పాలన సాగించారని సిపిఐ ఎంఎల్ ప్రజాపంద మాస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట్ల రంగారావు అన్నారు ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని దాచా లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అనంతరం గ్రామీణ ప్రాంతాల కార్మికుల పక్షాన ఏర్పాటుచేసిన భారీ బహిరంగ సభలో మాట్లాడారు . ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించు కున్న తెలంగాణలో నీళ్లు నిధులు నియామకాలు సక్ర మంగా అమలు చేయకుండా తెలంగాణ రాష్ట్రాన్ని అధోగతిపాలు చేసిన కేసీఆర్ ప్రభుత్వాన్ని గత ఎన్నికల్లో గద్దె దింపారని ఆయన గుర్తు చేశారు తెలంగాణ సాధిం చుకున్న అనుకున్న లక్ష్యాన్ని ప్రజల పక్షాన పని చేయకపో వడం ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పారని ఆయన గుర్తు చేశారు. నీళ్లు నిధులు నియామకాలు అని పోరాటం చేస్తే తెలంగాణ రాష్ట్రం వచ్చింది కానీ నీళ్ళు నిధులు నియామ కాలు మాత్రం ప్రజలకు చేరువ కాలేదు. తెలంగాణ రాష్ట్రంలో గడిల పాలన మాత్రం గడిల్ల పాలనకు చరమ గీతం పడాల్సి వచ్చిందన్నారు గడిల పాలనను ప్రజలు తిరస్కరించి, కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను నెరవేర్చి ప్రజలకు చేరువ కావాల్సిన సమయం ఆసన్నమైం దని చెప్పారు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను కృషి చేయాలని సిపిఐ ఎమ్మెల్ ప్రజాపంద మాస్ ఆధ్వ ర్యంలో డిమాండ్ చేస్తున్నామ న్నారు. తెలంగాణ ఆత్మ గౌరవం కోసం కాంగ్రెస్ పార్టీ ప్రజలకు నిరూపించుకో వాలన్నారు టీఎస్పీఎస్సీ చైర్మన్గా మాజీ డిజిపి మహేందర్ రెడ్డిని నియమించడం కాంగ్రెస్ పార్టీ కూడా తప్పు చేస్తుందని అన్నారు బిఆర్ఎస్ ప్రభుత్వంలో కీలక పాత్ర పోషించిన డిజిపి మహేందర్ రెడ్డి తెలంగాణ ప్రభుత్వ హయాంలో ధర్నా చౌకు సమ్మెలు ప్రజలకు ధర్నా చేసేందుకు అవకాశం లేకుండా ప్రభుత్వ అమలు చేయడంలో ప్రధాన పాత్ర పోషించిన ఘనత మహేందర్ రెడ్డిది నిరుద్యోగులు ధర్నా నిర్వహిస్తే అలాంటి ధర్నా చౌక్ ను కూడా లేకుండా చేసిన ప్రభుత్వంలో డిజిపి మహేందర్రెడ్డి అమలు చేయడంలో ముఖ్యపాత్ర పోషిం చిన ఘనత మహేందర్ రెడ్డిది అలాంటి ఘనత ఉన్న మహేందర్ రెడ్డికి టీఎస్పీఎస్సీ చైర్మన్ చేయడం కాంగ్రెస్ పార్టీ మళ్లీ తప్పు చేస్తుందని నిరుద్యోగులను జైలుకు కుక్కించిన డీజీపీని తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం చైర్మన్ చేయడం నిరుద్యోగులకు నెగటివ్ సందేశం వెళ్తుందని ఆయన ఈ సందర్భంగా విమర్శించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గణేష్. హనుమంతు, రాజు కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాలనపై అక్కసేల ?
## ముందరుంది ముసుర్ల పండగ

కాంగ్రెస్ ప్రజా పాలన చేస్తుందనే నమ్మకం ప్రజల్లో కుదురు తున్న సమయంలో రాష్ట్రంలో కొన సాగుతున్న 48 రోజుల కాంగ్రెస్ పాలనపై ప్రతిపక్ష పార్టీ,విపక్ష పార్టీలు అనుచిత వ్యాఖ్యలు చేయడం సముచిత మేనా? పాలనను చక్క దిద్దుతూ ఆర్థికలోటు పాట్లను వెదుకుతూ ప్రజా పాలన అందిస్తున్న రేవంత్‌రెడ్డి సర్కార్‌కు ప్రతిపక్ష విపక్ష పార్టీలు కనీసం కొంత సమయం కూడా ఇవ్వకుండా మాటల దాడులు చేయడం గాడిన పడుతున్న పాలనలో మాటలతో జోక్యం చేసుకొని సర్కారును రెచ్చగొట్టడం ,ఇరుకున పెట్టాలని వ్యంగ వ్యాఖ్యలు చేయడం వారికి ఇది తగునా ? ఓట్లతో కాంగ్రెస్ సర్కారును తెచ్చిన ప్రజలకు ఉన్న ఓపిక అటు బీఆర్ఎస్‌కు ఇటు బిజెపికి ఎందుకు లేదు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రశ్నించే గొంతుకలను అనిచి వేయడం, ఉద్యమకారులను జైల్లో పెట్టడం నిరసనలు తెలిపే ధర్నా చౌక్‌ను ఎత్తివేయడం చేశారు.కానీ ప్రజాపాలన చేస్తామని శబదం చేసిన కాంగ్రెస్ సర్కార్కు పాలించే సమయం ఇవ్వొద్దు మరి నేటి ప్రభుత్వాన్ని సీఎం రేవంత్ రెడ్డిని రెచ్చగొడుతున్న ప్రతిపక్ష విపక్ష పార్టీలే ప్రజలకు సమాధానం చెప్పాల్సి ఉంటుంది. నేటి పాలకులపై ప్రజలకు ఉన్న నమ్మకం ఓర్పు సహనం వీరికి ఎందుకు లేదు మరి కాంగ్రెస్ సర్కార్‌కు సమయం ఇస్తే తప్పేంటి వారు అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎన్నికల ప్రచార సభల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అధికారం చేపట్టగానే వెంటనే రెండు గ్యారంటీలు అమలు పరచగా మరో నాలుగు గ్యారంటీలు90 రోజుల్లోగా అమలు పరుస్తామని చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి మాటలకు మనం విలువ ఇవ్వకూడదా ఎన్టీ.కాంగ్రెస్ పార్టీ వారికి వారీగా తెలంగాణలో అధికారంలోకి రాలేదు.ప్రజలే వారికి ఓట్లు వేసి గెలిపించి పాలన పగ్గాలు ఇచ్చారు. నాటి బిఆర్ఎస్ పాలన పట్ల ప్రజల్లో ఉన్న వ్యతిరేకత మూట గట్టుకొని ఉందని తెలియదా మరి....అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ విషయం బీఆర్ఎస్‌కు,బీజేపీలకు తెలియదా? ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ పార్టీ 2023 డిసెంబర్ 8వరకు అధికారంలో ఉంది కదా! కేసీఆర్ పాలన నైజామును మరిపించిందని యావత్ తెలంగాణ ప్రజలు,అన్ని రాజకీయ పార్టీలు ,ప్రజాస్వామిక వాదులు, రాజకీయ విశ్లేషకులు ఎప్పుడో చెప్పక నే చెప్పారు. కాని కేసీఆర్‌కు వారి మంత్రాంగానికి,బీజేపి పార్టీకి తెలియక పోవడం పట్ల ప్రజలు విస్తుపోతున్నారు. కేసీఆర్ పాలన పట్ల ప్రజల్లో మూట గట్టుకొని ఉన్న అప నమ్మకం,ప్రజా వ్యతిరేకతను వారెందుకు గ్రహించరు కానీ బీఆర్ఎస్ పాలన కేసీఆర్ మాయమాటలు,కేటీఆర్ డైలాగులు,అహంకార పూరితమైన మాటలకు ప్రజలు ఏనాడో గోరి కట్టారు.ఓడి పోయినా వారు ఇంకా మార రాయే అధికార అహంకారంను తెలంగాణ ప్రజలు సాగనంపారు. కాంగ్రెస్‌కు అధికారం కట్టబెట్టి వారు ప్రకటించిన ఆరు గ్యారంటీలను నమ్మారు.రెండు గ్యారంటీలను 2023 డిసెంబర్ 9 నుంచి అమలు అనుభవిస్తున్నారు. ముఖ్యమంత్రి పదవి చేపట్టిన కేసీఆర్ మంత్రులుగా పనిచేసిన కేటీఆర్ ,హరీష్ రావు,బీజేపి నాటి రాష్ట్ర అధ్యక్షు దుబండి సంజయ్‌కు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిలకు తెలియదా మరి. ప్రాణత్యాగాల ద్వారా సకలజనుల సమ్మె ద్వారా ఐక్య సంఘటన ఉద్యమాల ద్వారా తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని దొరల చేతుల్లో పెడితే వారు ప్రజలను,ఉద్యమ కారుల ఆకంక్షల ను,అమర వీరుల స్వప్నాన్ని దొరలు బంతిలా ఆడుకున్నారు.ఒకటి కాదు తెలంగాణ రాష్ట్రం వస్తే నీళ్ళు పంచబడతాయి, నిధులు హెచ్చించబడతాయి,నియామకాలు పెరుగు తాయి అని నమ్మి ఒకసారి కాదు రెండుసార్లు ఆ దొరల పార్టీకి ప్రజలు అధికారమిస్తే వారు చేసిందేమిటి నీళ్లు పంచబడలేదు,నిధులు అభివృద్ధికి ఖర్చు చేయలేదు.నియామకాలు జరగ లేదు.కాని నిజాంను మరిపించిన దొర కేసీఆర్ కుటుంబంలోనే కేసీఆర్ తోకలిపి ఐదుగురికి ఉద్యోగాలు వచ్చాయి అనేది తెలంగాణ ప్రజలు నొక్కి చెపుతున్న సత్యం. వారి సంపద ఊహకు అందనంత స్థాయికి పెరిగిపోయిందని,. ఎన్ని తరాలు తిన్నా తరగని సంపదను వారు పోగు చేసుకున్నారని ప్రజలు అంటున్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమించిన ప్రాణాలర్పించిన పిడికిళ్ళు బిగించిన వారిని ,ప్రజాస్వామిక వాదులను అరెస్టులు చేయడం,అక్రమ కేసులు పెట్టిజైళ్లకు పంపడం తీవ్ర నిర్బంధాన్ని మోపడం ప్రజాస్వామ్య విరుద్ధంగా అమలు పరిచిన వారికి తెలియదా ? అసెంబ్లీ ఎన్నికలల్లో ప్రజల చేత తిరస్కరించ బడిన కూడా సోయి రాదా ఎన్టీ? చిత్తుగా ఓడిపోయిన నేటి ప్రతిపక్ష, విపక్ష పార్టీలు నేడు తెలంగాణ రాష్ట్ర పాలన పగ్గాలు పట్టిన రేవంత్ రెడ్డి పాలనకు కనీసం రెండు నెలలు కూడా గడవ లేదు.కానీ నిన్నటి వరకు తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్‌పార్టీ,అటు బీజేపి పార్టీలు రేవంత్ రెడ్డి పాలనను చూసి స్వాగతించి ఏమైనా లోటుపాట్లు జరిగితే సూచనలు సలహాలు ఇవ్వాల్సింది పోయి. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుంది అని బీజేపి బడా నాయకులు కెసిఆర్ ముఖ్యమంత్రి పగ్గాలు చేపడతారు అంటూ నాటి ఐటి మినిస్టర్ కేటీఆర్ ప్రకటనలు చేయడం ఎన్టీ? వీరి వ్యాఖ్యలు పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతుంది. ప్రజలు బీఆర్ఎస్ పాలనను తిరస్కరించారన్న విషయం బీఆర్ఎస్ పార్టీకి తెలియదా? కొత్త తెలంగాణ రాష్ట్రంలో మొదటి సారి పాలన పగ్గాలు చేపట్టిన కాంగ్రెస్ పార్టీకి మనం ఎందుకు పూర్తి స్థాయి సమయం ఇవ్వొద్దు ఇవ్వాళే కానీ రాజ్యాంగ బద్దంగా ప్రభుత్వ పగ్గాలు పదేళ్లు పట్టిన వారు చౌక బారు ప్రకటనలు చేసి నవ్వుల పాలవుతున్నారు.వినే వారికి చూసే పసి వానికి వీరి వ్యాఖ్యల పట్ల నవ్వేస్తుంది.కానీ సమస్త తెలంగాణ ప్రజా నికం ఉగ్ర రూపం దాల్చే రోజులు వస్తాయేమో చూడాలి మరి.

కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణానికి అంచనాలకు మించి లక్షల కోట్లు ఖర్చు చేయడం మే డిగడ్డ,సుందిల్ల బ్యారేజీల పిల్లర్లు కుంగి పోవడం ఎవరి పాపం మరి,ఇందుకు కారకులు ఎవరు హెచ్చెం డీసీ లో తక్కువ రేట్ల కు నాటి పాలకు లు భూములు అమ్మడం,కోకాపేట భూముల అమ్మకాల ను రేవంత్ రెడ్డి సర్కార్ భహిర్గతం చేస్తే తప్పా మరి ఎందుకు బీఆర్ఎస్ పార్టీ ఈ విషయాలను జీర్ణించు కోవడం లేదు.బీ జేపీ సైతం కేటీఆర్ మాటలకు వత్తాసు పలికే వ్యాఖ్యలు చేయడం సరైనదేనా? ప్రభుత్వం కూలు తుంది ఎక్కువ కాలం అధికారంలో కాంగ్రెస్ ఉండదు అంటూ చేస్తున్న ప్రకటనల సంకేతం ఎన్టీ నేడు తెలంగాణ కొత్త రాష్ట్రంలో వచ్చిన లక్షల కోట్ల ఆర్థిక సంక్షోభానికి కారకులు ఎవరు మరి? ఈ సంక్షోభానికి అసలు కారణం పై రాజ్యాంగ బద్దంగా విశ్లేషణ చేయవద్దా ? కారకులను గుర్తించి ప్రజల ముందు నిల బెట్టవద్దా?మరి! పదేళ్లు పాలించిన పారికి ఇంకా అధికార దాహం తీరలేదా నేటి కాంగ్రెస్ పాలన ను ఓపిక తో చూసే అర్థ వంతమైన అంశానికి నేడు తెలంగాణలో చోటు లేదా? ఇంకా అధికారం లో ఉన్నట్టు ఘాటు వ్యాఖ్యలు, సభల్లో ప్రసంగాలు చేయడం సబబేనా ? అధికారం లో ఉన్న వారిని రెచ్చ గొట్టడం వల్ల వచ్చేది దాష్టీకం తప్ప మరోటి కాదు ప్రజా తీర్పు ను దొరలైనా ఎవరైనా సహనంతో గౌరవించాలి.పాలకుల తప్పులను ఏబది రోజుల్లో గుర్తించడం కాదు బీఆర్ఎస్ వాళ్ళు పాలించిన పదేళ్లు వారి పాలన పట్ల ప్రజల్లో మూటగట్టుకుని ఉన్న వ్యతిరేకత ఓడిపోయినా కూడా బీ ఆర్ ఎస్ వారు గ్రహించక పోవడం వారి గర్వానికి అధికార అహంకారానికి నిదర్శనం అని చెప్పవచ్చు. రేవంత్ రెడ్డి అధికార పగ్గాలు చే పట్టి సరిగ్గా నాలుగు పదుల ఎనిమిది రోజుల్లో పాలన లోపాలు అని వెదకడం కాదు గడిచిన పదేళ్లలో ఏంచేశాం ప్రజలు ఈ అసెంబ్లి ఎన్నికల్లో ఇచ్చిన తీర్పు గ్రహించరా,ఎందుకు ఇంత తొందర పదేళ్లు పాలించిన వారికి వీరి పాలన పట్ల విసిగి వేసారి న ప్రజలు పదేళ్లు ఎదురు చూశారు.ఆతర్వాత ఇంటికి సాగనంపారు కదా! ఇకనైనా తెలుసు కోరా ప్రస్తుత ప్రతిపక్ష పార్టీ వారు.కొద్ది రోజుల్లో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికలను కూడా దృష్టిలో పెట్టు కోకుండా ఎడా పెడా మాట్లాడటం ఆ ప్రభావం తీవ్రంగా ఉంటుందన్న విషయాన్ని ఆలోచించాలి.నేటి పాలకులు కలుగ జేసుకుంటే పాలన అస్తవ్యస్తంగా మారుతుంది.పాలకులు,ప్రతిపక్షం ఎవరైనా ప్రజల పక్షం ఆలోచించాలి.నాడు పదేళ్లు ఇదే జరిగి అభివృద్ధి నామ మాత్రంగా జరగ్గా ఇప్పుడైనా పాలకులు, ప్రతి పక్షం ప్రజా పక్షం ఆలోచించి ద్వేషాలకు వై శమ్యాలకు పోకుండా ఇరు పక్షాలు ప్రజా పక్షం ఆలోచించాలి మరి.....

•

- సీనియర్ జర్నలిస్ట్
రాజు పుల్యాల.

# మాన్యువల్ స్కావెంజర్ల హక్కుల ఉద్యమకారుడు

### బిందేశ్వర్ పాఠక్‌కి పద్మవిభూషణ్ అవార్డు సందర్భంగా..





కొంత మంది తమకోసం ఆలోచిస్తారు. మరి కొంత మంది ప్రజలు కోసం ఆలోచిస్తారు. ఇంకొంతమంది సామాజిక మార్పుకోసం తమ ఆలోచనలను ఆచరణలో పెడతారు. అటువంటి వారిలో శ్రీ బిందేశ్వర్ పాఠక్ ఒకరు. బిందేశ్వర్ పాఠక్ అంటే కొంత మందికి మాత్రమే తెలుస్తుంది. కానీ సులభ్ కాంప్లెక్స్ ( ప్రజా మరుగు దొడ్లు ) పేరును చూడని వారు, వాటి గురించి వినని వారు ఉండరు అంటే అతిశయోక్తి కాదు. బస్ మరియు రైల్వే స్టేషన్లలోను, నగరాలు,పట్టణాలలో రద్దీగా ఉండే ప్రదేశాలలోనూ సులభ్ కాంప్లెక్సు ఉన్నాయి. ప్రజలు బహిరంగ ప్రదేశాలలో మల మూత్ర విసర్జనలు చేయకుండా ఇవి ఆపగలుతున్నాయి. నగరాలను పరిశుభ్రంగా ఉంచుతున్నాయి. భారతదేశంలో వీటిని ప్రతీ రోజూ సుమారుగా కోటి మందికి పైగా ప్రజలు వినియోగిస్తున్నారు. ఈ వ్యవస్థను నెలకొల్పిన మహానుభావుడు పాఠక్ గారు. ఈయన ఏప్రిల్ 2, 1943 న బీహార్ రాష్ట్రం లోని హాజీపూర్ లో జన్మించారు. 1964 సం.లో బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం నుండి సామాజిక శాస్త్రం లో డిగ్రీని,1980 లో పోస్ట్ గ్రాడ్యుయేట్ని పొందారు. 1985 లో పాట్నా విశ్వవిద్యాలయం నుండి పి.హెచ్.డి ని పొందారు. 1968 లో బీహార్లో గాంధీ శతాబ్ది ఉత్సవాల కమిటీలోని భాంగీ-ముక్తి (స్కావెంజర్ల విముక్తి) సెల్‌లో చేరినప్పుడు ఈయన స్కావెంజర్ల కష్టాలును మొదటి సారిగా విన్నారు. మాన్యువల్ స్కావెంజర్లు, డ్రై లెట్రిన్‌ల నుండి మానవ విసర్జనను శుభ్రపరిచే వ్యక్తుల దుస్థితిని తగ్గించడానికి నడుం బిగించారు. స్కావెంజింగ్ అనేది మానవరహిత పద్ధతి అని నమ్మి 1970 సం.లో సులభ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్‌ను స్థాపించారు. ఎవరూ మలవిసర్జన కోసం బయటికి వెళ్లకూడదు మరియు భారతదేశంలోని ప్రతి ఇంటికి మరుగుదొడ్డి ఉండాలనేది డాక్టర్ పాఠక్ యొక్క ఉద్వేగభరితమైన కోరిక. గాంధీ తర్వాత పారిశుధ్యం మరియు అంటరానివారి అభ్యున్నతిని తమ జీవిత లక్ష్యంగా భావించిన అతికొద్ది మంది వ్యక్తులలో డాక్టర్ పాఠక్ ఒకరు. అతను లక్షలాది ప్రజల జీవితాల్లో మార్పు తెచ్చిన పారిశుధ్యం మరియు సామాజిక సంస్కరణల చిహ్నం. అతని కృషితో గతంలో అంటరానితనం పాటించే ప్రజలు స్కావెంజర్లుతో కలిసిపోవడానికి, వారితో సమానంగా జీవించడానికి, భోజనం చేయడానికి మరియు దేవాలయాలలో ప్రార్థనలు చేయడానికి సమాజం అనుమతించింది. పేదలను అక్కున చేర్చుకుని శ్రమ గౌరవాన్ని చాటిచెప్పే కొత్త సంస్కృతిని ఆయన సృష్టించారు. పర్యావరణ క్షీణత మరియు ఆరోగ్య ప్రమాదాలకు దారితీసే పారిశుధ్య సంబంధిత కాలుష్యాన్ని సవాలుగా తీసుకుని సామాజిక సంస్కరణ-పర్యావరణ నవీకరణ ఉద్యమాన్ని ప్రారంభించారు. సులభ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ దాని దాదాపు 40 సంవత్సరాల ఉనికిలో పారిశుధ్య దృష్టాంతంలో నిశ్శబ్ద విప్లవాన్ని చూసింది. ప్రజల దృక్పథంలో ప్రాథమిక మార్పు మెరుగైన పారిశుధ్య పద్ధతుల పట్ల ఆలోచనా విధానంలో మార్పు వచ్చింది. అతను సామాజిక దురాచారాన్ని అధ్యయనం చేయడమే కాకుండా తక్కువ ఖర్చుతో కూడిన టాయిలెట్-టెక్నాలజీ అందించారు. దేశవ్యాప్తంగా పారిశుధ్య వ్యవస్థను అభివృద్ధి చేయడం ద్వారా స్కావెంజింగ్ యొక్క అమానవీయ చర్యలను రద్దు చేయడంలో అతని సహకారం చాలా ముఖ్యమైనది. స్కావెంజర్ల సామాజిక అప్‌గ్రేడేషన్‌కు ప్రత్యామ్నాయాన్ని అందించే ప్రక్రియలో భాగంగా పాఠక్ 50,000 మంది వాలంటీర్లతో పాన్-ఇండియన్ నెట్‌వర్క్‌ను సృష్టించి సులభ్ పారిశుధ్య ఉద్యమానికి నాంది పలికారు. పర్యావరణ అనుకూలమైన టు-పిట్, పోర్-ఫ్లష్ కంపోస్ట్ టాయిలెట్ టెక్నాలజీని కనిపెట్టారు. ఈ టాయిలెట్ టెక్నాలజీని ప్రపంచవ్యాప్తంగా సుమారు మూడు బిలియన్ల మందికి ఐక్యరాజ్య సమితి సంస్థలు గ్లోబల్ బెస్ట్ ప్రాక్టీస్‌గా సిఫార్సు చేశాయి మరియు యునైటెడ్ నేషన్స్ యొక్క ఆర్థిక మరియు సామాజిక మండలి సులభ్‌కు, దాని అత్యుత్తమ సేవకు గుర్తింపుగా జనరల్ కన్సల్టేటివ్ హోదాను మంజూరు చేసింది. డ్రై లెట్రిన్‌లను శుభ్రపరిచే అమానవీయ వృత్తిలో నిమగ్నమై ఉన్న స్కావెంజర్‌లను జాతీయ జీవన ప్రవంతిలో తీసుకురావడంలో అతని బహుముఖ ప్రయత్నాలు సామాజిక న్యాయం కోసం ఒక ఉద్యమంగా రూపుదిద్దుకున్నాయి. విముక్తి పొందిన స్కావెంజర్ల కోసం సమీకృత పునరావాస కార్యక్రమంలో భాగంగా వృత్తి శిక్షణా కేంద్రాలు మరియు పాఠశాలలను స్థాపించడం ద్వారా స్కావెంజర్లను గౌరవప్రదమైన వ్యాపారాలలోకి పునరావాసం కల్పించడంలో ఆయన చేసిన కృషి అనేక తరాల పూర్వపు స్కావెంజర్ కుటుంబాలు విద్యను అందుకోవడానికి వీలు కల్పించింది. తక్కువ ఖర్చుతో కూడిన పారిశుధ్యం, బయో ఎనర్జీ మరియు బయోఎరువు, ద్రవ ఘన వ్యర్థాల నిర్వహణ రంగాలలో కూడా అతని రచనలు విస్తృతంగా ప్రసిద్ధి చెందాయి. అతను పునరుజ్జీవనోద్యమ వ్యక్తి మరియు ఒక సామాజిక శాస్త్రవేత్త, ఇంజనీర్, నిర్వాహకుడు. అతను అణగారిన వర్గాలను సుసంపన్నం చేయడానికి మరియు శక్తివంతం చేయడానికి, సమాజ ఆరోగ్యం, పరిశుభ్రత మరియు పర్యావరణాన్ని మెరుగుపరచడానికి కృషి చేశారు. భారతదేశంలోని "ఇతర అంటరానివారు" అని పిలవబడే బృందావనం మరియు వారణాసిలోని వితంతువుల ఉద్ధరణకు కూడా కృషి చేశారు. బృందావన్ మరియు వారణాసిలోని సంక్షేమ గృహాలలోని వితంతువులకు ద్రవ్య మద్దతు, వైద్య సహాయం మరియు వృత్తి శిక్షణ ద్వారా వారి దయనీయమైన జీవితంలో గౌరవాన్ని తెచ్చారు. 2013లో ఉత్తరాఖండ్ పర్వత ప్రాంతాన్ని ప్రభావితం చేసిన విపత్తు నేపథ్యంలో డాక్టర్ పాఠక్ కూడా బాధితులకు తన సహాయాన్ని అందించాడు. వితంతువుల గ్రామం" అనే ట్యాగ్‌ను పొందిన ఒక గ్రామాన్ని దత్తత తీసుకున్నాడు. ఈ వితంతువులలో ప్రతి ఒక్కరికి ఆర్థిక, వైద్య సహాయాలు అందిస్తానని ప్రతిజ్ఞ చేశారు. అతను ఇటలీలో పర్యావరణం కోసం అంతర్జాతీయ సెయింట్ ఫ్రాన్సిస్ ప్రైజ్ పొందాడు. పర్యావరణాన్ని మెరుగుపరచడం మరియు పేదలకు నిస్వార్థ సేవ కోసం ఆయన చేసిన కృషిని పోప్ జాన్ పాల్-%××% ప్రశంసించారు. వరల్డ్ వాటర్ వీక్ సందర్భంగా స్వీడన్‌లోని స్టాక్‌హోమ్ ఇంటర్నేషనల్ వాటర్ ఇన్‌స్టిట్యూట్ ద్వారా 2009 సంవత్సరానికి స్టాక్‌హోమ్ వాటర్ ప్రైజ్ మరియు పారిస్‌లో జరిగిన కాంగ్రెస్ వరల్డ్ గ్రీన్ గేమ్స్ స్థాపన సందర్భంగా ఫ్రెంచ్ సెనేట్ వైస్ ప్రెసిడెంట్ ద్వారా "లెజెండ్ ఆఫ్ ప్లానెట్ అవార్డ్" అందుకున్నారు. 1991లో పద్మభూషణ్, మరణానంతరం 2024లో భారతదేశ అత్యున్నత పౌర పురస్కారం పద్మవిభూషణ్ లభించింది. ఆరోగ్యం, పారిశుద్ధ్యం మరియు కుల ఆధారిత వివక్షకు సంబంధించిన విభిన్న అంశాలపై తరచుగా వార్తాపత్రికలు మరియు మ్యాగజైన్‌లలో రచనలు చేశారు. బిందేశ్వర్ పాఠక్ తన జీవితాన్ని మానవాళికి సేవ చేయడానికి, ప్రపంచాన్ని మంచి ప్రదేశంగా మార్చడానికి అంకితం చేసిన నిజమైన నాయకుడు. మాన్యువల్ స్కావెంజర్ల హక్కుల కోసం పోరాడిన మంచి మనసున్న మనిషి. భారతీయ రైల్వేల స్వచ్ఛ రైలు మిషన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా సేవలందించారు. పాఠక్ గారు ఆగస్ట్ 15 , 2023 న గుండెపోటుతో కన్నుమూశారు. పారిశుధ్యానికి మార్గదర్శకుడిగా, సామాజిక న్యాయం కోసం పోరాడిన వ్యక్తిగా ఆయన గుర్తుండిపోతారు.



జనక మోహన రావు
దుంగ
అధ్యాపకుడు
8247045230

# సమాజాన్ని జాగృతం చేసేవి పత్రికలు మాత్రమే

### జనవరి 29 న పత్రికా దినోత్సవం



ప్రజాస్వామ్య వ్యవస్థ లో పత్రికల పాత్ర ఎనలేనిది.మూల స్తంభాలు పత్రికలే.ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్ళ ను కధిలిస్తూ వుంది.ఫోర్త్ ఎస్టేట్ గా పత్రికా రంగాన్ని పిలుస్తారు.పత్రికలు లేని సమాజాన్ని ఊహించ లేము.జాతీ యొద్యమ కాలం,స్వాతంత్ర్య పోరాటం కాలము,గ్రంధాలయ ఉద్యమం కాలం లో వీని పాత్ర వెలకట్ట లేనిది. దేశంలో నవంబర్ 16, 1966వ సంవత్సరంలో ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్థాపించారు. ప్రతిసంత్సరం ఈ రోజున నేషనల్ ప్రెస్ డే (జాతీయ పత్రికా దినోత్సవం) గా జరుపుకుంటారు.ఇంటర్నెట్ లో వార్తలు ఎప్పటికప్పుడు అందుతున్నాయి. ఇన్ని రకాలుగా వార్తలు అందుకునే అవకాశము ఏర్పడినా వార్తలను అందుకుంటున్నా నేటికీ ప్రజలు వార్తలకోసం చివరిగా నమ్మేది వార్తాపత్రికలను మాత్రమే . ఒక చేతితో వార్తా పత్రిక మరో చేతిలో టీ కప్పు ... అది ఒక రకమైన సామాజిక హోదాకు చిహ్నము . ఇది ఒక భాషకు , ఒక ప్రాంతానికి పరిమితమైన విషయము కాదు . ప్రపంచవ్యాప్తం గా వార్తా పత్రికలకు ఏమాత్రము ఆదరణ తగ్గలేదని చెప్పవచ్చు.మన దేశ వార్తాపత్రిక వ్యవస్థకు పునాది 1780 సంవత్సరములో పడింది . ఆనాటికి పాలన బ్రిటిష వారి చేతిలోకి వెళ్ళింది . కలకత్తా నగరము రాజధానిగా పాలన సాగిస్తున్న కాలము . అటువంటి సమయములో తొలి వార్తాపత్రిక గా " హికీస్ బెంగాల్ గెజిట్ " అనేది జనవరి 29.1780 న విడుదల అయింది . ఆ సంవత్సరములోనే కలకత్తా లో రైటర్స్ బిల్డింగ్ నిర్మాణము కూడా పుర్తయింది . బెంగాల్ గెజిట్ తొలి సంచిక విడుదల అయిన జనవరి 29 ని వార్తాపత్రికా దినోత్సవం గా జరుపుకుంటున్నారు . ఆ పత్రికను ప్రచురించినది " జేమ్స్ అగస్టిన్ హిక్ " అందుకే అతని పేరు ... అది ప్రచురితమవుతున్న ప్రాంతమైన బెంగాల్ ను కలిపి ' హికీస్ బెంగాల్ గెజిట్ ' అన్నారు . ఆ పత్రికలోనే తొలి వ్యాపార ప్రకటన విడుదలైంది . వ్యాపార ప్రకటనల్కు నిలయమైన పత్రిక కాబటీ దీనిని ' ఒరిజినల్ కలకత్తా జనరల్ అడ్వటైజర్ ' అని కూడా పిలిచేవారు . అప్పటికి భారతదేశములో అక్షరాస్యత తక్కువ , ఇంగ్లిష్ తెలిసినవారూ తక్కువే అయినా వార్తా పత్రికకు తగినంత ఆదరణ లభించింది . ఈ ప్రజాదరణ గమనించిన కొందరు కొత్త వార్తాపత్రికల్ని ప్రచురించసాగారు . వీటిలో ఇండియన్ గెజిట్ , కలకత్త జర్నల్ , బెంగాల్ హరాకరు , జాన్ బుల్ ఇన్ ది ఈస్ట్ వంటివి ఉన్నాయి .భారతీయులు ప్రముఖం గా భారతీయ పత్రికా రంగం లోకి అడుగు పెట్టింది 1851 లో దాదాభాయ్ నౌరోజి ద్వారా ఆయన ప్రారంభించిన ఒక రాజకీయ పత్రిక వలన . స్వాతంత్ర భావాలు ను ప్రచారము చేయడం ధ్యేయము గా ఆ పత్రికలు పనిచేశాయి. ప్రత్రికలలో వస్తున్న ప్రమాదం బ్రిటిష్ పాలకులు గుర్తించారు .. తమ పాలనకు వ్యతిరేకం గా వచ్చే వార్తల్ని అడ్డుకునే లక్ష్యము తో 1878 లో సెన్సార్ చట్టాన్ని అమలులో పెట్టారు . అయినా నాయకులు ఏమాత్రము వెనుకంజవేయలేదు . ఎఫ్.సి.మెహతా 1882 లో కైసర్-ఎ-హింద్ పత్రికను ప్రారంభించారు. తాను చేపట్టిన సామాజిక సంస్కరణల ప్రచారానికి రాజా రామమోహన రాయ్ కూడా తన సొంత పత్రికను ప్రారంభించారు . పత్త్రికలకున్న పాత్రను స్వాతంత్ర్యయ పోరాటం లో పాల్గొన్న ప్రతీ నాయకుడు గుర్తించాడు . దాదాపు తొలితరం నాయకులందరూ తమ తమ ప్రాంతీయ భాషలలో గాని , ఇంగ్లీషులో లో గాని పత్రికలు నిర్వహించారు . స్వాతంత్ర్య సమరములో పత్రికలు పోషించిన పాత్ర అమోఘము . విద్యావ్యాప్తిలో పత్రికల సంఖ్య పెరిగింది . స్వాతంత్ర్యము సిద్ధించేనాటికి మనదేశములో 10 ముండి 12 ఆంగ్ల దినపత్రికలు ప్రముఖంగా ప్రచారములో ఉన్నాయి. వీటిలో టైమ్స్ ఆఫ్ ఇండియా , స్టేట్స్ మన్ , పయనీర్ పత్రికలు బ్రిటిష్ యజమానులు నడిపించేవారు . జాతీయ భావముతో చెన్నపట్నం లో " ది హిందూ" , ముంబై లో " ఇండియన్ ఎక్స్ ప్రెస్ " ఢిల్లి లో " హిందుస్తాన్ టైమ్స్ , కలకత్తాలో ' అమృత బజార్ ' ఉత్తర భారతం లో ' నేషనల్ హెరాల్డ్ ' , మధ్య భారత లో ' హితవాద ' వెలువడుతుండేవి . మద్రాస్ నుండి ' మెయిల్ ' అనే మరో దినపత్రిక కూడా వచ్చేది . ఆంగ్ల భాషాపత్రికలతో పాటుగా ప్రాంతీయ భాషలలోనూ పత్రికా రంగం వ్యాప్తిచెందింది . అన్ని భాషలవారూ పత్రికల ప్రచురణలో పోటీపడి ప్రచురించేవారు . ప్రతి భాషలో కొన్ని పత్రికలు అత్యున్నత స్థాయికి చేరడం ,ఆ తర్వాత కనుమరుగవడం జరిగింది .తెలుగునాట పాఠకులను విశేషం గా కదిలించిన పత్రికలు ' ఆంధ్ర పత్రిక ' కృష్ణా పత్రిక ,గోల్కొండ లు వాటి ప్రాచుర్యము క్రమముగా కోల్పొయి మూతబడ్డాయి . తెలుగు భాషకు సంబంధించినంతవరకు నిర్విఘ్నముగా వెలువడుతున్న వార్తాపత్రిక గా ' జమీన్ రైతు ' ని పేర్కొనవచ్చును . ఎనిమిది శతాబ్దాలకు పైగా ప్రచురణ చరిత్ర దీనికున్నది . మిగిలిన దేశాలలో ఎలా ఉన్నా మనదేశములో వార్తాపత్రికలు తొలి నుండి ఒక స్వతంత్ర విధానాన్ని అనుసరిస్తూనే వచ్చాయి . మన దేశములో వార్తాపత్రికలు ప్రారంభమైన తొలిరోజుల్లో ' గెజిట్ ' తన మోటో గా ఒక చక్కని వాక్యం పచురించింది . " మాది ఒక రాజకీయ , వ్యాపార పత్రిక ... అన్ని రాజకీయ పార్టీలకు స్థానము కల్పిస్తాం కాని ఏ రాజకీయ పార్టీ ప్రభావానికి లోను కాము " అన్న నాటి గెజిట్ లక్ష్యమే నేటికీ పత్రికలకు ఆదర్శము గా నిలుస్తుంది . ప్రాంతీయ భాషలలో కొన్ని పత్రికలు కొన్ని పార్టీల కొమ్ము కాసేవిగా ముద్రపడ్డాయి . అయితే అటువంటి రాజకీయ ముద్ర ఆయా పత్రికల ఎదుగుదలను ఏదో ఒక సమయం లో దెబ్బతీస్తుంది . రాజకీయ పార్టీలు తమ సిద్ధాంత ప్రచారానికి తమ కంటూ సొంత పత్రికలు ఉండాలని భావించాయి. కొన్ని సంస్థలు పత్రికల్ను నిర్వహిస్తున్నాయి .పత్రికలలో పెద్ద పీట రాజకీయ పత్రికలదే . ప్రాంతీయ భాషలలో పత్రికలకు అధిక ఆదరణ ఉండడం గమనించిన జాతీయ స్థాయి పత్రికలు ప్రాంతీయ ఎడిషన్లను ప్రారంభంచాయి. ఇండియా టుడే , సండే ఇండియన్ వంటి ఆంగ్ల పత్రికలు దక్షిణాది భాషలలో కూడా తమ ప్రచురణలు మొదలు పెట్టాయి . దేశ రాజధాని అయిన ఢిల్లి నగరం నుంచి పలు ప్రాంతీయ భాషా వార్తాపత్రికల ప్రచురణ ప్రారంభమైంది . ఢిల్లిలో మొత్తం 15 భాషలలో వార్తాపత్రికలు వస్తున్నాయి.భారతదేశ జనాభాలో పత్రికలు చదివే పాఠకులు 20 శాతమే ఉన్నారు . అందులో కేవలం 10 శాతము మంది మాత్రమే పత్రికలను కొని చదువుతారు . మిగిలినవారు పత్రికలను పంచుకొని లేదా లైబ్రరీలలో చదువుతుంటారు . కొవిడ్ కారణం గా పత్రికా రంగం తీవ్రం గా ధెబ్బ తింధి.పాటకులు పత్రికలు ఇంటికి వేయించుకొవడం తగ్గింది.పేజీలు కూడా థగ్గినాయి.ఆన్ లైన్ లో పత్రికలు చదివే వారి సంక్య పెరిగింది. పెద్ద పత్రికల ధరలు కూడా సుమారు యేడు రూపాయలు వుంది. పత్రికలను కొని చదివే అలవాటు తెలుగువారిలో తక్కువగా ఉండడం భాధాకరమైన విషయమే. తమిళనాడు లో పత్రికలు కొని చదివే అలవాటు ఎక్కువ అవడం మూలాన పత్రికా రంగం బలము గా స్థిరము గా ఉంది . ఇక్కడ పత్రికలు ఇతర భాషలపత్రికలకన్న తక్కువ ధరకే అందించగలుగుతున్నాయి .పత్రికా నిర్వహణ లోకి కొత్తవారు ప్రవేశిస్తున్నారు . కొత్తదనం తీసుకొస్తున్నారు. పత్రికారంగం మంచి పోటీరంగం అయింది. పెరుగుతున్న సాంకేతిక ప్రక్రియను తగిన రీతిలో వినియోగించుకోగలిగిన వారికి పాఠక ఆదరణ ఏమాత్రం తగ్గడం లేదన్నది నిజము .విశ్లేషకుల అంచనా ప్రకారం ఇటీవల కాలం లో ప్రపంచవ్యాప్తం గా పత్రికా రంగం సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నది . ఆర్థిక సంక్షోభం తోడుగా టెలివిజన్ , ఇంటర్నెట్ దెబ్బకు ఆంగ్ల భాషాపత్రికలు బాగా దెబ్బతింటున్నవి.ఐరోపా , అమెరికా ఖండాలలో పత్రికలు పాఠకుల ఆదరణ పొందలేకపోయాయి . ఇటీవల సర్వే ప్రకారము ఐరోపా ఖండం లో పత్రికా పాఠకుల సంఖ్య కేవలం 4.80 కోట్లే. అదే అమెరికాలో ఆ సంఖ్య 9.70 కోట్లు . ఆ రెండు ఖండాలలోని పత్రికా పాఠకుల కలిపిన సంఖ్య కంటే ఎక్కువ మంది భారతదేశములో ఉన్నారు . మన దేశ పత్రిక పాఠకుల సంఖ్య 25 కోట్లు పైనే ఉంటారు అని అంచనా . ప్రపంచం మిగతా ప్రాంతాలలో పాఠకుల సంఖ్య తగ్గుతుంటే భారత్ లో ఏటా 10 శాతము వంతున పెరుగుతుంది . ఇది పత్రికారంగానికి , పాఠకులకు ఆనందం కలిగించే విషము . వార్తా ప్రసారరంగం లో పత్రికలదే పైచేయి అనే విషయము వాణిజ్య ప్రకటనారంగం కూడా నిర్ధారిస్తుంది . మిగిలిన ఎన్ని రకాలుగా వ్యాపార ప్రకటనలు విడుదల చేసినా వినియోగదారుడి మీద ప్రభావం చూపేది మాత్రం పత్రికా ప్రకటనలే అని వారు భావిస్తున్నరు . పత్రికల్లో ప్రకటనలు ఒకటికన్నా ఎక్కువసార్లు పాఠకుల దృష్టిని ఆకర్షిస్తుంది . అందుకే అడ్వర్టైజింగ్ బడ్జెట్ లో పత్రికా ప్రకటనకే ఎక్కువ కేటాయిస్తున్నారు: నేడు పత్రికలు కేవలం వార్తలు మాత్రమే అందించడం లేదు . అన్ని వర్గాలవారికి సంబంధించిన అంశాలను , క్రీడలు , విజ్ఞానం , ఆరోగ్యము , యువతకు సంబంధించిన అంశాలు మున్నగు పలు రకాల విషయాలు ప్రజకు అందిస్తున్నాయి. పత్రికలు సమాజానికి చేస్తున్న సేవ . విద్య , ఉపాధికి సంబంధిచిన అంశాలు ప్రత్యేకం గా అందిస్తున్నారు . ఆయా అంశాలకోసం ప్రత్యేక పత్రికలే వెలువడుతున్నాయి . ఆరోగ్యము , మహిళా అంశాలు , సినిమా , హాస్యము ఇలా విడివిడిగా ప్రతి అంశాన్ని ప్రత్యేకంగా ప్రచురిస్తున్న పత్రికలూ ఉన్నాయి . సాంకేతిక ప్రగతిని పత్రికల తయారీలో ఉపయోగించుకుంటున్నారు.సిని పేజీలు పెట్టి వార్తలు లేకుండా చేస్తూ ఇబ్బంది కి గురి చేస్తూ వున్నారు.హత్యలు,రేపు ,మాన భంగం లాంటి వాటిని పతాక శీర్షికలో పెట్టి పాటకుల అభిప్రాయాలకి గౌరవం ఇవ్వకుండా ప్రచురిస్తూ పత్రిక విలువలకు తిలోదకాలిచ్చి పత్రికల పట్ల ద్వేషం కలిగేలా కొన్ని యాజమాన్యాలు వ్యహహరిస్థువున్నాయి.ప్రజా సమస్యలు వెలికి తీసెలా పత్రికలు కృషి చేయాలి.అన్ని పత్రికలను,పాత్రికేయులను గౌరవించుధాం.పత్రికా స్వేచ్ఛను కాపాడుధాం.పత్రికా దినోత్సవంని జరుపుకుంధాం.



కామిడి సతీష్ రెడ్డీ
గోపాల్ పూర్
హన్మకొండ జిల్లా
తెలంగాణ సామాజిక రచయితల
సంఘం రాష్ట్ర అధ్యక్షుడు
సందర్భంగా 9848445134

# దేవస్థానంలో మౌలిక వసతులు కల్పించాలి

● ఎమ్మెల్యే వివేకానందకు వినతిపత్రం అందజేత



**కుత్బుల్లాపూర్, జనవరి 28 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద 129 సూరారం డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ ఆధ్వర్యంలో శ్రీ నల్లగుట్ట భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయ కమిటీ చైర్మన్, గురు స్వామి దూదిమెట్ల సోమేష్ యాదవ్ తో కలిసి పలువురు శివ స్వాములు ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ను కలిసి నల్లగుట్ట శ్రీ భ్రమరాంబ మల్లికార్జున దేవస్థానం నందు శివ స్వాములు, భక్తుల సౌకర్యార్థం మౌలిక వసతులు కల్పించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ లో ఇప్పటికే పలు దేవాలయాలలో మౌలిక వసతులతో అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించామని, రానున్న రోజుల్లో నల్లగుట్ట భ్రమరాంబ మల్లికార్జున దేవస్థానం అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయనీ హామీ ఇచ్చారు.

## మల్కాజిగిరి నుంచి వైష్ణో దేవికి సైకిల్ యాత్ర



**మల్కాజిగిరి, జనవరి 28(నినాదం న్యూస్) :** మల్కాజిగిరి గీతా నగర్ కు చెందినటువంటి సల్లా శ్రీనివాస్ అనే భక్తుడు మల్కాజిగిరి నుండి జమ్ములోని వైష్ణో దేవి అమ్మవారి దర్శనం కోసం ఆదివారం సైకిల్ యాత్ర ప్రారంభించాడు. సుమారు 22 రోజుల సమయం పడుతుందని అన్నారు. గతంలో మహారాష్ట్రలోని తుల్జాపూర్ భవాని మాత దర్శనానికి పాదయాత్ర సైకిల్ యాత్ర ను చేయడం జరిగిందని సల్ల శ్రీనివాస్ తెలిపారు.

## దేశ్ పాండే ఫౌండేషన్ బీసీఐ రైతుల అవగాహన సదస్సు



**సిద్దిపేట టౌన్, జనవరి28 (నినాదం న్యూస్):** నంగునూర్ మండలం నర్మెట్ట గ్రామంలో దేశ్ పాండే ఫౌండేషన్ బీసీఐ ఆధ్వర్యంలో బయో – చార్ నిర్వహించడం జరిగింది. ఈ కార్య క్రమాన్ని ఉద్దేశించి దేశ్ పాండే సిబ్బంది మాట్లాడుతూ పత్తి పంటను తొలగించుకొని పూర్తిగా తగలబెట్టకుండా బూడిద కాకుండా బొగ్గుగా కాల్చుకొని దానితోపాటు సహజ ఎరువులు కలిపి భూమిలో వేసి కలియ దున్నినట్లయితే భూమిలో ఆర్గానిక్ కార్బన్ పెరగడం మరియు భూమిలో సూక్ష్మజీవుల జీవ వైవిధ్యం మెరుగుపడి భూమిలో ఉన్న అన్ని పోషకాలుమొక్కకు అంది పంటలో అధిక దిగుబడులు రావడం జరుగుతుంది అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేశ్ పాండే ఫౌండేషన్ సిబ్బంది రామచంద్రం, దేవేందర్, శ్రీనివాస్ మరియు , రైతులు,బీసీఐ రైతులు కో ఫార్మర్స్, పాల్గొన్నారు.

## సిఐ వెంకటేశ్వర్లుకు ఘన సన్మానం



**మహేశ్వరం, జనవరి 28(నినాదం న్యూస్):** మహేశ్వరం సిఐ వెంకటేశ్వర్లు నూతనంగా బాధ్యతలు చేపట్టిన, ట్రాన్స్ఫర్ అయిన సీఐ మునికు, ఆయనను సీనియర్ నాయకులు ఎం. దేవేందర్ నాయక్ ఆదివారం స్థానిక నాయకులతో మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలుపుతూ, పూలమాలలు వేసి, మిఠాయిలు పంచుతూ శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భముగా సిఐ మాట్లాడుతూ.. శాంతిభద్రతల పర్యవేక్షణలో ప్రజలు పోలీసులకు సహకారం అందించాలన్నారు. నేరాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని సూచించారు. ఈ కార్యక్రమంలో నిల్యా నాయక్, ఉపాధ్యాయులు శంకర్ నాయక్, సిహెచ్ లింగమయ్య, స్థానికులు నాయకులు కార్యకర్తలు అభిమానులు సభ్యులు యువకులు పెద్దలు పలువురు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వివేకానంద గెలవడంతో మొక్కు సమర్పణ







**కుత్బుల్లాపూర్, జనవరి 28 (నినాదం న్యూస్):** సుభాష్ నగర్ డివిజన్ సుభాష్ నగర్ లో కోరిన కోరికలు నెరవేరుస్తూ అందరినీ చల్లగా చూసే తల్లి శ్రీ పోచమ్మ తల్లికి ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ను అఖండ మెజారిటీతో గెలిపించమని కోరుతూ బిఆర్ఎస్ నాయకులు అడప శేషు అమ్మవారికి మొక్కలు మొక్కుకున్నారు. ఎన్నికల్లో ఎమ్మెల్యే కేపీ.వివేకానంద రాష్ట్రంలోని 85,576 ఓట్ల మెజార్టీతో అఖండ విజయం సాధించినందుకు ఆదివారం శ్రీ పోచమ్మ తల్లి దేవాలయంలో ఎమ్మెల్యే కేపీ.వివేకానంద తో కలిసి 108 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి, సీనియర్ నాయకులు బలరాం రెడ్డి, బిజిలి సాంబయ్య, ఇస్మాయిల్, అనూక్, బస్వరాజు, కటింగ్ సీను, దుబాయ్ శ్రీను, సంతోష్ రెడ్డి, బాలకృష్ణ, శ్రీనివాస్, కృష్ణారెడ్డి, వెంకట్ రెడ్డి, మాధవ్, లత, అడప శేఖర్, పద్మజా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మానసిక ఒత్తిడి లేకుండా విద్య అందించాలి





● లిటిల్ చాంప్స్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలలో కార్పొరేటర్

**కుత్బుల్లాపూర్, జనవరి 28 (నినాదం న్యూస్) :** చిన్నారులకు ప్రాథమిక దశ నుండి మానసిక ఒత్తిడి లేకుండా ఆటపాటలతో విద్యపై ఆసక్తి పెంచేలా విద్యనందించాలని గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం సుభాష్నగర్ వినాయక నగర్ లిటిల్ చాంప్స్ స్కూల్ మొదటి వార్షికోత్సవ వేడుకలకు కార్పొరేటర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడంతోపాటు క్రీడలు, పోటీపరీక్షలలో విజేతలుగా నిలిచే విధంగా తీర్చిదిద్దాలని పాఠశాల యాజమాన్యం సిబ్బందికి సూచించారు. లిటిల్ ఛాన్స్ పాఠశాల అధ్యాపక బృందం తమ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న చిన్నారులు విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దుతున్న అధ్యాపక బృందాన్ని యాజమాన్యాన్ని ఈ సందర్భంగా అభినందించారు.

## ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలి



**మహేశ్వరం, జనవరి 28 ( నినాదం న్యూస్):** నేటి ఆధునిక ప్రపంచంలోదూరాలోచనలకు దూరంగా జీవితంలో ఆధ్యాత్మికతను అలవమ్చుకొని భగవంతునికి చేరువ కావాలని హనుమాన్ స్వామి సాలి వీరనాయక్ అన్నారు. ఆదివారం స్వాములందరూ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి ఆశీర్వాదంతో శాలువాతో స్వామివారిలకు ఘనంగా సత్కరించారు. ప్రత్యేక పూజల్లో తీర్థ ప్రసాదాలు అందిస్తూ ఈ సందర్భంగా సాలి వీర నాయక్ స్వామి మాట్లాడుతూ... నేటి సమాజంలో ఆధ్యాత్మికతకు చేరువ కావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆలయ అభివృద్ధి భగవంతుడికి భక్తులకు చేరువ చేయడానికి భక్తి పరమైన కార్యక్రమాలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు సహకారాలు అందజేయడం గొప్ప విషయమన్నారు ఇలాంటి కార్యక్రమంలో ప్రజలందరూ భక్తిని అలవర్చుకొని ప్రశాంతమైన జీవితాన్ని గడిపేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక భక్తులు అయ్యప్ప స్వాములు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎర్రోళ్ల రాఘవేందర్ జన్మదిన వేడుకలు



**మహేశ్వరం, జనవరి 28 (నినాదం న్యూస్):** కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం పరిధిలోని తెలంగాణ ఉద్యమకారులు, తెలంగాణ యువజన సంఘాల ఐక్యవేదిక వ్యవస్థాపకులు ఎర్రోళ్ల రాఘవేందర్ జన్మదిన వేడుకలను ఆదివారం జడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ ఆధ్వర్యంలో మండల కేంద్రం ప్రజా బస్ స్టాప్ వద్ద వేడుకలు ఘనంగా నిర్వహించారు. జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని వాళ్లకు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువతో సన్మానిస్తూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ... ప్రజలందరి మధ్య జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమములో సీనియర్ నాయకులు, కార్యకర్తలు, సభ్యులు, బంధుమిత్రులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మచ్చేందర్రావుకు కన్నీటి వీడ్కోలు

**అల్వాల్, జనవరి 28 (నినాదం న్యూస్) :** కంటోన్మెంట్ మాజీ ఎమ్మెల్యే బింగి మచ్చేందర్రావు (90) కన్నీటి వీడ్కోలు పలికారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం ఆయన మృతి చెందిన విషయం తెలిసిందే. పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రముఖులు నాయకులు స్థానిక ప్రజలు. అభిమానుల నడుమ అల్వాల్ లోనే స్వర్గ దాం స్మశాన వాటికలో శనివారం మధ్యాహ్నం అంత్రక్రియలు నిర్వహించారు జేజే నగర్ ఇంటి నుంచి అంతిమయాత్ర గంటపాటు సర్గదామ్ వరకు సాగింది. మచ్చేందర్రావు మనుమడు లాలు చితికి నిప్పు పెట్టారు. ఎంత అంతిమయాత్రకు ముందు ఎంపీ కేశవరావు, మాజీ మత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ముషీరాబాద్ సర్కిల్ డిసి తిప్పర్తి యాదయ్య, జేఏసీ సురేందర్ రెడ్డి, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, గద్దర్ కుమార్తె వెన్నెల, ఆయన భౌతికాయాన్ని సందర్శించి నివాళులు. అర్పించారు, కుటుంబ సభ్యులను కలిసి సంతాపం తెలిపారు.



## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును కలిసిన బీఆర్ఎస్ పార్టీ నేతలు



**కుత్బుల్లాపూర్, జనవరి 28 (నినాదం న్యూస్) :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు ను నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, జిహెచ్ఎంసి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, పొలే శ్రీకాంత్, రుద్ర అశోక్ లు మర్యాదపూర్వకంగా కలిసి రాబోవు పార్లమెంట్ ఎన్నికలపై చర్చించడం జరిగింది. పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా శంబీపూర్ రాజు ను పోటీ చేయాలని కోరారు.

## ఎన్టీఆర్ నగర్లో పర్యటించిన కొలను హనుమంత రెడ్డి



**కుత్బుల్లాపూర్, జనవరి 28 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం125 డివిజన్ ఎన్టీఆర్ నగర్ లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి పర్యటించి ప్రజలు ఎదుర్కుంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు తమ ప్రాంతంలో డ్రైనేజీ, రోడ్ల సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆయన దృష్టికి తెచ్చారు. అందుకు స్పందించిన కులం హనుమంత రెడ్డి మాట్లాడుతూ త్వరలోనే ప్రజా సమస్యలు పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## యాదవులకు సముచిత స్థానం కల్పించాలి



**కుత్బుల్లాపూర్, జనవరి 28 (నినాదం న్యూస్):** పెద్దపల్లి జిల్లా యాదవ సంఘం ఆధ్వర్యంలో మంత్రి శ్రీధర్ బాబు ను కలిసి యాదవులకు రాజకీయంగా సముచిత స్థానం కల్పించేలా చర్యలు తీసుకోవాలని యాదవ నేతలు కోరారు. అందులో భాగంగా ఒక రాజ్యసభ సీటు, ఎంపి సీటు, ఎమ్మెల్సీ సీటు, షీప్ కార్పొరేషన్ చైర్మన్, ఏదైనా క్యాబినెట్ ర్యాంక్ కార్పొరేషన్ చైర్మన్ పదవినీ యాదవులకు కేటాయించాలని కోరారు. మంత్రి శ్రీధర్ బాబును కలిసిన వారిలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెకె శేఖర్ యాదవ్, పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు మేకల మల్లేష్ యాదవ్, కార్యనిర్వాక అధ్యక్షులు రాజేందర్ యాదవ్, తిరుపతి యాదవ్ లు మంత్రి కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలోయాదవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధరించండి

● కేఎం ప్రతాపను కలిసి వినతిపత్రం అందజేసిన స్థానికులు



**కుత్బుల్లాపూర్, జనవరి 28 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ వెంకటేశ్వర కాలనీ, (ఈస్ట్) లో, గతంలో వేసిన యుజిడి లైన్ అస్తవ్యస్తంగా మారి, డ్రైనేజీ లైన్ జామ్ అయి, మురుగునీరు రోడ్డు పై ప్రవహిస్తున్నది. వెంటనే డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కేఎం ప్రతాప్ ను కాలనీ అసోసియేషన్ సభ్యులు కలిసి వినతి పత్రం అందజేశారు. ప్రతాప్ వెంటనే స్పందించి, హెచ్ ఎం డబ్ల్యు ఎస్, ఎస్ బి జనరల్ మేనేజర్ శ్రీధర్ రెడ్డి కి ఫోన్ చేసి, పరిస్థితిని వివరించి, యుద్ధ ప్రాతిపదికన పాత యు జి డి లైన్ ను మార్చి, కొత్తగా 1 ఫీట్ యూజీడి లైను వేయించి, కాలనీవాసులు ఎదుర్కొంటున్న డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించాలని సూచించారు. అందుకు మేనేజర్ శ్రీధర్ రెడ్డి త్వరలోనే ప్రతిపాదనలు తయారుచేసి, కొత్త యు జి డి లైన్ వేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర కాలనీ (ఈస్ట్) వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు కె. వేణుగోపాలస్వామి, ఉపాధ్యక్షులు సి.సంజీవరెడ్డి, ప్రధాన కార్యదర్శి పి మహేశ్వర్, సంయుక్త కార్యదర్శి యం.రామ్మోహన్, కోశాధికారి ఏవియన్. మూర్తి, కాలనీవాసులు పద్మ దేశ్ముఖ, కరిముల్లా,శంకర్,నరసింహ, దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు గిట్టుబాటు ధర కల్పనలో కేంద్ర ప్రభుత్వం విఫలం

- ప్రజావ్యతిరేక విధానంతో కేంద్ర ప్రభుత్వంపై పోరు...
- కేంద్ర ప్రభుత్వ విధానాలపై ఫిబ్రవరి 1న కారేపల్లిలో సదస్సు...
- సదస్సును విజయవంతం చేయండి
- అఖిలపక్ష నాయకులు...



**కారేపల్లి, జనవరి 20 (నినాదం న్యూస్):** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రైతు, కార్మిక, కర్షక, ఉద్యోగ వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై దేశవ్యాప్త పోరును నిర్వహిస్తున్నట్లు అఖిలపక్ష నాయకులు తెలిపారు. ఆదివారం కారేపల్లిలోని భాగం రామనర్సయ్య భవన్ లో సీఐటీయు మండల కార్యదర్శి కే.నరేంద్ర అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు, ఐఎన్‌టీయుసీ నాయకులు తలారి చంద్రప్రకాశ్, రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి వై.ప్రకాశ్, జిల్లా నాయకులు ఎన్వీ.రాకేష్, గుగులోత్ తేజానాయక్, ఏఐటీయుసీ నాయకులు బోళ్ల రామస్వామిలు మాట్లాడుతూ.. రైతు గిట్టుబాటు ధర కల్పనలో మోడీ ప్రభుత్వం విఫలమైందన్నారు. స్వామినాధన్ కమిటీ సిఫార్స్ మేరకు మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. రైతులకు కేంద్రం ఇచ్చిన హామీని అమలు చేయకుండా రైతు వ్యతిరేక విధానాలను అమలుకు మొండిగా ప్రయత్నిస్తుందన్నారు. కార్మికుల హక్కులను కాలరాసే లేబర్ కోడ్ల తో కార్మికులకు తీవ్రనష్టం జరుగుతుందన్నారు. ప్రజా వ్యతిరేక పాలకులపై ఫిబ్రవరి 16న జరుగు కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్‌ను అఖిలపక్ష ప్రజాసంఘాలు పిలుపునిచ్చాయన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలపై ఫిబ్రవరి 1 న కారేపల్లిలో సదస్సు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. సదస్సును జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు, కే.శ్రీనివాస్, రావుల నాగేశ్వరరావు, పులకాని సత్తిరెడ్డి, తాటి పాపారావు, రాయల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నేతల పరామర్శ



**కారేపల్లి, జనవరి 28 (నినాదం న్యూస్):** కారేపల్లి మండల పరిధిలోని చీమాలపాడు గ్రామానికి చెందిన గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాలోత్ రఘుపతి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. చీమలపాడు గ్రామంలో ఆదివారం జరిగిన మృతుడు రఘుపతి దశదినకర్మలకు కాంగ్రెస్ పార్టీ నేతలు హాజరై మృతుడి చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల మోహన్ కృష్ణ, మాజీ ఎంపీటీసీ గడ్డం వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ భద్రు నాయక్, చీమలపాడు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాటి నరసయ్య, మాలోతు బావుసింగ్, వీరయ్య, బానోత్ బాసు, రాజ్ కుమార్, సట్టు వీరబాద్రం, కృష్ణ, సోమ్లా బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

**ఆళ్లపల్లి, జనవరి 28 నినాదం న్యూస్:** చేపల కోసం వెళ్లి ఓ వ్యక్తి రోడ్డు ప్రమాదంలో గాయపడిన సంఘటన ఆళ్ళపల్లి మండలంలో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు, పైలట్ కథనం ప్రకారం.. ముత్తాపురం గ్రామానికి చెందిన పూసం సారయ్య ఆదివారం కాచనపల్లి గ్రామం చెరువులో చేపలు పడుతున్న విషయం ఇతరుల ద్వారా తెలుసుకుని అక్కడికి ద్విచక్ర వాహనంపై వెళ్లాడు. చేపలు కొన్నాక బైక్ పై తిరిగి వస్తుండగా కాచనపల్లి, అనంతోగు గ్రామాల మధ్య అడవిలో బైక్ అదుపుతప్పి ఓ చెట్టును ఢీకొట్టడంతో తీవ్ర గాయాలైన సారయ్య స్పృహ కోల్పోయాడు. అటుగా వెళ్తున్న ఓ బాటసారి ప్రమాదాన్ని చూసి 108కి సమాచారం ఇచ్చాడు. దాంతో ఆళ్ళపల్లి 108 వాహనం పైలట్ పరమ సునీల్ ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రుడికి గాయాలు తీవ్రంగా ఉన్న విషయం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి స్టాఫ్ నర్స్ సమ్మక్కకు చరవాణిలో తెలిపారు. ఆమె సూచనలతో కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు.

## టోనీ.. అభయహస్తం...

- మానవత్వం చాటుకున్న వీర ప్రతాప్ (టోనీ)...

**కారేపల్లి, జనవరి 28 (నినాదం న్యూస్):** కారేపల్లి మండల పరిధిలోని గేటు కారేపల్లి గ్రామానికి చెందిన షేక్ ఖాజా మొహీనుద్దీన్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై ఆర్థిక స్తోమత సరిగా లేక ఇబ్బందులు పడుతూ ఇంటి వద్దనే ఉంటున్నాడు. ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్న మోహినూద్దీన్ సమాచారం తెలుసుకున్న సింగరేణి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదరి వీర ప్రతాప్ (టోనీ) బాధితుడు ఇంటికి వెళ్లి నిత్యవసర వస్తువులు, యాబ్బే కేజీల బియ్యం, పదిహేను కేజీల మంచి నూనె అందించి మానవతాన్ని చాటుకున్నారు. బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ తోడు ఉంటుందని తెలిపారు.



## 16న గ్రామీణ సమ్మెను జయప్రదం చేయాలి

- కీలుకానీ లక్ష్మణ్



**కుత్బుల్లాపూర్, జనవరి 28 (నినాదం న్యూస్):** కేంద్ర బిజెపి ప్రభుత్వం చేపడుతున్న కార్పొరేట్ మతతత్వ విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 16న దేశవ్యాపిత కార్మికుల సమ్మె, గ్రామీణ బందును జయప్రదం చేయాలని సి ఐ టి యు, ఏఐటీయూసీ, ఐఎఫ్ టి యు, ఐఎఫ్ టీ యు సంఘాల ఆధ్వర్యంలో షాపూర్ నగర్ సిఐటియు కార్యాలయంలో కీలుకానీ లక్ష్మణ్ అధ్యక్షతన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సులో సిఐటియు జిల్లా అధ్యక్షులు జి అశోక్ ఏఐటియుసి జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు ప్రవీణ్ ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర బిజెపి కార్పొరేట్ మతతత్వ విధానాలను ధిక్కరిస్తూ ప్రతిఘటనకు పూనుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయడం కోసం అన్ని రంగాల కార్మికులను, వ్యవసాయ కార్మికులను, రైతులను సమ్మెలో భాగస్వామ్యం చేయడం కోసం కార్మిక వాడలలో, నివాస ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించాలని తెలిపారు. బిజెపి అధికారంలోకి వస్తే సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి నేడు ఉద్యోగ కల్పన పడిపోయిందనీ నిరుద్యోగం గత 50 సంవత్సరాల గరిష్ట స్థాయికి చేరిందనీ ఆవేదన వ్యక్తం చేశారు. శ్రామికుల నిజవేతనాలు 20% తగ్గిపోయాయి, ప్రపంచంలోని 125 దేశాల్లో ఆకలిలో భారత్ 111వ స్థానంలో ఉన్నదని బిజెపి నరేంద్ర మోడీ విధానాల వల్ల కార్పోరేట్ సంస్థల లాభాలు గరిష్ట స్థాయికి చేరాయనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. 2023లో పాలకులు కార్పొరేట్లకు 2.14 లక్షల బ్యాంకు రుణాలను మాఫీ చేశారు. భారత రాజ్యాంగాన్ని అందులో పొందుపరిచిన లౌకికవాదాన్ని తారుమారు చేస్తూ హిందూ రాజ్య స్థాపన లక్ష్యంగా ఆర్ఎస్ఎస్ తన ఎజెండాను ముందుకు తీసుకెళ్తుందనీ ఎద్దేవా చేశారు. నిరుద్యోగం పెరుగుదల, పేదరికం, ఆకలి మొదలైన కీలక అంశాలను ప్రజల దృష్టి నుండి మరల్చడానికి ఆర్ఎస్ఎస్ నేతృత్వంలోని మతతత్వ శక్తులు ఇప్పుడు రామాలయ ప్రారంభోత్సవం, అక్షింతల పంపిణీ కార్యక్రమాన్ని ముందుకు తెచ్చాయనీ పేర్కొన్నారు. కార్యక్రమాన్ని ఒక మతం వారు జరుపుకునే కార్యక్రమంగా కాకుండా ఇతరుల మనోభావాలను దెబ్బతీస్తున్నదన్నారు. నయా ఉదారవాద విధానాల వినాశకర ప్రభావం గురించి ఆర్ఎస్ఎస్ సంఘ పరివారం యొక్క మత విభజన కుతంత్రాలను కార్మిక వర్గంలో ఎండ కట్టాలనీ ఈ సందర్భంగా సూచించారు. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజా వ్యతిరేక బిజెపి ప్రభుత్వాన్ని ఓడించేందుకు శ్రామిక, ప్రజలను సమాయత్తం చేయాలన్నారు. ఈ పరిస్థితుల్లో కేంద్ర బీజేపీ ప్రభుత్వ కార్మిక రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలు, మతతత్వ దొరణులకు నిరసనగా ఫిబ్రవరి 16న జరుగుతున్న దేశవ్యాప్త కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బందులో రైతులు వ్యవసాయ కార్మికులు కార్మికులు లక్షలాదిగా పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు దేవదానం రాములు లింగస్వామి చంద్రశేఖర్ సుంకి రెడ్డి కృష్ణా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతకు కాంగ్రెస్ పెద్దపీట

- ఎస్ఎస్ఎస్ పోస్టర్ ఆవిష్కరణలో తుంబూరు దయాకర్ రెడ్డి



**ఖమ్మం జిల్లా ప్రతినిధి, జనవరి 28 (నినాదం న్యూస్) :** కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సాధికారతకు అధిక ప్రాధానం ఇస్తుందని మంత్రి పొంగులేటి ఖమ్మం క్యాంప్ కార్యాలయం ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి తెలిపారు. శక్తి సూపర్ షీ (ఎస్ ఎస్ ఎస్) విభాగం జిల్లా కో ఆర్డినేటర్ గా హారిక నాయుడు ఎంపికైన సందర్భంగా..ఆదివారం క్యాంప్ కార్యాలయంలో ఎస్ ఎస్ ఎస్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.. మహిళలకు అండగా నిలిచేందుకు, వారి హక్కుల పరిరక్షణకు దోహదపడుతుందన్నారు. మహిళలను మరింతగా ముందుకు నడిపేందుకు ఈ సంఘం కృషి చేస్తుందన్నారు. మహిళా రక్షణ, వారికి భరోసానిచ్చేలా ట్రిబుల్ ఎస్ కార్యకలాపాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు పాల్గొన్నారు.

## టీఎస్ యూటీఎఫ్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

- జిల్లా కార్యదర్శి ఇస్లావత్ హతిరామ్



**ఆళ్లపల్లి, జనవరి 28 నినాదం న్యూస్:** రాష్ట్రంలోని ఉపాధ్యాయుల సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పోరాడేది టీఎస్ యూటీఎఫ్ సంఘమని ఆ సంఘం జిల్లా కార్యదర్శి ఇస్లావత్ హతిరామ్ ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అందులో భాగంగానే శనివారం ఆళ్ళపల్లి మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రం ఆవరణలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నూతన సంవత్సరం 2024 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం స్థానిక విద్యాశాఖాధికారి పి.కృష్ణయ్య చేతుల మీదుగా ఘనంగా జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతోగు, ఆళ్ళపల్లి, మర్కోడు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బి.భావుసింగ్, కె.శాంతారావు, బి.బాబులాల్, సంఘం ఉపాధ్యక్షులు కల్తి కృష్ణ, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, సీ.ఆర్.పీలు గొగ్గెల రామయ్య, సునీత, తదితరులు పాల్గొన్నారు.

## తండ్రి జ్ఞాపకార్ధంగా బల్లలు వితరణ...





**కారేపల్లి, జనవరి 28 (నినాదం న్యూస్):** కారేపల్లి మండల పరిధిలోని సింగరేణి గ్రామానికి చెందిన స్వర్గీయ కందుకూరు గురప్ప ఇటీవల కాలంలో మృతి చెందడంతో తండ్రి జ్ఞాపకార్ధంగా గ్రామంలోని గంగమ్మ తల్లి ఆలయం వద్ద, భరత్ నగర్ కాలనీ, బైండ్ల బజార్లలో సిమెంట్ బల్లాలను కుమారులు ఏర్పాటు చేశారు. గ్రామంలో స్వర్గీయ కందుకూరి గురప్ప పేరుతో కుమారులైన ప్రసాద్, నరేష్, రమేష్ లు ప్రజల సౌకర్యం కోసం సిమెంట్ బల్లలు ఏర్పాటు చేయడం పట్ల గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇమ్మడి తిరుపతి రావు, మేదరి వీర ప్రతాప్ (టోనీ), మల్లెల నాగేశ్వరరావు, తురక రవి, వాసు జూపల్లి, తోగర రమేష్, రెడ్డిన్న, జిలకర వెంకన్న తదితరులు పాల్గొన్నారు..

# గోరంత నిద్ర... కొండంత బలం





**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 28 (నినాదం న్యూస్):** శరీరం, మనస్సు మళ్లీ చురుకుదనం పొందడానికి, సృజనాత్మకంగా ఆలోచించడానికి, మనస్సు ఉత్తేజం పొందడానికి కునుకుతీయడం ఒక మంచి మార్గమని సంబంధిత వైద్య నిపుణులు సూచిస్తున్నాయి. శరీరం అలసిపోయిన రోజు కొద్దిసేపు కునుకు తీసేవాళ్లు 30 శాతం మంది ఉంటారు. 70 శాతం మంది యువత నిద్రలేమిస్థితిని అనుభవిస్తున్నారని చెప్పడంలో ఆశ్చర్యపడవలసిందేమీ లేదు. వారంలో కనీసం కొన్ని రాత్రుళ్లయినా నిద్రలేమితో మనం బాధపడుతుంటాం.అంతేకాదు... అసలు నిద్రలేమి సమయంలో కునుకుతీయడం కోల్పోయిననిద్రకు బదులుగా భావించాలి. కునుకుతీయడం ఆరోగ్యమేనని, గుండెపోటు,పక్షవాతం లాంటి వ్యాధులు రిస్క్ ను తగ్గిస్తాయని పరిశోధనలు చెబుతున్నాయి. ఊబకాయం, షుగర్ వ్యాధిగ్రస్తుల విషయంలోనూ జరిగిన అధ్యయనాలు ఇదే విషయాన్ని తెలియజేశాయి. మధ్యాహ్నం లేదా మరే సమయంలో నైనా కాసేపు నిద్రపోతే మెదడు కూడా విశ్రాంతి పొందుతుంది. నిద్రలేచాక మెదడు చురుకుగా పనిచేస్తుంది. సృజనాత్మక ఆలోచనలకు దోహదం చేస్తుంది. కొద్దిసేపు అంటే కనీసం 15-20 నిమిషాలు నిద్రపోయినా విశ్రాంతిపొందినట్లవుతుందని తక్కువ సమయం కునుకుతీసేవారు భావిస్తున్నారు.అయితే కాసేపు విశ్రాంతినిచ్చే నిద్ర, రాత్రిపూట నిద్రతో ఎంతమాత్రం సమానం కాదని గుర్తించాలి. కునుకుతీయడం ప్రత్యేకమైంది. దాన్ని కాసేపు విశ్రాంతిగానే భావించాలి. పగటిపూట శరీరం నిద్ర కోరుకుంటుంది. అయితే అవకాశం ఉండదు. అదీ పూర్తిగా నిద్రపోవడానికి వీలు ఉండదు. బాగా ఆకలిగా ఉన్నప్పుడు భోజనం చేయడానికి వీలులేకపోతే ఏవో స్నాక్స్ తిని సరిపెట్టుకుంటాము. స్నాక్స్ తిని తిరిగి మామూలుగా పని చేసుకుంటాము. అలాగే కాసేపు కునుకు తీస్తే అది 20 నిమిషాలైనా సరే శరీరం కాస్త విశ్రాంతిపొందుతుంది. సరిగ్గా నిద్రలేనప్పుడు మధ్యమధ్యలో కునుకు తీయడంవల్ల వాహనాలను నడిపే సామర్థ్యం 16 శాతం పెరుగుతుందని అంచనా.. నిపుణులు రెండు సూత్రీకరణలు చేశారు. మనసు, శరీరం తిరిగి తాజాదనం పొందడానికి 20 లేదా 90 నిమిషాల నిద్ర... ఇందులో ఏది అవసరమనేది ఆయా వ్యక్తులను బట్టి ఉంటుంది. ఈ నిర్థిష్ట సమయాలనే ఎందుకు నిర్ధారించారు? నిద్రలో శరీరంలో ఐదు దశల్లో విశ్రాంతి పొందుతుంది. ఒక మాదిరి నిద్ర(1-2దశలు) క్రమంగా మంచి నిద్ర లోని వెళ్లేది. (3,4దశలు) గాఢనిద్ర (5వదశ) ఈ దశలో మనిషి నిద్రపోయి విశ్రాంతి పొందుతాడు.ఈ మూడు దశల్లో శరీరం ఎందులో విశ్రాంతి పొందినా నిద్రలేవడం జరు గుతుంది. అది 20 నిమిషాల నిద్ర లేదా 90 నిమిషాల నిద్ర అనేది శరీర అవసరాన్ని అనుసరించి ఉంటుంది. ఇరవై నిమిషాల నిద్ర తర్వాత లేస్తే తిరిగి ఉత్తేజం పొందినట్టుగా ఉంటాము.పడుకున్నా సరైన సౌకర్యం ఉండేలా చూసుకోవాలి.

**గదిలో చల్లగా ఉండాలి.......**

రాత్రిపూట పడుకునే గదిలో వాతావరణం చల్లగా వుండాలి. 18-20 సెల్సియస్ డిగ్రీల ఉష్ణోగ్రత మాత్రమే ఉండాలి. పగటిపూట స్వల్ప సమయం నిద్ర అవసరమైన వేళల్లో మన శరీర ఉష్ణోగ్రత ఎక్కువగానే వుంటుంది. అది తక్కువగా ఉండేలా చూసుకోవాలి. ఎక్కువ వేడి, చల్లదనం ఉండరాదు.

**నిద్రకు టెక్నిక్స్......**

సాయంత్రం ఆరు దాటాక టీ లేదా టిఫైన్ల జోలికి వెళ్లకూడదు. చుట్టూ ప్రశాంత వాతావరణం సృష్టించుకోవాలి. హాయిగా పాపాయి మాదిరి ప్రశాంతంగా నిద్ర పోవడానికి కొన్నింటిని పాటించి తీరాలి.

**గోరు వెచ్చటి నీటి స్నానం.......**

గోరువెచ్చని నీటి షవర్ శారీరక ఒత్తిడినంతటినీ తగ్గిస్తుంది. నిద్రపోవడా నికి ముందు అరోమాబాత్ చేయాలి లేదా సువాసన భరితమైన నీటిలో పాదాలు కొద్దిసేపు ఉంచాలి. రాత్రివేళ షాంపూతో స్నానం చేయొద్దు.

**సరైన ఆహారం........**

డిన్నర్ ను ఎట్టిపరిస్థితిలోనూ ఎనిమిదింటికల్లా ముగించేయాలి. పడుకోవడానికి 15-20 నిమిషాల ముందు గోరువెచ్చని పాలు తాగాలి. మెలకువగా ఉన్నాం కదా అని కాఫీతాగడం, ఆల్కాహాల్, స్మోకింగ్ వంటివి చేయొద్దు. చిరుతిండ్లు, భారీ పదార్థాలు తినొద్దు. అలా అని ఖాళీ కడుపుతో పడుకోకూడదు. స్లీపింగ్ పిల్స్ అసలు వాడకూడదు.

**నైట్ వాక్.......**

కడుపు నిండుగా అసౌకర్యంగా ఉంటే టీవీ ఎదుట కూర్చోకుండా తాజా గాలులు పీల్చుకునే ప్రయత్నం చేయాలి. డైనింగ్, వాకింగ్ నడుమ అర గంట లేదా గంట గ్యాప్ ఉండాలి. ఈ వ్యాయామం వల్ల జీర్ణవ్యవస్థ మెరుగై మంచి నిద్రపడుతుంది.

**సంపూర్ణ ఆరోగ్యానికి నిద్ర కీలకం.........**

పడుకునే ముందు పని తాలూకు పుస్తకాలు, భారీ పుస్తకాలు చదవొద్దు. తేలికపాటి, సరదాగా ఉండే పుస్తకాలు చదువుకోవాలి. అతిగా ఏ విషయాల గురించి ఆలోచించొద్దు. ఇలా చిన్న విషయాల్లో జాగ్రత్తలు తీసుకుంటుంటే ఏ రకమైన ఆటంకమూ లేకుండా హాయిగా నిద్రపోవచ్చు. సంపూర్ణ ఆరోగ్యానికి నిద్ర అతికీలకం, సరైన నిద్ర లేకపోతే అనేక మానసిక పరమైన, శారీరక పరమైన చికాకులు తప్పవు.

**నిద్రకు ముందు...**

నిద్రకు ముందు లైట్ ఆపేసి తలుపులు మూసేయాలి. ఎలాంటి శబ్దాలు రాకుండా చూసుకోవాలి. ఆఫీసులో అయితే ప్రత్యేకంగా కాసేపు నిద్రపోవడానికి ఒకగది ఏర్పాటు చేసుకోవచ్చు. పగటిపూట కునుకు తీసేముందు అనుకున్న సమయానికి లేవడానికి వీలుగా అలారం పెట్టుకోవాలి. అన్నిటికంటే ముఖ్యమైన అంశమేమిటంటే చేయవలసిన పనుల జాబితాను తాత్కాలి కంగా మరచిపోవాలి. అలా మరచిపోవడానికి వీలుగా ఆ జాబితాను పేపరు మీద రాసుకోవాలి. నిద్రలేచాక తిరిగి జాబితాను చూసుకుని పనులు చేసుకో వచ్చు.

**సమయం నిర్ధారించుకోవాలి..........**

కునుకు తీయడానికి సమయాన్ని నిర్ధారించుకోకపోతే అందుకు అవసర మైన సమయం మీకు లభించదు. జీవన విధానాన్ని. ఉద్యోగ సంబంధమైన అంశాల్ని లేదా పగటిపూట తక్కువ గంటలున్నాయని చిరాకుపడటం లాంటివి ఉండరాదు.

**చీకటిగా ఉండాలి........**

కునుకు తీయదలచుకున్న గది చీకటిగా ఉండేలా చూసుకోవాలి. అలాకాకపోతే చీకటి అనిపించేలా కళ్లపైన ఏదైన కప్పుకోవాలి.

**గదిలో నిశ్శబ్దంగా ఉండాలి...........**

గదిలో అంతా నిశ్శబ్దంగా ఉండాలి. పాటలు లాంటివి వినాలనుకుంటే ఇయర్ ప్లగ్స్. హెడ్ఫోన్స్ వాడాలి. ఫ్యాన్ లేదా ఏసీ లేదా మరేదైనా సాధనం శబ్దం చేస్తూ ఉన్నట్లయితే వాటిని ఆపేయాలి.

**కునుకు సరైందేనా ........**

ప్రతిరోజూ రాత్రి చక్కగా అవసరమైనంత సేపు నిద్రిస్తున్నట్లైతే కునుకుతో పనివుండదు. మిగిలినవారి పరిస్థితి వేరు. రాత్రిపూట నిద్ర తగ్గినట్లయితే...మధ్యలో కునుకు తీసినట్లైతే పగలు పనిచేసేందుకు, హాయిగా గడిచిపోయేందుకు వీలౌతుంది. రోజూ కాసేపు మధ్యాహ్నం నిద్రపోయే అలవాటు వున్నవారి పరిస్థితి బాగానే ఉంటుంది. మన శరీరాల్లో రెండుదశల నిద్రావిధానం ఉంటుంది. దీని అర్థం ఏమంటే ప్రతి 24 గంటల్లో రెండుసార్లు నిద్రమత్తు ఆవరిస్తుంది. ఒకటి మధ్యాహ్నం 2-4 గంటల మధ్యన, రెండోది పడుకోబోయేముందు దశ. మధ్యాహ్నం పూట నిద్రమత్తుకు విరుగుడుగా కార్పొరేట్ ప్రపంచమంతా ఒక కప్పు కాఫీ లేదా టీ లేదా కూల్డ్రింక్ తీసుకోవడం జరుగుతుంది. అయితే కెఫిన్ ఉండే ఈ కాఫీ టీలు రాత్రిపూట నిద్రకు తరచుగా ఆటంకం కలిగిస్తాయి. వీటికి బదులుగా వీలైనప్పుడు కాసేపు కునుకు తీయడమే మంచిది.

**ఎంతసేపు కునుకుతీయాలి.........**

నిపుణులు రెండు సూత్రీకరణలు చేశారు. మనసు, శరీరం తిరిగి తాజాదనం పొందడానికి 20 లేదా 90 నిమిషాల నిద్ర... ఇందులో ఏది అవసరమనేది ఆయా వ్యక్తులను బట్టి ఉంటుంది. ఈ నిర్థిష్ట సమయాలనే ఎందుకు నిర్ధారించారు? నిద్రలో శరీరంలో ఐదు దశల్లో విశ్రాంతి పొందుతుంది. ఒక మాదిరి నిద్ర(1-2దశలు) క్రమంగా మంచి నిద్ర లోని వెళ్లేది. (3,4దశలు) గాఢనిద్ర (5వదశ) ఈ దశలో మనిషి నిద్రపోయి విశ్రాంతి పొందుతాడు. ఈ మూడు దశల్లో శరీరం ఎందులో విశ్రాంతి పొందినా నిద్రలేవడం జరు గుతుంది. అది 20 నిమిషాల నిద్ర లేదా 90 నిమిషాల నిద్ర అనేది శరీర అవసరాన్ని అనుసరించి ఉంటుంది. ఇరవై నిమిషాల నిద్ర తర్వాత లేస్తే తిరిగి ఉత్తేజం పొందినట్టుగా ఉంటాము.

# గొర్రెల పెంపకదారులను మోసం చేసిన ప్రభుత్వం బీఆర్ఎస్



**పరకాల, జనవరి 28 (నినాదం న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గొర్రెల మేకల పెంపకం దార్లను మోసం చేసిన కెసిఆర్ గత ప్రభుత్వంపై సమస్యల పరిష్కారం కోసం ఐక్యమై పోరాటాలు నిర్వహించాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల రమేష్ బండారి నారాయణ జిల్లా డైరెక్టర్. గొర్రెల మేకల పెంపకం దారులకు పిలుపునిచ్చారు. ఆదివారం పరకాల పట్టణ కేంద్రంలోని అమరధామంలో ఉడుత సమ్మయ్య అధ్యక్షతన గొర్రెల మేకల పెంపకం దార్ల సంఘం జిల్లా కమిటీ ముద్రించిన 2024 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ నారాయణ హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు. మాట్లాడుతూ. గొర్రెలు పంపిణీ చేయకుండా గొల్ల కురుమలను. గత బిఆర్ఎస్ ప్రభుత్వం. మోసం చేసిందని అన్నారు. వారి మోసాన్ని ఎండగట్టి వెలికి తీసి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గొర్ల పంపిణీ చేసేందుకు చర్య తీసుకుని పంపిణీ ప్రారంభించాలని. లేనియెడలో కాంగ్రెస్ ప్రభుత్వం గొర్ల పంపిణీ చేయకుంటే గొల్ల కురుమలను ఐక్యం చేసి పోరాటాలు నిర్వహిస్తామని . ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గొర్ల పంపిణీ కోసంఅప్పులు తెచ్చి డిడిలు కట్టి సంవత్సరాలు గడుస్తున్నా వీటికి మిత్తి పెరుగుతుంది తప్ప గొర్ల పంపిణీ మాత్రం జరగడంలేదని. కాంగ్రెస్ ప్రభుత్వం గొర్ల పంపిణీ నగదు ద్వారా ప్రారంభించాలని డిమాండ్ చేశారు. చదువుకున్న యువతీ యువకులకు ఉద్యోగాలు రాక రోజువారి కూలిగా మారుతున్నారని. వీరికి 70% సబ్సిడీతో. గొర్ల ఫార్మ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ ద్వారా ప్రవేశపెట్టిన స్కీము అనేక నిబంధన పెట్టడం మూలంగా బ్యాంకులు సబ్సిడీ ఇవ్వడం లేదని అన్నారు రాష్ట్ర ప్రభుత్వమే షూరిటీగా ఉండి గొల్ల కురుమలకు గొర్ల ఫాన్స్ వచ్చే విధంగా కృషి చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కుమార్ మండల సహాయ కార్యదర్శి గంద్రకోటి పవన్ కుమార్. పేరబోయినరాజు ఇట్టబోయిన రాజ్ కుమార్ భాష బోయిన శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ వెంకటరమణ చౌదరి పాలకవర్గంకు ఘన సన్మానం




**మిర్యాలగూడ, జనవరి 28 (నినాదం న్యూస్)**
మిర్యాలగూడ మండలం శ్రీనివాసనగర్ గ్రామ పంచాయితీ పాలకవర్గం పదవి కాలం పూర్తయిన సందర్భంగా ఆదివారం శ్రీనివాసనగర్ డెవలప్మెంట్ ఫోరమ్ ఆధ్వర్యంలో సర్పంచ్ వెంకటరమణ చౌదరి (బాబి) ఉపసర్పంచ్,వార్డ్ సభ్యులను ఘనంగా సన్మానించారు. గ్రామ అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలిపి 20 అవార్డ్సలను సాధించిన నల్గొండ జిల్లాలోనే శ్రీనివాస నగర్ గ్రామపంచాయతీకి ప్రత్యేక గుర్తింపు సర్పంచ్ వెంకటరమణ చౌదరి తీసుకొని వచ్చారని గ్రామ ముఖ్యులు ప్రజలు పేర్కొన్నారు.ప్రభుత్వ నిధులతో పాటు తన సొంత నిధులను ఖర్చు చేసి గ్రామాన్ని జిల్లా, రాష్ట్రంలో అగ్రభాగాన నిలిపినందుకు గ్రామస్తులంతా సర్పంచ్,కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎం పి టి సి సుజాత,కార్యదర్శి అనిత అన్ని రాజకీయ పార్టీల నాయకులు ప్రజలు ,మహిళలు ,యువకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి నిత్యవసర సరుకుల పంపిణీ



**పరకాల, జనవరి 28 (నినాదం న్యూస్)**
పరకాల పురపాలక సంఘం మాదారం కాలనికి చెందిన బొట్ల శ్రీలేఖ ఇటీవల అకాల మరణం చెందడం జరిగింది ఆదివారం మాదారం అభివృద్ధి కమిటీ సభ్యులు, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని అందజేయడం జరిగింది. అదేవిధంగా సిపిఐ నాయకులు దుప్పటి సాంబయ్య అనారోగ్యానికి గురి కావడంతో సాంబయ్య ను పలకరించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. రెండు .ఈ కార్యక్రమంలో మాదారం అభివృద్ధి కమిటీ చైర్మన్ పసుల నాగరాజు, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు నాగెల్లి సంతోష్, గౌరవ సలహా దారులు, దుప్పటి సదయ్య, గూడెల్లి సదన్ కుమార్, మంద నాగరాజు,సహాయ కార్యదర్శి గూడెల్లి నాగేంద్ర,అభివృద్ధి కమిటీ మరియు అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, దోర్నాల కుమార్, బుస్స భద్రయ్య,కోయిల రవి (డబ్బల్ ),జిల్లెల్ల రజినీకాంత్, జిల్లెల్ల కవిరాజు, సావటి రాజేష్,బుస శివశంకర్, ఎడ్ల అరవింద్, కేతపాక చంటి, పెండిల ప్రతాప్, మారపల్లి రవి, పసుల నాగేంద్ర బాబు. తదితరులు పాల్గొన్నారు.

## విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులుగా నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా తాడూరి ఉమేశ్



కేసముద్రం, జనవరి 28 (నినాదం న్యూస్)
స్థానిక శ్రీ సీతారామ మందిరం లో రామజన్మభూమి తీర్థ క్షేత్ర ఆధ్వర్యంలో వివిధ గ్రామాల్లో జనవరి 22 అయోధ్య రామోత్సవ కార్యక్రమాల నిర్వహణ పై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో ముఖ్య అతిథులు గా విశ్వహిందూ పరిషత్ మానుకోట జిల్లా ప్రధానకార్యదర్శి శ్రీ కృష్ణమోహన్, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ మానుకోట జిల్లా కార్యవాహ పింగళి శ్రీనివాస్ పాల్గొన్నారు.మండలం లో ని వివిధ గ్రామాల నుండి అయోధ్య నిధి సేకరణ నుండి అక్షతల వితరణ వరకు సేవలందించిన వారు గ్రామానికి 10 మంది చొప్పునసుమారు 150 మంది హాజరైన ఈ సమావేశంలో ఆయా గ్రామాల్లో వారికి కలిగిన అనుభవాలు పంచుకోవడం జరిగింది.ప్రతి గ్రామంలో ప్రతి ఇంటి ముందు అక్షతలు తీసుకొని వెళ్లిన వారికి హారతులతో , పాదాభిషేక లతో ఘనంగా ఆదరించారని, ఈ సేవ చేయడం వారి అదృష్టంగా భావిస్తున్నా రని పేర్కొనడం జరిగింది. ముఖ్య అతిథులుగా పాల్గొన్న పింగిళి శ్రీనివాస్ మాట్లాడుతూ రాములవారి కార్యక్రమాన్ని దిగ్విజయం చేయడం లో ముందున్న మనం రామభక్తి నుండి దేశభక్తి గా మార్చుకొని హిందువుల ఐక్యతకై పాటుపడాలని సూచించారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో 1992 లో కేసముద్రం నుండి కరసేవ కు అయోధ్య వెళ్లిన శ్రీ లింగాల శ్రీనివాస్ రెడ్డి ని సన్మానించడం జరిగింది. అనంతరం కేసముద్రం మండల విశ్వహిందూ పరిషత్ మండల కమిటి ని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు గా బాణాల నాగరాజు, ప్రధాన కార్యదర్శి గా తాడూరి ఉమేశ్ , కోశాధికారి గా అల్లం నిరంజన్ వీరితో పాటు సహాయకార్యదర్శి శ్రీరామ్ సంతోష్ ,బానోత్ మోహన్, ముక్క సందీప్, గూగులోతు వీరన్న, బాల్ మోహన్ ,గాదె శ్రీనివాస్, దొమ్మటి దేవేందర్ ,కొనకటి మహేందర్ ,పరకాల కుమార్,మహే మహేశ్వరం వేణుమాధవ్ ,కోయగురి జనార్ధన్ రెడ్డి హరిదాస్ వేణు గూగుల్ రాము అంబాల భాస్కర్ లను ఎన్నుకోవడం జరిగింది.

## ఎమ్మెల్సీ కోదండరాంను కలిసిన గ్రీన్‌ఫీల్డ్ బాధితులు



**పరకాల, జనవరి 28 (నినాదం న్యూస్)**
పరకాల నియోజకవర్గంలో గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవేలో భూములు కోల్పోతున్న బాధితులు ఆదివారం హుజురాబాద్‌లో ఎమ్మెల్సీ కోదండరామ్‌ను కలిసి తమ గోడును వెలబుచ్చుకున్నారు. బాధితులు ఆవేదనతో దుఃఖిస్తూ పురుగుల మందు తాగి చావడమే తప్ప మాకు ఇంకో గత్యంతరం లేదు అని ఎమ్మెల్సీ కోదండ రాముకు బాధలను విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వం పచ్చని పంట పొలాలను గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే రూపంలో లాగేసుకుంటుందని అన్నారు. దీనికి బదులుగా ప్రత్యామ్నాయంగా వరంగల్ జిల్లాలో ఎన్నో రోడ్లు ఉన్నాయని వాటిని అనుసంధానం చేసి రైతులకు చెందిన భూములను కాపాడాలని రైతులు కోరారు. గత మూడు సంవత్సరాలుగా తెలంగాణ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం కలిసి రైతులను మోసం చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి తమ గోడును వివరించి భూములు పోకుండా చూడాలని అన్నారు. పరకాల నియోజకవర్గంలో రెండు వేల ఎకరాల భూమి పోతుందని అలాంటి భూములు రైతులకు మరోచోట దొరకవు అని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి మాకు తగు న్యాయం చేయాలని వారు కోరారు. అనంతరం నూతనంగా ఎమ్మెల్సీ బాధ్యతలు చేపట్టిన కోదండరామును శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం కృషి

- ఎమ్మెల్యే బాలు నాయక్



**చింతపల్లి, జనవరి 28 (నినాదం న్యూస్)**
ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. దేవరకొండ పట్టణంలో ఆదివారం పి ఆర్ టి యు క్యాలెండర్ , డైరీ లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు చిత్త శద్ధితో పని చేయాలని అన్నారు. పెండింగ్ లో ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం త్వరలోనే పరిష్కరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు దేవరకొండ అధ్యక్షులు కిరణ్ కుమార్. ప్రధాన కార్యదర్శి నక్క వెంకటేశ్వర్లు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కే చందర్ నాయక్. రాష్ట్ర ఉపాధ్యక్షులు నాల్ల గోవర్ధన్. రాష్ట్ర కార్యదర్శి ఎం. నారాయణసింగ్, జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మయ్య ,వెంకటేశ్వర్లు, చందంపేట అధ్యక్షులు ధర్మ నాయక్,కొండయ్య, లోక్య ,నేరెడుగొమ్ము మండల అధ్యక్షుడు మల్లేశ్వర్ నాయక్ , ఠాగూర్ ,జగదీశ్వర్, జిల్లా మహిళా నాయకులు జయ చౌదరి ,కళ్యాణి,భాగ్యలక్ష్మి , పద్మశ్రీ, నాయకులు హున్య, టి జి. యు ఎస్.జిల్లా అధ్యక్షుడు నాగేశ్వర్ రావు , పిటిఐ.రాష్ట్ర అధ్యక్షుడు క్రాంతికుమార్, రవి ,శ్రీరాములు , విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**మిర్యాలగూడ, జనవరి 28 (నినాదం న్యూస్)**
గ్రామీణ ప్రాంతాలలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ అనుబంధ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొంగరాల మట్టయ్య అన్నారు. ఆదివారం మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామంలో భాను శ్రీ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఆర్థో స్పెషలిస్ట్ డాక్టర్ మహేష్ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఉచితంగా మందులను పంపిణీ చేశారు. గ్రామం చెందిన యువకులు, మహిళలు రైతులు వ్యవసాయ కార్మికులు వైద్య శిబిరంలో హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా నల్గొండ జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు దైద సంజీవరెడ్డి మాట్లాడుతూ గూడూరు గ్రామంలో ప్రతి వారం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి గ్రామ ప్రజలకు వైద్య సదుపాయాలను కల్పించేందుకు ముందుకు వస్తున్న స్వచ్ఛంద సంస్థలకు వివిధ పార్టీల నాయకులకు ఆయన అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నూకపంగా శ్రీనివాస్ విక్టోరియా, ఎంపిటిసి కట్టెబోయిన వెంకటరమణ కాంగ్రెస్ జిల్లా నాయకులు కట్టెబోయిన రామలింగయ్య యాదవ్ చీమట నాగయ్య మూగల ముసలయ్య యాదవ్ ఏడుకొండలు నిర్వాహకుడు నాగయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మహేష్‌ను గ్రామ యువకులు శాలువాతో సన్మానించారు.




# ఘనంగా మున్నూరు కాపుల 21వ సర్వసభ్య సమావేశం



**కేసముద్రం, జనవరి 28 (నినాదం న్యూస్)**
మున్నూరు కాపులంతా కలిసికట్టుగా ఉండి సంఘ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తూ ఆర్థిక పరిపుష్టి సాధించాలని లక్ష్యంగా రాష్ట్ర మున్నూరు కాపు సంఘం కార్యదర్శి, మండల మున్నూరు కాపు సంక్షేమ సంఘం అధ్యక్షులు చందా గోపి అన్నారు. ఆదివారం అమీనాపురం గ్రామంలోని ఎంకే కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ లో సంఘం యొక్క 21వ వార్షిక సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా సంఘం అధ్యక్షులు నీలం శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా విచ్చేయగా ఆయనతో కలిసి మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో సంఘ సభ్యుల ఆర్థిక తోడ్పాటుతో ఇంత పెద్ద ఫంక్షన్ హాల్ నిర్మాణం చేసుకోవడం అభినందనీయమన్నారు. మున్నూరు కాపులు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని ఆయన సంఘ సభ్యులకు సూచించారు. వచ్చే రెండు మూడు నెలల్లో ఫంక్షన్ హాల్ నిర్మాణం పూర్తి చేసి ప్రారంభోత్సవం చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు ఫంక్షన్ హాల్ మరియు సంఘానికి సంబంధించి కొన్ని కీలక తీర్మానాలను ప్రవేశపెట్టి ఆమోదింపజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ గౌరవ అధ్యక్షులు వద్దిరాజు దేవేందర్ ప్రధాన కార్యదర్శి కమటం స్వామి, కోశాధికారి సింగంశెట్టి ఏకాంతం గౌరవ సలహాదారులు రావుల మురళి, దామర కొండ ప్రవీణ్ కుమార్ ,గనే యాదగిరి, జిల్లా యువజన అధ్యక్షులు పిట్టల శ్రీకాంత్, ఉపాధ్యక్షులు సుందర్ వెంకన్న ,నూకల వెంకటేశ్వర్లు, కమటం పెద్ద స్వామి, సహాయ కార్యదర్శులు మామిడి శోభన్, ముత్యాల శివకుమార్ , పిన్ని రాము ,కమటం శ్రీధర్ , లక్కాకుల సత్యనారాయణ, తోట నాగయ్య కొంతం శ్రీనివాస్, రావుల వెంకటేశ్వర్లు, గుండు దామోదర్, తోట మధు, మాజీ అధ్యక్షులు బనిశెట్టి వెంకటేష్ ,బండి ప్రభాకర్, గొట్టం ఏకాంతం, కమటం శ్రీనివాస్, కూన భద్రాద్రి, పూజల సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవార్ల దీవెనలతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది

- ఎమ్మెల్యే రేవూరి



**పరకాల, జనవరి 28 (నినాదం న్యూస్)**
ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరైన మేడారం సమ్మక్క సారలమ్మ అమ్మవార్ల దీవెనలతోనే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడింది అని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు ఆదివారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి దంపతులు ఆదివారం మేడారంలోని శ్రీ సమ్మక్క సారక్క వనదేవతలను కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ'గిరిజన ఆరాధ్య దేవతలు సమ్మక్క, సారలమ్మ ఆశీస్సులు తెలంగాణకు ప్రజలకు ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. అమ్మవార్ల దీవెనలు ప్రజల ఆశీస్సుల వల్లే తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని పరకాల నియోజకవర్గ ప్రజల కృషి అమ్మవార్ల కటాక్షం వల్ల తాను శాసనసభ్యునిగా కొనసాగుతున్నానని పరకాల నియోజకవర్గ ప్రజలు పాడిపంటలతో సుఖసంతోషాలతో ఆనందంగా జీవించేలా సమ్మక్క సారక్కల దీవెనలు ఉండాలని కోరుకుంటున్నట్లు ఆయన అన్నారు.

## ఫిబ్రవరి 1న నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కమిటీ ఎన్నిక

- పట్టణ అధ్యక్షుడు జంపాల రమేష్




**కేసముద్రం, జనవరి 28 (నినాదం న్యూస్)**
కేసముద్రం మండల నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కమిటీని ఫిబ్రవరి ఒకటో తారీకు ఉదయం 11 గంటలకు వెంకటగిరి రోడ్డు చెరువు పక్కన మామిడి తోటలో సమావేశాన్ని ఏర్పాటుచేసి నూతన కమిటీని ఎన్నుకోవడం జరుగుతుంది కావున మండలంలోని అన్ని గ్రామాల నాయి బ్రాహ్మణ మిత్రులు ప్రతి ఒక్కరు వచ్చి ఈ సమావేశాన్ని జయప్రదం చేయగలరని పట్టణ అధ్యక్షులు జంపాల రమేష్ తెలియజేయుచున్నారు సమావేశం అనంతరం భోజన సదుపాయం కలదు ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మహబూబాబాద్ జిల్లా నోపా అధ్యక్షులు ఎలమందల కృష్ణ ప్రసాద్ మరియు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరి కుంట్ల మౌనేందర్ విచ్చేయుచున్నారు కావున మండలంలోని సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని విజ్ఞప్తి చేయుచున్నాము

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 28వ రోజు హంగర్ రిలీఫ్ కార్యక్రమం



**కేసముద్రం, జనవరి 28 (నినాదం న్యూస్)**
కేసముద్రం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 28వ రోజు ఆదివారం ప్రోగ్రాం దాత లయన్ దాసరి స్రవంతి అశోక్ కుమార్ ఈ ప్రోగ్రాం వారి సొంత గ్రామం కోరుకొండ పల్లి లో కామ్రేడ్ ధర్మన్న కూడలిలో పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. క్లబ్ అధ్యక్షులు ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ 28 రోజులు నిర్విరామంగా కొనసాగడానికి సహకరిస్తున్న దాతలు అందరికీ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు ఈరోజు అన్నదాన కార్యక్రమం చేసిన స్రవంతి అశోక్ కుమార్ వారు చేస్తున్న వృత్తి వ్యాపారాల్లో దినదినాభివృద్ధి చెందుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలలో ఎక్కువ పాల్గొనే విధంగా భగవంతుడు వారికి అన్ని రకాలుగా సహకరించాలని కోరడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ బెజ్జం ప్రేమ్ కుమార్ ట్రెజరర్ సమకూర నరసయ్య వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కటకం చంద్రశేఖర్ ఫాస్ట్ జెడ్ సి ఎర్నం శ్రీరాములు పాస్ట్ సెక్రెటరీ మారం సమ్మిరెడ్డి ట్రెజరర్ చింత కరుణాకర్ కొడకండ్ల ప్రభాకర్ మడిపెద్ద వెంకటేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## సంఘ అభివృద్ధికి సహకారం అందిస్తా..



**మిర్యాలగూడ, జనవరి 28 (నినాదం న్యూస్)**
షెడ్యూల్ కులాల ఉద్యోగుల సంక్షేమ సంఘం అభివృద్ధికి నా సహకారం పూర్తిగా ఉంటుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం పట్నంలోని క్యాంపు లో గల షెడ్డుల కులాల కార్యాలయంలో ఎమ్మెల్యే హాజరై క్యాలెండర్ డైరీ ఆవిష్కరించారు. సంఘ అధ్యక్షులు మాడుగుల శ్రీనివాస్, కార్యదర్శి కొత్తపల్లి బాబురావు లను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ మాజీ జెడ్పిటిసి సభ్యులు దోసపాటి శ్రీనివాస్, గౌరవ సలహాదారు కవి రావిరాల అంజయ్య, జిల్లా నాయకులు కత్తుల మహేష్, జైపాల్ గొల్లపూడి, రాష్ట్ర నాయకులు కందుల సందీప్, సింగం శ్రీనివాస్, కోడి రెక్క శైలజ, పేరపాక కృష్ణ, గుడిపాటి శ్రీరాములు, వల్లంపట్ల మధు, దివాకర్, మద్దెల రాంబాబు ఆమోస్ మట్టయ్య, అడ్విన్, గోపయ్య, బూరుగు వెంకీరాల అనిల్ చింతల యాదయ్య, కత్తుల శోభన్ బాబు తోపాటు కెవిపిఎస్ నాయకులు రెమిడాల పరశురాములు, కోడి రెక్క మల్లయ్య, దేశబోయిన నరేందర్, ఓరుగంటి చంద్రశేఖర్, గడ్డం విజయ్ కుమార్, చింతల శ్రీనివాస్, రవి పాల్గొన్నారు.

## తాడిచెట్టుపై నుండి పడి గీత కార్మికుడికి గాయాలు



**కాటారం, జనవరి 28 (నినాదం న్యూస్)**
గణపురం మండల కేంద్రానికి చెందిన కొండపాక చంద్రమౌళి తాటిచెట్టు పైనుండి పడి తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. చంద్రమౌళి గీత కార్మిక వృత్తిలో భాగంగా ఆదివారం ఉదయం తాటి చెట్టు ఎక్కి దిగుతున్న క్రమంలో ఒక్కసారిగా కాలు జారడంతో తాడిచెట్టు పైనుండి కింద పడిపోవడంతో ఎడమ కాలుకు , నడుముకు తీవ్ర గాయాలయ్యాయి. అక్కడే ఉన్న తోటి గీత కార్మికులు వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స నిర్వహించారు. గాయాలైనటువంటి చంద్రమౌళి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గీత కార్మికులు విజ్ఞప్తి చేశారు.

## షిరిడిసాయి పల్లకి సేవ కోసం వింజమూరు డప్పు కళాకారుల ఎంపిక



**చింతపల్లి, జనవరి 28 (నినాదం న్యూస్)**
మహారాష్ట్రలోని షిరిడీ లో కొలువై ఉన్న సాయిబాబా పల్లకి సేవా కార్యక్రమంలో మండలంలోని వింజమూరు గ్రామానికి చెందిన డప్పు కళాకారుల బృందం షిరిడీకి బయలుదేరారు. ఈ మేరకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వారికి ఆహ్వాన పత్రిక అందింది. సాయిబాబా పల్లకి సేవలో పాల్గొనడం తమ అదృష్టమని కళాకారులు తెలిపారు.

## భారత్ - బ్రిటన్ టెస్టు క్రికెట్ మ్యాచ్‌ను తిలకించిన 140 మంది తేజ విద్యార్థులు



**కోదాడ టౌన్, జనవరి 28 (నినాదం న్యూస్)**
ఆదివారం ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ క్రికెట్ స్టేడియంలో భారత్ - బ్రిటన్ టెస్టు క్రికెట్ మ్యాచ్ వీక్షించుటకు బీసీసీఐ పాఠశాల విద్యార్థులకు ఉచిత ప్రవేశం కల్పించింది. ఈ అవకాశం కోదాడ తేజ విద్యాలయ యాజమాన్యం ఉపయోగించుకుంది. పాఠశాలకు చెందిన 140 మంది విద్యార్థులు మరియు, అధ్యాపకులు ఈ మ్యాచ్ చూసారు. విద్యార్థుల జీవితకాలం మరిచిపోలేని జ్ఞాపకాల అనుభవంగా మిగిలిపోతుందని ప్రిన్సిపల్ రమాసోమిరెడ్డి తెలిపారు.

## అధిక లోడుతో వెళ్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం

- టిఎస్ఎండిసి పివో తారక్ నాథ్ రెడ్డి



**కాటారం, జనవరి 28 (నినాదం న్యూస్)**
మహదేవపూర్ మండలం కాళేశ్వరం పరిదిలో పలు క్వారీల నుండి అధిక లోడ్ తో వెలుతున్న ఇసుక లారీలను తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ కార్పోరేషన్ భూపాలపల్లి జిల్లా ప్రాజెక్ట్ ఆఫీసర్ తారక్ నాధ్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు ఉన్నతధికారుల అదేశాల మేరకు ఆదివారం పుస్కుపల్లి నుండి కాళేశ్వరం వరకు రోడ్డుపై నిలిపి ఉన్న లారీలను తనిఖీ చేశారు అనంతరం లారి డ్రైవర్లతో మాట్లాడుతూ డ్రైవర్లు ప్రతి ఒక్కరు బాధ్యతతో నడపాలని నిబందనలకు మీంచి అధిక లోడ్ తో వెళ్తే చట్టా పరమైన చర్యలతో పాటు భారీ జరినామ విధిస్తామని హెచ్చారించారు వారి వెంట టిఎస్ఎండిసి సిబ్బంది ఉన్నారు.

## మల్లు రవికి హార్దిక శుభాకాంక్షలు తెలియజేసిన వనపర్తి ఎమ్మెల్యే

**వనపర్తి జిల్లా ప్రతినిధి, జనవరి 28 (నినాదం న్యూస్)**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధిగా ఎంపికై ఆదివారం ప్రమాణ స్వీకారం చేపట్టిన మాజీ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘరెడ్డికి హార్దిక అభినందనలు తెలియజేశారు. ఆదివారం ఢిల్లీ కేంద్రంగా చేపట్టిన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రత్యేకంగా హాజరైన ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని వనపర్తి నియోజకవర్గ అభివృద్ధి కోసం తనకు పూర్తిస్థాయిలో సాయ సహకారాలు అందించాలని ఆయనను కోరారు. ఈ సందర్భంగా ఆయన పుష్పగుచ్చం, శాలువాతో సన్మానించి మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# టీఆర్ఎస్ ప్రభుత్వ స్కాంల వల్లనే సర్పంచులకు ఇబ్బందులు

- రాష్ట్రంలో అభివృద్ధి ప్రధాని మోడీ వల్లనే జరిగింది
- కరీంనగర్ ఎంపీ బండి సంజయ్



**భీమదేవరపల్లి, జనవరి 28 (నినాదం న్యూస్)**
హుస్నాబాద్ నియోజకవర్గంలోని భీమదేవరపల్లి మండలం కొప్పూరు గ్రామం లో పంచముఖ ఆంజనేయ స్వామి చైర్మన్ కాసం రమేష్ ఆధ్వర్యంలో కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ రావడం జరిగింది.బండి సంజయ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి నరేంద్ర మోడీ వల్లనే జరిగింది. గత ప్రభుత్వం స్కాములు చేయడం వలన సర్పంచులకు ఇబ్బంది జరుగుతుంది.కొత్త ప్రభుత్వం గత ప్రభుత్వం చేసిన అభివృద్ధి మీద శ్వేత పత్రం విడుదల చేయాలి. గ్రామ పంచాయతీల సర్పంచులు అప్పులు చేసి మరి అభివృద్ధి చేస్తే నయా పైస ఇవ్వని ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం వారిని వెంటనే కొత్త ప్రభుత్వం కాపాడాల్సిన బాధ్యత ఉంది.కొత్త గ్రామపంచాయతీలను సెక్యులర్ ను విడుదల చేసింది.దాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలి. వారి బాధ్యతలను ఎవరు కాలరాయొద్దు, రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో దాదాపుగా తెలంగాణ రాష్ట్రంలో 10 పార్లమెంట్ స్థానాల కంటే ఎక్కువ గెలుస్తాయి అని బండి సంజయ్ మాట్లాడడం జరిగింది. రాబోయే రోజులలో కొప్పూర్ పంచముఖ ఆంజనేయ స్వామి దేవస్థానానికి 20 లక్షలు కేంద్ర ప్రభుత్వం నిధులతో అభివృద్ధి చేస్తామని ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి,హుస్నాబాద్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే బొమ్మ శ్రీరాం చక్రవర్తి,హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి, భీమదేవరపల్లి మండల పార్టీ అధ్యక్షులు పైడిపల్లి పృధ్వీరాజ్ గౌడ్,ఎలుకతుర్తి మండల పార్టీ అధ్యక్షుడు కుడుతాడి చిరంజీవి,దొంగల కొమురయ్య. గద్ద సమ్మయ్య,గుండెల్లి సదానందం. శ్రీరాముజు శ్రీనివాస్. అంబిర్ కవిత. అయిత సాయి. మాడుగుల దయాకర్. బైరి సదానందం. గద్ద రాజేందర్. కాలేర్ వికాస్. జ్ఞానేశ్వర్. చంద్రయ్య. మాధం సంపత్.

## ఇంటి పన్నులు మాయం చేసిన కార్యదర్శి

**కార్యదర్శికి సహకారం అందిస్తున్న అధికారులు ఎవరో..?**

**కార్యదర్శి పై ఆరోపణలు చేసిన సర్పంచ్ సూర్య నాయక్**

**డోర్నకల్, జనవరి 28 (నినాదం న్యూస్)**
మానుకోట జిల్లా మరిపెడ మండలంలోని వెంకట్యా తండా గ్రామ పంచాయతీ పాలన గాడి తప్పుతోంది.దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దుకోవాలనే ఆలోచనలో కార్యదర్శి చేతివాటం ప్రదర్శిస్తున్నారు. ప్రజల సొమ్మును కాజేస్తున్నారు.పంచాయతీల సర్వతోముఖాభివృద్ధి కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేస్తున్న నిధులు పక్కదారి పడుతున్నాయి.గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం,ఇంటి పన్ను వసూలు చేసుకొని తన సొంత పనికి గత మూడు సంవత్సరాల నుండి గ్రామపంచాయతీలో లెక్క జమ చేయకుండా వాడుకుంటున్న విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.కార్యదర్శికి వివరణ కోసం గ్రామ సర్పంచ్ ఫోన్ చేయగా, ఫోన్ లిఫ్ట్ చేయడం లేదని, అలాగే దురుసుగా సమాధానం చెబుతూ మరో మూడు రోజులైతే మీ పదవి కాలం అయిపోతుందని తిరిగి సమాధానం చెప్పినట్టు వెంకట్యా తండా గ్రామ సర్పంచ్ సూర్య నాయక్ అన్నారు. ఎంపీడీవో ధన్ సింగ్,ఎంపీఒ పూర్ణచందర్ రెడ్డి కి సమస్యను తెలియజేసిన సదరు కార్యదర్శి పై ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు.గ్రామ పంచాయతీలో ఇంకా అనేక అవినీతి పంచాయతీ కార్యదర్శి చేసినట్టుగా సర్పంచ్ తెలిపారు.

## జర్నలిస్టును పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**పరకాల, జనవరి 28 (నినాదం న్యూస్)**
పరకాల పురపాలక సంఘం 12వ వార్డు పరిధిలో సీనియర్ జర్నలిస్టు నేరెళ్ల పరుశురాం ఇల్లు కరెంటు షార్ట్ సర్క్యూట్తో శనివారం పూర్తిగా దగ్ధం కావడం జరిగింది. సమాచారం తెలుసుకున్న పరకాల మాజీ శాసనసభ్యులు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మొలుగూరి బిక్షపతి ఆదివారం సీనియర్ జర్నలిస్టు పరశురామును వారి స్వగృహం నందు పరామర్శించి ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం బిజెపి యువ మోర్చా జిల్లా నాయకులు పరకాల పురపాలక సంఘం తొమ్మిదో వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి జర్నలిస్ట్ కు ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్పి జయంత్ లాల్ ,పట్టణ అధ్యక్షులు మార్త బిక్షపతి, నాయకులు ఆకుల శ్రీదర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

- భూపాలపల్లి డిఎస్పీ ఏ. రాములు



**కాటారం, జనవరి 28 (నినాదం న్యూస్)**
ఆటో డ్రైవర్లు, ఆటోలను నడిపే సమయంలో తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని భూపాలపల్లి డిఎస్పీ ఏ. రాములు అన్నారు. జిల్లా కేంద్రంలో శనివారం ఎస్పి కిరణ్ ఖరే ఆదేశాలతో రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్ని భూపాలపల్లి ఎస్సై శ్రావణ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేయగా భూపాలపల్లి డిఎస్పీ ఏ. రాములు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అంబేత్కర్ సెంటర్ నుంచి జయశంకర్ విగ్రహం వరకు ఆటోలలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం డిఎస్పీ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా ఆటోలను నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దన్నారు. తమ వెనక కుటుంబ సభ్యులు ఆధారపడి ఉన్నారని గుర్తుపెట్టుకుని ఆటోలు సురక్షితంగా నడుపుకోవాలన్నారు. లైసెన్సులు తప్పకుండా తీసుకోవాలన్నారు. తాగి వాహనాలు నడపవద్దని,. ట్రాఫిక్ నిబంధనల ప్రకారం ఆటోలను నడపాలని, ఆటో రిజిస్ట్రేషన్ నెంబర్ కనబడేలా ఉండాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసమే అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని డిఎస్పీ అన్నారు.

## నేడు కమలాపూర్ మండల సర్వ సభ్య సమావేశం

**కమలాపూర్, జనవరి 28 (నినాదం న్యూస్)**
నేడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల సర్వ సభ్య సమావేశం నిర్వహిస్తున్నామని మండల అభివృద్ధి అధికారి గుండె బాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఉదయం 10.30 గంటలకు మండల పరిషత్ అధ్యక్షురాలు తడక రాణి అధ్యక్షతన సమావేశం ప్రారంభమవుతుందన్నారు. ఈ సమావేశానికి మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచ్ లు,జిల్లా ప్రాదేశిక సభ్యులు, డివిజన్ ,మండల ప్రభుత్వ అధికారులు సకాలంలో హాజరు కావాలని జి బాబు తెలిపారు.

# కంచె లేని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు



**వనపర్తి జిల్లా ప్రతినిధి, జనవరి 27 (నినాదం న్యూస్)**
వనపర్తి జిల్లా కేంద్రంలోని అనేకచోట్ల ఏర్పాటుచేసిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లకు కంచ లేకపోవడంతో ప్రమాద భరితంగా మారాయని ప్రధాన రహదారులు సంచరించే రోడ్డు మధ్యలోనే ట్రాన్స్ఫార్మర్లు ఉండడంతో ప్రజలు వాహనదారులు ఆదమర్చి తప్పితే ప్రమాదాలు జరుగుతాయని పలు కాలనీలో వాసులు వాపోతున్నారు ముఖ్యంగా వనపర్తి రూరల్ పోలీస్ స్టేషన్ ఎదురుగా వెంగళరావు నగర్ కాలనీలో రోడ్డుకు ఆనుకొని ఉన్న ట్రాన్స్ఫార్మర్ రోడ్డు హైట్ పెరగడంతో ట్రాన్స్ఫార్మర్ కు కంచె లేకపోవడం పట్ల ప్రమాదాలు జరిగే సందర్భాలు ఉన్నాయని అలాగే ఫరీద్ రైస్ మిల్ దగ్గర మరో ట్రాన్స్ఫార్మర్ అలాగే పలు కాలనీలో విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ల దగ్గర కంచె ఏర్పాటు చేయాలని కాలనీవాసులు వాపోతున్నారు ఇప్పటికైనా సంబంధిత విద్యుత్ అధికారులు చొరవ తీసుకొని కంచె ఏర్పాటు చేయాలని కాలనీవాసులు వాపోతున్నారు.

## పాలిటెక్నిక్ కళాశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**వనపర్తి జిల్లా ప్రతినిధి, జనవరి 27 (నినాదం న్యూస్)**
వనపర్తి పాలిటెక్నిక్ కళాశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం వేడుకగా జరిగింది. వనపర్తి పాలిటెక్నిక్ కళాశాల ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకు కాలేజీ లో చదివిన విద్యార్థులు కళాశాల ఆవరణలో నిర్వహించిన సమ్మేళనానికి పెద్ద సంఖ్య లో హాజరయ్యారు. కాగా, ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. పాలిటెక్నిక్ కాలేజీ పూర్వ విద్యార్థుల అసోసియేషన్ డైరీ ని ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ కళాశాల లో చదివిన వారు ప్రస్తుతం ఎంతో ఉన్నత స్థానాల్లో ఉన్నారని చెప్పారు. తన స్నేహితుడు దూరిశెట్టి అనుదీప్ తండ్రి దూరిశెట్టి మనోహర్ కు ఈ కళాశాలతో ఎంతో అనుబంధం ఉందని కలెక్టర్ గుర్తు చేసారు.

## రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఏసిపి కిషోర్ కుమార్



**పరకాల, జనవరి 28 (నినాదం న్యూస్)**
శనివారం పరకాల పట్టణ కేంద్రంలోని ఏసిపి కార్యాలయంలో దామెర పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లకు ఏసిపి కిషోర్ కుమార్ కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా వారి ప్రస్తుత పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏసిపి కిషోర్ కుమార్ మాట్లాడుతూ నేర ప్రవృత్తి ను విడిచి పెట్టీ సామాన్య పౌరులుగా ఉండాలన్నారు. నేరాలు, అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పరకాల రూరల్ సీఐ మల్లేష్, ఎస్సై కొంక అశోక్ పాల్గొన్నారు.

## ఎస్సైని సన్మానించిన మంగళపల్లి కాంగ్రెస్ నాయకులు



**భీమదేవరపల్లి, జనవరి 28 (నినాదం న్యూస్)**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని వంగర ఎస్సైకి ఉత్తమ పోలీస్ అధికారి అవార్డు వచ్చిన సందర్భంగా మంగళపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. గణతంత్ర దినోత్సవ వేడుకలలో అనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్, వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం అభినందనీయమన్నారు. అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంగళపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు సయ్యద్ భాష, మాజీ సర్పంచ్‌లు పార్నంది వెంకటయ్య, పెద్దవేన కొమురయ్య, కదిరే బాబు, డప్పు శ్రీనివాస్, కనకం నరేష్ పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లాస్థాయిలో అండర్-15 చెస్ టోర్నమెంట్ ప్రారంభం

- హాజరైన 300 మంది క్రీడాకారులు
- క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ కోల సైదులు ముదిరాజ్



**మిర్యాలగూడ, జనవరి 28 (నినాదం న్యూస్)**
లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ చైతన్య జనసేవా సంఘం దివ్యాంగ క్లబ్ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా అండర్-15, చెస్ టోర్నమెంట్ ఆదివారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ మిల్లర్స్ అసోసియేషన్ బిల్డింగ్ లో క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ కోల సైదులు ముదిరాజ్ ప్రారంభించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా నుండి 15 సంవత్సరాల లోపు బాల బాలికలు సుమారు 300 మంది ఈ పోటీలలో పాల్గొన్నారు. క్రీడాకారులతో వారి తల్లిదండ్రులు సుమారు వందమంది దాకా హాజరయ్యారు. క్రీడాకారులకు ప్రముఖ రైస్ మిల్లర్, లయన్ లీడర్ రంగా శ్రీధర్ భోజన సదుపాయం కల్పించారు. విజేతలకు బహుమతులు లయన్ కటకం రామకృష్ణ సహాయంతో అందజేశారు.ఈ కార్యక్రమానికి క్లబ్ చార్టర్ సెక్రటరీ సింగు రాంబాబు క్లబ్ చాప్టర్ కోశాధికారి జాటోత్ శంకర్ నాయక్, చెస్ జిల్లా ఉపాధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, లయన్ మాసెట్టి శ్రీనివాస్ (డైమండ్) ఇంటర్నేషనల్ చెస్ క్రీడాకారిణి, న్యాయవాది లయన్ మాశెట్టి దివ్యశ్రీ, జోనల్ చైర్ పర్సన్ లయన్ ఏచూరి భాగ్యలక్ష్మి, ఏచూరి మురారి లయన్ దిద్దుకుంట్ల శంకర్ రెడ్డి, లయన్ బంటు లింగయ్య ముదిరాజ్, ఎంఈఓ లయన్ చత్రు నాయక్, లయన్ సింగ్ సైదులు, లయన్ పరమేశ్వర్, లయన్ సింగ్ జానకి, లయన్ సింగ్ శైలజ, లయన్ లక్ష్మీనారాయణ, కలకుంట్ల చేస్ అకాడమీ వరప్రసాద్, సుధాకర్ , మహమూద్, సతీష్, రవి, అకాడమీ బృందం లయన్ మిత్రులు పాల్గొన్నారు.

# ఈ ఏడాదిలోపు ఎల్కతుర్తి సిద్దిపేట హైవే విస్తరణ పనులు పూర్తి

- శరవేగంగా కొనసాగుతున్న 4 లేన్ విస్తరణ పనులు
- బస్వాపూర్, ఆరేపల్లి వద్ద 4 లేన్ పనులు, బ్రిడ్జి పనులను పరిశీలించిన బండి సంజయ్

కరీంనగర్, జనవరి 28 (నినాదం న్యూస్)
ఈ ఏడాది చివరి నాటికి ఎల్కతుర్తి – సిద్దిపేట జాతీయ రహదారి 4 లేన్ విస్తరణ పనులను పూర్తి చేయనున్నట్లు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ తెలిపారు. ఈరోజు సాయంత్రం హుస్నాబాద్ నుండి ఎల్కతుర్తి వెళుతూ మార్గమధ్యలో బస్వాపూర్, ఆరేపల్లి వద్ద కొనసాగుతున్న బ్రిడ్జి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడి ఇంజనీర్లతో పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని, ఏడాదిలోపు పనులను పూర్తి చేసి ప్రజలకు పూర్తి



స్థాయిలో అందుబాటులోకి తెస్తామని తెలిపారు. 1461 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన ఎల్కతుర్తి సిద్దిపేట మెదక్ జాతీయ రహదారి విస్తరణ పనుల నిర్మాణానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ 2022 నవంబర్ లో శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే. అందులో భాగంగా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో మొత్తం 578.85 కోట్లరూపాయల వ్యయంతో 63.641 కిలోమీటర్ల మేరకు పనులు ప్రస్తుతం జరుగుతున్నాయి. అందులో భాగంగా సిద్దిపేట జిల్లా రంగధామంపల్లి బ్రిడ్జి నుండి ఎల్కతుర్తి జంక్షన్ వరకు మిట్టపల్లి, ముంద్రాయి, పల్మాకుల, బద్దిపడగ, బస్వాపురం, సముద్రాల, పందిళ్ల, హుస్నాబాద్, పోతారం(ఎస్), జిల్లెలగడ్డ, ముల్కనూర్, కొత్తపల్లి, ఇందిరానగర్, ఎల్కతుర్తి గ్రామాల మీదుగా రహదారి విస్తరణ పనులు జరుగుతున్నయి. బస్వాపూర్, పందిళ్ల వద్ద మేజర్ బ్రిడ్జిల నిర్మాణంతోపాటు 26 మైనర్ బ్రిడ్జీల పునర్నిర్మాణం పనులు జరుగుతున్నాయి.ఈ రహదారి విస్తరణ పనుల్లో బాగంగా కల్వర్టు నిర్మాణం, జంక్షన్ ఇంప్రూవ్ మెంట్, రీ అలైన్మెంట్లు, స్ట్రక్చర్ పనుల పురోగతిలో ఉన్నాయని ఈ సందర్భంగా బండి సంజయ్ కు వివరించారు. ప్రజలకు ఇబ్బంది కాకుండా రోడ్డు నిర్మాణ పనులు చేపట్టేలా జాగ్రత్తలు తీసుకోవాలని బండి సంజయ్ అధికారులకు సూచించారు. ఈ రహదారిపై ప్రయాణించే ప్రజల కోసం ప్రత్యేకంగా విశ్రాంతి గ్రుహాలు, మరుగుదొడ్లను నిర్మించాలని సూచించారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలి



జమ్మికుంట, జనవరి 28 (నినాదం న్యూస్)
రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఎస్పీ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంకని భాను అన్నారు. ఆదివారం జమ్మికుంట పట్టణంలోని పద్మశాలి భవన్‌లో బిఎస్పి పార్టీ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం అసెంబ్లీ అధ్యక్షులు వాసాల రామస్వామి అద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన విధానం గురించి పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించి నాయకులను కార్యకర్తలను సమాయత్తం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంకని భాను, పార్లమెంట్ ఇంచార్జ్ దాసరి ఉష,రాష్ట్ర కార్యదర్శి దోడ్డే సమ్మయ్య, మహిళ రాష్ట కన్వీనర్ శిరీష,జోనల్ కన్వీనర్ జన్ను స్వరూప, జిల్లా కన్వీనర్ మీడిదొడ్డి స్వప్న హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఎస్పీ పార్టీ అభ్యర్థిని గెలిపించి కరీంనగర్ నుండి పార్లమెంట్ కు పంపాలని అన్నారు.ఎన్నికల యుద్ధంలో ముందుంటామని బహుజన సమాజ్ పార్టీని పార్లమెంట్ కు పంపే విధంగా శక్తి వంచన లేకుండా ఆర్ ఎస్ పి నాయకత్వంలో పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ మంద బాలన్న, జిల్లా అధ్యక్షుడు మేకల రవీందర్, జిల్లా కార్యదర్శులు మారపెల్లి మోగిలయ్య ,ఇంచార్జ్ శ్రీనివాస్ అసెంబ్లీ కమిటీ నాయకులు 5 మండలాల అధ్యక్షులు మండల నాయకులు సెక్టర్ బూత్ గ్రామ నాయకులు యువకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను శుభ్రం చేసిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు



జమ్మికుంట, జనవరి 28 (నినాదం న్యూస్)
జమ్మికుంట పట్టణంలోని చాణక్య డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్ ఎస్ ఎస్ ప్రత్యేక శిబిరంలో ఆదివారం 5వ రోజున మాచనపల్లి గ్రామంలోని పోచమ్మ దేవాలయం పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మాచనపల్లి గ్రామ శివారులోని పోచమ్మ దేవాలయం పరిసర ప్రాంతాలలో ఉన్నటువంటి చెత్తను తొలగించి శుభ్రం చేశారు. అంతేకాకుండా దేవాలయ పరిసరాలలో హరితహారంలో నాటిన మొక్కలకు గుంతలు చేసి రక్షణ వలయాలను ఏర్పాటు చేశారు. దేవాలయంలో ఉన్నటువంటి వాటర్ ట్యాంక్ ను శుభ్రపరిచి క్లోరినేషన్ చేశారు. ఈ కార్యక్రమంలో మాచనపల్లి గ్రామ సర్పంచ్ బొజ్జం కల్పన తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ రాజు రావు, కళాశాల కరస్పాండెంట్ దబ్బెట విజయ-రవీందర్, డైరెక్టర్లు ప్రభాకర్ శ్రీనివాస్,విజేందర్ రెడ్డి,చిరంజీవి శివ కళాశాల ప్రిన్సిపాల్ వంశీకృష్ణ ప్రోగ్రాం ఆఫీసర్లు .సాయికృష్ణ ,సతీష్ అధ్యాపక బృందం ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు రవాణా సంస్థను బలోపేతం చేస్తాం..

- విశ్రాంత ఆర్టీసీ ఉద్యోగులకు పెన్షన్ కల్పించడం ప్రభుత్వ బాధ్యత
- రేషన్ కార్డుల జారీ చేసేలా సీఎం దృష్టికి తీసుకెళ్తా
- పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

జగిత్యాల, జనవరి 28 (నినాదం న్యూస్)
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతోనే మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించడంతో ఆర్టీసీ బస్సులకు డిమాండ్ పెరిగిందని, ఇంకా ఆర్టీసీని బలోపేతం చేస్తామని మాజీమంత్రి,సీనియర్ కాంగ్రెస్ నేత, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నిఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులకు వర్తింపజేసేలా కృషి చేస్తానని పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎల్జీ గార్డెన్ లో ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సమావేశంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈసందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులు కూడా రేషన్ కార్డు పొందటానికి అర్హులేనని చెప్పారు. రేషన్ కార్డ్ ద్వారా పొందే ప్రభుత్వ సౌకర్యాలు విశ్రాంత ఉద్యోగులకు సైతం కల్పిస్తామన్నారు.విశ్రాంతఉద్యోగులకు విద్య, వైద్య సేవలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి బస్సులను పెంచేందుకు కృషి చేస్తానని జీవన్ రెడ్డి తెలిపారు.విశ్రాంత ఉద్యోగులకు పెన్షన్ పొందేలా సీఎం దృష్టికి తీసుకెళ్తానని, అలాగే రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా విశ్రాంత ఉద్యోగులకు ఉచిత వైద్య సేవలు కల్పించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల



ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ అర్ టి సి కార్మికులతో, ఉద్యోగులతో చాలా అనుబంధం ఉందని తెలిపారు. వారి సాధక బాధకాలు నాకు తెలుసన్నారు. అర్ టి సి ఉద్యోగుల పక్షాన గత తెలంగాణ సర్కార్ నిలిచిందని తెలిపారు. డిపో దగ్గర రోడ్డు కోసం నిధులు మంజూరు అయ్యాయని, మిగిలిన పని కొంత ఉందని, అర్ టి సి కార్మికుల కోసం అనేక సేవా కార్యక్రమాలలో పాల్గొనడం జరిగింది అని గుర్తు చేశారు. అర్ టి సి ఉద్యోగులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని సంజయ్ పేర్కొన్నారు. అర్ టి సి విశ్రాంత ఉద్యోగుల సమస్యలు మంత్రి ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జగిత్యాల జిల్లాకు మెడికల్ కాలేజీ మంజూరు చేయటం వల్ల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి గా ఏర్పాటు జరిగిందన్నారు. మధ్యతరగతి ప్రజలకు,విశ్రాంత ఉద్యోగులకు మెడికల్ కాలేజీ ,సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ఎంతగానో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే అన్నారు.

## ఆదర్శ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



జమ్మికుంట, జనవరి 28(నినాదం న్యూస్)
జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆదివారం 2003-2006 వ సంవత్సర డిగ్రీ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షులుగా అసిస్టెంట్ ప్రొఫెసర్ రవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ సాంబశివరావు, శ్రవణ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జమ్మికుంట డిగ్రీ కళాశాల ఆ ఆరోజుల్లోనే విద్యార్థులందరికీ మేదో కేంద్రంగా నిలిచిందని వారు కొనియాడారు. ఈ కళాశాల నుండి అనేకమంది విద్యావంతులు మేధావులు తయారుచేసిన ఘనత ఈ కళాశాలదని వారు గుర్తు చేశారు. ఆనాటి తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన ఘనత ఈ కళాశాలకు చెందిన విద్యార్థులు అని వారు గుర్తు చేశారు. పూర్వ విద్యార్థులు ఎప్పుడు కలిసిమెలిసి ఉండాలని కష్టసుఖాలలో పాలుపంచుకోవాలని వారు సూచించారు. ఎంత ఎత్తు ఎదిగినప్పటికీ కూడా ఆనాటి మిత్రులను మర్చిపోవద్దని వారు సూచించారు. సమాజ మంచి చెడులు నిర్ణయించేది తరగతి గది అని వారు పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కళాశాల చరిత్ర గొప్పదని వారు కొనియాడారు. దేశాన్ని మార్చేది మన విద్యార్థులేనని కొనియాడారు. విద్యార్థి దశ అనేది జీవితంలో చాలా గొప్ప సందర్భమని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కళాశాలలో చదివిన విద్యార్థులు వివిధ రంగాలలో సిరపడ్డారని వారు గుర్తు చేసుకున్నారు. ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్, సంతోష్,తాజుద్దీన్, శివకృష్ణ, రమేష్ ప్రభాకర్, శ్రీనివాస్ లక్ష్మణ్, నాగరాజ్, రజిత సంపూర్ణ ,సునీత ,విజయ గీతారెడ్డి ,ఇతర అధ్యాపకులు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బీజిగిరి దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ నేతలు



జమ్మికుంట, జనవరి 28 (నినాదం న్యూస్)
ఇటీవల బీజేపీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన వీణవంక మండలం లస్మక్కపల్లి గ్రామానికి చెందిన మద్దుల ప్రశాంత్ పటేల్ బిజిగిరి దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలోకి నన్ను సగర్వంగా ఆహ్వానించిన కొమ్మిడి రాకేష్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అలాగే హుజురాబాద్ భవిష్యత్తు ఆశాకిరణంగా ప్రణవ్ బాబు ఉన్నారని ఆయన నాయకత్వంలో పనిచేసేందుకు చాలామంది యువత ముందుకు వస్తున్నారని రాబోయే రోజుల్లో హుజురాబాద్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసే బాధ్యత ప్రణవ్ బాబు తీసుకుంటారని వారు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలు ఒక్కొక్కటిగా అన్ని అమలు చేస్తారని హుజురాబాద్ లో ఆరు గ్యారంటీలు అమలు చేసే బాధ్యత ప్రణవ్ తీసుకున్నారని దానికి యువతగా మా వంతు సహకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమములో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## నేడు నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశం

- పూర్తి స్థాయి హంగులతో అసెంబ్లీ తరహాలో సిద్దమైన సమావేశ మందిరం.
- చక్కటి సీటింగ్ అరేంజ్ మెంట్, ఇండివిజల్ మైక్ సిస్టమ్ ఏర్పాటు
- నగర మేయర్ యాదగిరి సునీల్ రావు అధ్యక్షతన జరగనున్న సమావేశం

కరీంనగర్, జనవరి 28 (నినాదం న్యూస్)
నగర మేయర్ యాదగిరి సునీల్ రావు అధ్యక్షతన సోమవారం జరిగే,సర్వ సభ్య సమావేశానికి నగరపాలక సంస్థ సమావేశ మందిరం అన్ని హంగులతో ముస్తాబైంది. కరీంనగర్ నగరపాలక సంస్థలో 3వ అంతస్థులో అసెంబ్లీ తరహాలో నూతన సమావేశ మందిరం నిర్మించారు. ఈ సమావేశ మందిరాన్ని గతంలోనే అప్పటి పురపాలక శాఖ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే కల్వకుంట్ల తారకరామారావు ప్రారంభోత్సవం చేశారు. అప్పటికే సరికొత్త హంగులతో రూపు దిద్దుకున్న సమావేశ మందిరాన్ని ప్రస్తుతం పూర్తి స్థాయిలో అన్ని రకాల వసతి సౌకర్యాలతో తీర్చిదిద్దారు. ఈ సమావేశ మందిరంలో అసెంబ్లీ తరహాలో పాలకవర్గ సభ్యులు ఆసీనులైయ్యేందుకు చక్కటి సీటింగ్ సిస్టమ్ లైటింగ్ సిస్టమ్, ఇండివిజల్ మైక్ సిస్టమ్ అంతే కాకుండా మేయర్ అధ్యక్షత వహించే పెద్ద పోడియం ఏర్పాటు చేయడం జరిగింది. అంతే కాకుండా అధికారులకు ప్రత్యేకంగా సీటింగ్ సిస్టమ్ మేయర్, కమీషనర్ లకు ప్రత్యేకంగా రెస్టు రూం తో పాటు స్త్రీ, పురుషులకు వేరు వేరుగా ప్రత్యేక మరుగు దొడ్లు ఇలా అన్ని రకాల వసతులు, సౌకర్యాలతో నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశ మందిరం రూపు దిద్దుకుంది. నగరపాలక సంస్థ ఈ సమావేశ మందిరంలో 60 మంది పాలకవర్గ సభ్యులు కో ఆప్షన్ సభ్యులు, పలు విభాగాల ఉన్నతాధికారులతో సోమవారం ఉదయం 10 గం మేయర్ యాదగిరి సునీల్ రావు అధ్యక్షతన సర్వ సభ్య సమావేశం జరగనుంది.

## ఉత్తమ ఉద్యోగులను సన్మానించిన వాకర్ అసోసియేషన్ సభ్యులు

కరీంనగర్, జనవరి 28 (నినాదం న్యూస్)
ఆదివారం రోజున స్థానిక అంబెడ్కర్ స్టేడియంలో ఉత్తమ ఉద్యోగులను సన్మానించిన వాకర్ అసోసియేషన్ సభ్యులు, ఈ నెల 26న ఘనతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కాలెక్టర్ పమేలా సత్పాతి చెతుల మీదుగా ఉత్తమ ఉద్యోగులుగా ప్రశంష పత్రం అందుకున్న వాకర్ సభ్యులు అయిన ఎద్యుకేషన్ డిపార్ట్మెంట్ కి చెందిన రాజేందర్ రావు, పోలీస్ డిపార్ట్మెంట్ కి చెందిన కిషోర్ కుమార్ ని అంబెడ్కర్ వాకర్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. పలువురు పెద్దలు ఇరువురిని అభినందించారు.



ఈ కార్యక్రమం లో అసోసియేషన్ ప్రెసిడెంట్ గుండా శ్రీనివాస్, సూర శ్రీనివాస్ యాదవ్, ఎడ్ల మధు, చెంద్రం, పి కిషన్ రావు, గుడిపాటి రమణ రెడ్డి, కేంసారపు తిరుపతి, దాసరి అశోక్, పోలీస్ సత్తన్న, సుమన్,పార్థసారథి దితరులు పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

- జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్
- మత్తు మత్తు షార్ట్ ఫిల్మ్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

జగిత్యాల, జనవరి 28 (నినాదం న్యూస్)



యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తెలిపారు. జగిత్యాల పట్టణానికి చెందిన ప్రదీప్ డైరెక్షన్లో యువకులు మత్తు పదార్థాలు తీసుకోవడం బానిస కావడం అనే కోణంలో మత్తు పదార్థాల పై అవగాహనగా రూపొందించిన మత్తు షార్ట్ ఫిలింను యూట్యూబ్ ద్వారా ఆదివారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఆవిష్కరించారు. నేటి సమాజంలో యువత మత్తు పదార్థాలకు బానిస అవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గంజాయి సేవించడం, విలాసాలకు అలవాటు పడి గంజాయి సప్లయ్ చేస్తూ పోలీసులకు దొరికి జీవితాన్ని చీకటి మయం చేసుకుంటున్నారని అన్నారు. పిల్లల తల్లిదండ్రులు యువత చదువు మాత్రమే కాకుండా వారి ప్రవర్తన, అలవాట్లపై కూడా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. మత్తు అనే షార్ట్ ఫిల్మ్ తీసిన యువత నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. యువకులను మత్తు నుండి కాపాడాలని తీసిన ఫిల్మ్ అభినందనీయం అని యువకులను ఎమ్మెల్యే అభినందించారు. మద్యం, ధూమపానం,గంజాయి సేవించడం వల్ల నేడు రోడ్డు ప్రమాదాలు జరిగి మరణించిన వారిలో యువత అత్యదికంగా ఉన్నారని విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ మైనార్టీ అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్,పట్టణ నూర్ బాషా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్,పట్టణ పార్టీ ఉప అధ్యక్షులు ధుమాల రాజ కుమార్, నాయకులు ఆడేపు సత్యం, పెండెం గంగాధర్, నటులు చైతన్య, ప్రభాస్, క్రాంతి, అసిఫ్ పాల్గొన్నారు.

## ముగిసిన జేపీఎల్ (జమ్మికుంట ప్రీమియర్ లీగ్) టోర్నమెంట్

జమ్మికుంట, జనవరి 28 (నినాదం న్యూస్)
జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో గత పది రోజులుగా కొనసాగుతున్న హుజురాబాద్ డివిజన్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం నాటితో ముగిసింది. జమ్మికుంట, హుజురాబాద్, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్ మండలాల నుండి మొత్తంగా 36 క్రికెట్ జట్లు పాల్గొన్నాయి. ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్లో హుజురాబాద్ (లవన్ ఎలెవన్) జట్టు, చెల్పూర్ జట్లు పోటీ పడగా, హుజురాబాద్ జట్టు 12 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 87 పరుగులు చేసింది. తిరిగి చెల్పూర్ జట్టు నిర్ణీత 12 ఓవర్లలో 88 పరుగుల లక్ష్యానికి 6 వికెట్లు కోల్పోయి 73 పరుగులు





చేసింది. దీంతో హుజురాబాద్ జట్టు చెల్పూర్ జట్టుపై 14 పరుగుల తేడాతో విజయం సాధించింది. మ్యాన్ ఆఫ్ ద సిరీస్ అచ్యుత్ రెడ్డి (టేకుర్తి), ఫైనల్ మ్యాచ్ మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ దేవరాజు (హుజురాబాద్) లు కైవసం చేసుకున్నారు. కాగా విజేతలకు జయ బోర్వెల్ యజమాని తూర్పాటి లింగయ్య చేతుల మీదుగా పథకాలతో పాటు మొదటి విజేత జట్టుకు రూ.20 వేల నగదు, రెండో జట్టు విజేతకు రూ.10వేల నగదును అందజేశారు. ఈ సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజర్ బత్తుల రమేష్, బహుమతుల దాత తూర్పాటి లింగయ్య లు మాట్లాడారు. పది రోజులుగా కొనసాగుతున్న క్రికెట్ పోటీలకు సహకరించిన క్రీడాకారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాంను సన్మానించిన జమ్మికుంట విద్యార్థి నాయకులు

- తెలంగాణ ఉద్యమాకారులను అక్కున చేర్చుకున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ
- తెలంగాణ ఉద్యమ విద్యార్థి నాయకుడు అన్నం ప్రవీణ్...

జమ్మికుంట, జనవరి 28 (నినాదం న్యూస్)
తెలంగాణ ఉద్యమ రథసారధి ప్రొఫెసర్ ఎమ్మెల్సీ కోదండరాం నూతనంగా ఎమ్మెల్సీ గా నియామకం అయిన సంధర్భంగా తెలంగాణ ఉద్యమాకారులు అన్నం ప్రవీణ్ బృందం అధ్వర్యంలో ఆత్మీయ సన్మానంతో సత్కరించారు. తెలంగాణ ఉద్యమ విద్యార్థి నాయకుకులు అన్నం ప్రవీణ్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించింది ఉద్యమాకారులేనని, వారి పాత్ర మరువలేనిదని అన్నారు. తెలంగాణ ఉద్యమ ఘట్టంలో అన్నీ పార్టీలను ఏకం చేసి జాక్ ఏర్పాటుతో యావత్తు తెలంగాణ సమాజాన్ని ఏకతాటి పైకీ తెచ్చి తెలంగాణ వాదనను కేంద్ర ప్రభుత్వానికి తెలుపడంలో కీలక గొంతుగా నిలబడ్డ ఉద్యమ స్ఫూర్తి



ప్రొఫెసర్ కోదండరాం కీ ఎమ్మెల్సీ గా అవకాశం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులకు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ఉద్యమాకారులందరికీ దక్కిన గౌరవంగా భావిస్తున్నామని ఆయన తెలిపారు.తెలంగాణ అమరవీరుల, ఉద్యమాకారుల, త్యాగాల పునాదుల మీద ఏర్పడ్డ అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం, బిఆర్ఎస్ పార్టీ, అమరవీరుల కుటుంబాలను, ఉద్యమాకారులను అత్యంత దారుణంగా నిర్లక్ష్యం చేసిందని, నియంత పాలన కొనసాగించిందని, కానీ ఇప్పుడు ప్రజా తీర్పుతో ఏర్పడ్డ ప్రజా ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఉద్యమాకారుల పక్షపాతిగా తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఇచ్చి గొప్పగా గౌరవించిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నం ప్రవీణ్ తెలిపారు.తెలంగాణకు రక్షణ కవచంగా ఉండే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అనీ, తెలంగాణ ఉద్యమాకారులంతా కాంగ్రెస్ పార్టీకీ అండగా నిలబడాలని అన్నం ప్రవీణ్ కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమాకారులు అన్నం ప్రవీణ్, విద్యార్థి నాయకులు కారింగుల రాజేందర్, బుడిగే శ్రీకాంత్, యేబూషి అజయ్, ఇటుకాల గణేష్, బిజిగిరి శ్రీకాంత్, కార్తీక్, సాయి, ప్రశాంత్, దీపక్, బాను, దిలీప్, సన్ని తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలు ఈ 8 పండ్లను
# ఎందుకు తినకూడదు?



గర్భధారణ సమయంలో సమతుల్య ఆహారం తీసుకోవడం తల్లి, పెరుగుతున్న బిడ్డ ఆరోగ్యానికి చాలా ముఖ్యం. చాలా పండ్లు సురక్షితమైనవే అయినప్పటికీ, గర్భిణీ స్త్రీలు మితంగా తినవలసిన కొన్ని పండ్లు ఇక్కడ ఉన్నాయి.పుచ్చకాయ: గర్భధారణ సమయంలో పుచ్చకాయ సాధారణంగా సురక్షితం. ఇది హైడ్రేషన్, పోషకాలతో నిండిన పండు. పుచ్చకాయలో నీటిశాతం ఎక్కువగా ఉండటం వల్ల ఎక్కువ మోతాదులో తీసుకోవడం వల్ల మూత్ర విసర్జన అవసరం ఎక్కువగా ఉంటుంది.

బొప్పాయి: బాగా పండిన బొప్పాయి గర్భిణీ స్త్రీలకు సురక్షితమైనదిగా పరిగణించబడుతుంది. అయితే పాక్షికంగా పండిన బొప్పాయిలో రబ్బరు పాలు ఉంటుంది. ఇది సంకోచాలను ప్రేరేపిస్తుంది. దీని కారణంగా గడువు తేదీకి ముందే ప్రసవించే ప్రమాదం ఉంది. కొందరికి అబార్షన్ కూడా అయ్యే అవకాశం ఉంది.

**పైనాపిల్:** పైనాపిల్‌లో బ్రోమెలైన్ అనే ఎంజైమ్ ఉంటుంది. ఇది గర్భాశయాన్ని చాలా వరకు మృదువుగా చేస్తుంది. సంకోచాలకు కారణమవుతుంది.

**మామిడి:** పండిన మామిడిని గర్భధారణ సమయంలో తినడం సురక్షితం. ఇది అవసరమైన విటమిన్లను అందిస్తుంది. పండని మామిడి పండ్లను ఎక్కువగా తినకూడదు. పండని మామిడిలో గర్భాశయ సంకోచాలకు కారణమయ్యే సమ్మేళనాలు ఉంటాయి.

జాక్‌ఫ్రూట్: జాక్‌ఫ్రూట్ ఒక సాధారణ ఉష్ణమండల పండు. ఈ పండు మితంగా తీసుకోవడం సురక్షితం అయినప్పటికీ, కొంతమంది గర్భిణీ స్త్రీలు ఇందులో అధిక ఫైబర్ కంటెంట్ కారణంగా జీర్ణ సమస్యలను ఎదుర్కొంటా

**పాషన్ ఫ్రూట్:** పాషన్ ఫ్రూట్‌లో విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నప్పటికీ, ఇది చాలా ఆమ్లంగా ఉంటుంది. గర్భధారణ సమయంలో ఆమ్ల పండ్లు గుండెల్లో మంట లేదా గ్యాస్ట్రిక్ అసౌకర్యానికి కారణమవుతాయని కొందరు మహిళలు కనుగొనవచ్చు. ఈ సందర్భంలో ప్యాషన్ ఫ్రూట్ ను మితంగా తీసుకోవడం మంచిది.

**అవకాడో:** అవోకాడో ఒక పోషకమైన పండు. అలాగే ఆరోగ్యకరమైన కొవ్వుల మంచి మూలం. ఇందులో క్యాలరీలు అధికంగా ఉంటాయి. అందుకే కేలరీలు ఎక్కువగా తీసుకోవడం మంచిది కాదని సూచిస్తున్నారు వైద్య నిపుణులు.


ద్రాక్షపండు: ద్రాక్షపండు కొన్నిసార్లు గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య సమస్యలను కలిగిస్తుంది. మితిమీరిన పురుగుమందుల వాడకం వల్ల ద్రాక్షను అధికంగా తీసుకోవడం మంచిది కాదు. అలాగే, ద్రాక్షను తినాలంటే ఉప్పు నీటిలో బాగా కడగడం చాలా అవసరం.

## కాల్షియం అంటే చేపలేకాదు...
# ఈ కూరగాయల్లో కూడా




శరీరానికి మేలు చేసే వాటిలో కాల్షియం ప్రధానమైందని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఎముకలు మొదలు దంతాల వరకు అన్నింటికీ కాల్షియం ఉండాల్సిందే. కాల్షియం లోపం ఉంటే ఎన్నో రకాల అనారోగ్య సమస్యలు వెంటాడుతాయి.అయితే కాల్షియం అనగానే మనకు చాలా వరకు పాలు లేదా చేపలు గుర్తుకొస్తాయి. కానీ కొందరు పాలు, చేపలు తీసుకోవడంపై ఆసక్తి ఉండదు. మరి అలాంటి వారి పరిస్థితి ఏంటి.? కేవలం పాలు, చేపలు మాత్రమే కాకుండా కొన్ని రకాల ఆహార పదార్థాలు ద్వారా కూడా పుష్కలంగా కాల్షియం లభిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇంతకీ కాల్షియం లభించే ఆ ఆహార పదార్థాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం..లి బ్రోకలీ కాల్షియంకు పెట్టింది పేరు. వీటిలో చేపల ద్వారా లభించే పోషకాలు ఉంటాయి. బ్రోకలీలో ప్రోటీన్ కూడా ఉంటుంది. ఒక కప్పుడు వండి బ్రోకలీ కూరలో 45 %ఎస్త్ర% కాల్షియం, కేలరీలు 35, కొవ్వు 0.4 గ్రా, కార్బోహైడ్రేట్ 7.2 గ్రా, ప్రోటీన్ 2.4 గ్రా ఉంటాయి.లి వైట్ బీన్స్‌లో కూడా కాల్షియం సమృద్ధిగా లభిస్తుంది. ఇందులో అధిక మొత్తంలో ప్రోటీన్లు, ఫైబర్ వంటి అవసరమైన ఖనిజాలు ఉంటాయి. ఎముకలకు కాల్షియం అధికంగా ఉండే అనేక ఆహారాలలో వైట్ బీన్స్ ఒకటి. వీటిని నిత్యం తీసుకోవడం వల్ల బోలు ఎముకల వ్యాధి ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చు. 100 గ్రాముల తెల్ల బీన్స్‌లో కాల్షియం 90.2 గ్రాములు, కేలరీలు 139, కొవ్వు 0.4 గ్రాములు, కార్బోహైడ్రేట్లు 25.2 గ్రాములు, ప్రోటీన్ 9.5 గ్రాములు ఉంటాయి. సోయా నుంచి తయారు చేసే టోఫులో కూడా కాల్షియం పుష్కలంగా ఉంటుందుఇ. చేపలో కంటే ఎక్కువ కాల్షియం కంటెంట్ ఇందులో ఉండడం విశేషం. ఇది బలమైన ఎముకలకు కాల్షియం, మెగ్నీషియం రెండింటినీ అందిస్తాయి. వీటిలో తక్కువ క్యాలరీలు, ఎక్కువ ప్రోటీన్లు ఉండడం వల్ల ఆరోగ్యానికి మేలు జరుగుతుంది. 100 గ్రాముల టోఫులో కాల్షియం 282.7 %ఎస్త్ర%, కేలరీలు 83, కొవ్వు 5.3 గ్రాములు, కార్బోహైడ్రేట్లు 1.2 గ్రాములు, ప్రోటీన్ 10 గ్రాములు ఉంటాయి. ఇక చియా గింజలు కూడా కాల్షియంకు పెట్టింది పేరు. ఇవి అనేక విధాలుగా ఆరోగ్యానికి మేలు చేస్తాయి. కేవలం కాల్షియం మాత్రమే కాకుండా వీటిలో.. ఒమేగా -3 కొవ్వు ఆమ్లాలు, ప్రోటీన్లు ఉంటాయి. 100 గ్రాముల చియా విత్తనాల్లో కాల్షియం 63 మి.గ్రా, కేలరీలు 83, కొవ్వు 30.7 గ్రాములు, కార్బోహైడ్రేట్ 42.1 గ్రాములు, ప్రోటీన్ 16.5 గ్రాములు ఉంటాయి. బెండకాయలో కూడా కాల్షియం లభిస్తుంది. ఇందులోని కాల్షియం, మెగ్నీషియం బలమైన ఎముకలకు దోహదపడుతుంది. బెండకాయతో గుండె ఆరోగ్యానికి కూడా మేలు జరుగుతుంది. 100 గ్రాముల బెండకాయలో 80 గ్రాముల కాల్షియం, 62 %ఎస్త్ర% కేలరీలు, 18 గ్రాముల కొవ్వు, 0.2 గ్రాముల కార్బోహైడ్రేట్, 6.2 గ్రాముల ప్రోటీన్, 1.5 గ్రాముల ప్రోటీన్ ఉంటాయి.

## మీ శరీరంలో ఎర్ర రక్త కణాలను
# పెంచడానికి ఈ ఆహారాలను తినండి



ఎర్ర రక్త కణాలు రక్త కణాలలో అత్యంత సాధారణ రకాలు. ఎర్ర రక్త కణాలను పెంచడానికి సప్లిమెంట్లు లేదా మందులు తీసుకోవడం కంటే ఆహారం ద్వారా పెంచుకోవచ్చు.రక్త ప్రసరణ ద్వారా శరీర కణజాలాలకు ఆక్సిజన్‌ను అందించడానికి ఇది ప్రధాన సాధనం. ఎర్ర రక్త కణాలను పెంచడానికి ఈ ఆహారాలను తినండి.గ్రీన్ కాలే: బచ్చలికూర, కాలే, స్విస్ చార్డ్, ఇతర ఆకు కూరల్లో ఐరన్, ఫోలేట్ పుష్కలంగా ఉంటాయి. ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి ఇది చాలా అవసరం.మాంసం: అవయవ మాంసాలలో ముఖంగా కాలేయం, ఐరన్, విటమిన్ 12, ఎర్ర రక్త కణాల నిర్మాణానికి ముఖ్యమైన ఇతర పోషకాలు ఎక్కువగా ఉంటాయి.బీన్స్, కాయధాన్యాలు: చిక్కుళ్ళు, బీన్స్ (ఉదా. చిక్పీస్, బ్లాక్ బీన్స్) ఐరన్, ప్రోటీన్, ఫోలేట్ మంచి మూలాలు.గింజలు, విత్తనాలు: బాదం, పొద్దుతిరుగుడు గింజలు, గుమ్మడి గింజలు, ఐరన్, విటమిన్ ఇ, కాపర్‌లను అందిస్తాయి.ఇవన్నీ ఆరోగ్యకరమైన రక్తానికి దోహదం చేస్తాయి.

**చేప:** సాల్మన్, ట్యూనా, మాకేరెల్ వంటి కొవ్వు చేపలలో విటమిన్ బి12, ఐరన్ పుష్కలంగా ఉంటాయి. ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి ఇది ముఖ్యమైనది.

**తృణధాన్యాలు:** బ్రౌన్ రైస్, క్వినోవా, గోధుమ వంటి ఆహారాలు ఎర్ర రక్త కణాల నిర్మాణానికి అవసరమైన ఐరన్, జింక్, బి-విటమిన్‌ల వంటి పోషకాలను అందిస్తాయి.

**ఆమ్ల ఫలాలు:** విటమిన్ సి నారింజ, ద్రాక్షపండ్లు, నిమ్మకాయలు, బ్లూబెర్రీలలో పుష్కలంగా ఉంటుంది. ఇది మొక్కల ఆధారిత ఆహారాల నుండి హీమ్ కాని ఐరన్ శోషణను పెంచుతుంది.

**బీట్‌రూట్:** బీట్‌రూట్‌లలో ఐరన్, ఫోలేట్ అధికంగా ఉంటాయి. అవి సహజ నైట్రేట్లను కలిగి ఉంటాయి. ఇది రక్త ప్రసరణను మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

**చికెన్:** కోడి మాంసం లీన్ ప్రోటీన్, ఐరన్, బి-విటమిన్‌లకు మంచి మూలం. మొత్తం రక్త ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది.

## పాదాల నుంచి ఈ రకమైన వాసన వస్తుందా.? వెంటనే అలర్ట్ అవ్వండి

ఆహారపు అలవాట్లలో మార్పులు, గాడితప్పిన జీవనశైలి కారణంగా ఇటీవల వ్యాధుల బారిన పడుతోన్న వారి సంఖ్య పెరుగుతోంది. చిన్న వయసులోనే దీర్ఘకాలిక సమస్యల బారిన పడుతోన్న వారి సంఖ్య రోజురోజుకీ పెరుగుతోంది.అయితే ఎలాంటి వ్యాధి శరీరంలో ప్రవేశించిన దానిని తెలపడానికి ముందుగానే శరీరం మనకు కొన్ని లక్షణాల ద్వారా సూచిస్తుంది. శరీరంలో కనిపించే కొన్ని లక్షణాల ద్వారా వ్యాధిని ముందుగానే గుర్తించవచ్చు.ముఖ్యంగా డయాబెటిస్, కిడ్నీకి సంబంధించిన వ్యాధులను కొన్ని లక్షణాల ద్వారా ముందుగానే గుర్తించవచ్చని నిపుణులు చెబుతున్నారు. పాదాల నుంచి వచ్చే వాసన ఆధారంగా శరీరంలో ఉన్న వ్యాధుల గురించి అంచనా వేయొచ్చని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా పాదాల నుంచి వెనిగర్‌ను పోలిన స్మెల్ వస్తే వెంటనే అలర్ట్ కావాలని అది మధుమేహం లేదా కిడ్నీ సంబంధిత సమస్యలకు కారణమని భావించాలని సూచిస్తున్నారు.ఆరోగ్య నిపుణులు అభిప్రాయం ప్రకారం.. పాదాలకు విపరీతమైన చెమట పట్టడం, పాదాల నుంచి వెనిగర్ లాంటి వాసన తరచుగా వెలువడడానికి లైట్ తీసుకోవద్దని చెబుతున్నారు. ఏ మాత్రం నిర్లక్ష్యం చేసిన ప్రమాదకరమని చెబుతున్నారు. సాధారణంగా టీనేజర్లలో హార్మోన్ల మార్పుల కారణంగా విపరీతంగా చెమటలు పడుతాయి. మధుమేహం లేదా ఫంగల్ ఇన్ఫెక్షన్ వంటి సమస్యల బారిన పడిన వారి చెమట కూడా వెనిగర్ లాగా వాసన వస్తుందని నిపుణులు చెబుతున్నారు.అలాగే డయాబెటిస్ లేదా థైరాయిడ్ ఉన్న వారిలో కూడా తక్కువ వ్యవధిలో విపరీతంగా ఎక్కువ చెమటలు వస్తాయని చెబుతున్నారు. హైపర్‌హైడ్రోసిస్‌తో బాధపడుతున్న వ్యక్తుల్లో కూడా చెమటలు పడతాయని చెబుతున్నారు. పాదాల నుంచి వచ్చే దుర్వాసనను తగ్గించుకోవాలంటే తీసుకునే ఆహారంలో మార్పులు చేసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా ఆహారంలో వీలైనంత వరకు ఎక్కువగా విటమిన్లు ఉండేలా చూసుకోవాలని చెబుతున్నారు. పాదాల శుభ్రత విషయం లో జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు. ప్రతిరోజూ కనీసం రెండు సార్లు పాదాలను శుభ్రంగా నీటితో కడుక్కోవాలంటున్నారు.

# మార్కెట్

## ఎలాన్ మస్క్‌ను వెనక్కి నెట్టిన బెర్నార్డ్ ఆర్నాల్ట్.. ప్రపంచంలోనే అత్యధిక ధనవంతుడు



ఎలోన్ మస్క్ చాలా కాలంగా ప్రపంచంలోనే అత్యంత సంపన్నుడిగా రికార్డు సృష్టించాడు. ఇప్పుడు అతని స్థానాన్ని ఫ్రెంచ్ వ్యాపారవేత్త బెర్నార్డ్ ఆర్నాల్ట్ భర్తీ చేశారు.ఫోర్బ్స్ జాబితా ప్రకారం, ఎలోన్ మస్క్ ఇప్పుడు ప్రపంచంలోనే నంబర్ వన్ ధనవంతుడు కాదు. ఇప్పుడు రెండో స్థానానికి పడిపోయారు. ఆర్నాల్ట్ మొదటి స్థానంలో ఉన్నారు. ఒకవైపు ఎలాన్ మస్క్ స్టాక్ గణనీయంగా పడిపోయింది. మరోవైపు, బెర్నార్డ్ ఆర్నాల్ట్ వాటా మూలధనం సమానంగా ఎక్కువగా ఉంది.బెర్నార్డ్ ఆర్నాల్డ్, అతని కుటుంబం మొత్తం ఆస్తులు 207.8 బిలియన్ డాలర్లు. ఎలాన్ మస్క్ నికర విలువ 204.5 బిలియన్ డాలర్లు. బెర్నార్డ్ ఆర్నాల్డ్, ఎలోన్ మస్క్ మధ్య సంపద రేసు చాలా ఆసక్తికరంగా ఉంది. మస్క్ ఇటీవలి సంవత్సరాలలో చాలా వరకు నంబర్ వన్ స్థానాన్ని కొనసాగించారు. అయితే, ఆర్నాల్ట్ కొన్ని సార్లు ముందుకు వచ్చారు. డిసెంబర్ 2022, జూన్ 2023లో, బెర్నార్డ్ ఆర్నాల్డ్ నంబర్ వన్ స్థానానికి చేరుకున్నాడు.ఫ్రెంచ్ వ్యాపారవేత్త బెర్నార్డ్ ఆర్నాల్ట్ లగ్జరీ వస్తువుల కంపెనీ .అతని కంపెనీ చాలా ఖరీదైన, అధిక నాణ్యత గల లూయిస్ విట్టన్‌తో సహా వివిధ బ్రాండ్‌ల క్రింద అనేక లగ్జరీ వస్తువులను తయారు చేస్తుంది. అలాగే విక్రయిస్తుంది.ఎలోన్ మస్క్ ఇటీవలే ఆర్నాల్డ్ బెర్నార్డ్ యాజమాన్యంలోని విలాసవంతమైన హోటల్ అయిన చెవల్ బ్లాంక్‌లో హోస్ట్ చేయబడింది. ఇది ప్రపంచంలోని ఇద్దరు అత్యంత ధనవంతుల విందు సమావేశం. ఎలోన్ మస్క్ తన తల్లితో కలిసి పారిస్‌లోని ఈ హోటల్‌కి వెళ్లాడు. బెర్నార్డ్ ఆర్నాల్ట్ తన ఇద్దరు పిల్లలను తీసుకున్నాడు. 74 ఏళ్ల ఆర్నాల్డ్ తన కంటే 23 ఏళ్లు చిన్నవాడైన ఎలోన్ మస్క్‌ను ప్రత్యేక వ్యాపారవేత్తగా అభివర్ణిం చాడు.

## మీ పీఎఫ్ యూఏఎన్ నంబర్ మర్చిపోయారా?

ఉద్యోగుల భవిష్యత్ జీవిత భద్రత కోసం ప్రభుత్వం ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ పథకాన్ని అమలు చేస్తోంది . కంపెనీలు ఉద్యోగుల పేరిట వారి ఈపీఎఫ్‌వో ఖాతాలో డబ్బు జమ చేస్తుంటుంది.ఒక ఉద్యోగి పదవీ విరమణ చేసినప్పుడు వారికి ఏకమొత్తం లభిస్తుంది. ఉద్యోగి ఉద్యోగం మారినప్పుడు కొత్త పీఎఫ్ ఖాతా సృష్టించబడుతుంది. అయితే ప్రభుత్వం ఇటీవలి సంవత్సరాలలో యూనివర్సల్ అకౌంట్ నంబర్‌ని ప్రవేశపెట్టింది. ఇది ఒక వ్యక్తి పొందే ప్రత్యేక సంఖ్య. ఆ వ్యక్తికి సంబంధించిన అన్ని పీఎఫ్ ఖాతాలు ఈ నంబర్‌తో లింక్ అయి ఉంటాయి. ఒకరు తమ పీఎఫ్ ఖాతాలను ఒకేసారి నిర్వహించుకోవచ్చు. ఉద్యోగాలు మారేటప్పుడు పాత యూఏఎన్ నంబర్‌నే ఉపయోగించాలి.ఒకవేళ మీరు మీ UAN నంబర్‌ను మర్చిపోతే టెన్షన్ పడుతుంటారు.**ఆన్‌లైన్‌లో యుఏఎన్ నెంబర్‌ను ఎలా పొందాలి?**

అధికారిక వెబ్‌సైట్ www.epfindia.gov.inలోకి వెళ్లండి.ఈ వెబ్‌సైట్ హోమ్ పేజీలో సర్వీసెస్ ట్యాబ్‌లో ఉన్న 'ఉద్యోగుల కోసం' విభాగంలో 'సభ్యుల %ఖూచీ% / ఆన్‌లైన్ సర్వీస్'పై క్లిక్ చేయండి.కొత్త పేజీ ఓపెన్ చేయండి. కుడి వైపున మీరు ముఖ్యమైన లింక్‌ల విభాగాన్ని చూడవచ్చు. అందులో 'నో యువర్ యూఏఎన్' అని రాసి ఉంటుంది. దాన్ని క్లిక్ చేయండి.ఆపై మీ మొబైల్ నంబర్‌ను నమోదు చేసి, క్యాప్చా కోడ్‌ను నమోదు చేసి క్లిక్ చేయండి.మొబైల్ నంబర్‌కు పంపిన OTPని నమోదు చేయండి.మీ పేరు, పుట్టిన తేదీ, పీఎఫ్ మెంబర్ ఐడీ, ఆధార్ నంబర్ / పాన్ నంబర్‌ను నమోదు చేయండి.'షో మై UAN'పై క్లిక్ చేయండి. UAN నంబర్ వివరాలు మీ మొబైల్ నంబర్‌కు వస్తాయి.ఇది కాకుండా మీ జీతం స్లిప్‌లో యూఏఎన్ నంబర్ నమోదు చేయబడుతుంది. ఉద్యోగి పనిచేసే సంస్థ ద్వారా యూనివర్సల్ ఖాతా సంఖ్య రూపొందించబడుతుంది. యుఏఎన్ నంబర్‌ను రూపొందించిన తర్వాత, ఉద్యోగి దానిని శాశ్వతంగా ఉపయోగించాలి.

## ఈ బడ్జెట్‌లో ప్రభుత్వం
# లగ్జరీ కార్లపై జీఎస్టీని తగ్గించనుందా?




ఫిబ్రవరి 1న పార్లమెంట్‌లో ఆర్థిక శాఖ మంత్రి నిర్మలాసీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. మోడీ ప్రభుత్వానికి ఇది మధ్యంత బడ్జెట్. ఆ తర్వాత ఎన్నికలు జరుగను న్నాయి. తర్వాత వచ్చే ప్రభుత్వం పూర్తి స్థాయిలో బడ్జెట్ ప్రవేశ పెట్టనుంది. అయితే ఈ బడ్జెట్‌పై వివిధ రంగాలు ఎన్నో ఆశలు పెట్టు కున్నాయి. ఆటో రంగంలో ఉన్న కంపెనీల ప్రకారం.. మధ్యంతర బడ్జెట్‌లో గ్రీన్ మొబిలిటీని ప్రోత్సహించే విధానాలను ప్రభుత్వం కొనసాగించాలని డిమాండ్ ఉంది. ఇది కాకుండా, మౌలిక సదుపాయాల రంగం అభివృద్ధి వేగాన్ని కొనసాగించాల్సిన అవసరం కూడా ఉంది.

**జీఎస్టీని తగ్గించడంపై దృష్టి పెట్టాలి**

ఎండీ, ఈసీవో సంతోష్ అయ్యర్ ప్రకారం.. అతను మౌలిక సదుపాయాల రంగంలో ప్రాజెక్ట్‌లపై మూలధన వ్యయం కొనసాగుతుందని ఆశిస్తున్నారు. గ్రీన్ మొబిలిటీ కోసం పాలసీ ప్రోత్సాహకాలపై ప్రభుత్వం దృష్టి సారించడం కొనసాగించాలి. దేశంలో ఎలక్ట్రిక్ వాహనాలకు ఆదరణ పెరగడానికి ఇది దోహదపడుతుంది. దేశ జీడిపికి లగ్జరీ కార్ల పరిశ్రమ గణనీయంగా దోహదపడుతుందని అయ్యర్ అన్నారు. డ్యూటీ స్ట్రక్చర్, జీఎస్టీని ప్రాధాన్యతా ప్రాతిపదికన సంస్కరించాలని ఆటో రంగం కోరుతోంది. తదుపరి బడ్జెట్‌లో ఎలాంటి ఆశ్చర్యకరమైనవి ఆశించడం లేదని ఆయన అన్నారు. ప్రస్తుతం లగ్జరీ కార్లపై 28 శాతం జీఎస్టీ విధిస్తున్నారు. అంతేకాకుండా సెడాన్‌లపై 20 శాతం, ఎస్‌యూవీలపై 22 శాతం అదనపు సెస్ విధిస్తారు. ఈ వాహనాలపై మొత్తం పన్ను దాదాపు 50 శాతం ఉంటుంది.

ఎకానమీ, ఆటో సెక్టార్ టయోటా కిర్లోస్కర్ మోటార్ డిప్యూటీ ఎండి స్వప్నేష్ ఆర్ మారు మాట్లాడుతూ, భవిష్యత్తులో ఆర్థిక వ్యవస్థ, రవాణా రంగాన్ని మార్చడానికి ప్రభుత్వం తన ప్రయత్నాలను కొనసాగిస్తుందని వాహన తయారీదారులు విశ్వసిస్తు న్నారని అన్నారు. జేకే టైర్ అండ్ ఇండస్ట్రీస్ చైర్మన్, ఎండీ రఘుపతి సింఘానియా మాట్లాడుతూ ఆటో రంగానికి స్థిరమైన విధానాలు ఈ రంగం విస్తరణకు దారితీస్తాయని అన్నారు.

**బడ్జెట్‌లో ఈ రంగానికి ప్రాధాన్యం ఇవ్వాలని భావిస్తున్నాం:**


మహీంద్రా లాస్ట్ మైల్ మొబిలిటీ ఎండీ, సీఈవో సుమన్ మిశ్రా మాట్లాడుతూ.. సమిష్టి ఆదాయం, ఎలక్ట్రిక్ త్రీ-వీలర్లు, వాణిజ్య వాహనాల ద్వారా ప్రజలు ఆర్థికంగా సాధికారత పొందుతున్నారు. ఎలక్ట్రిక్ వెహికల్ అడాప్షన్ అండ్ మాన్యుఫ్యాక్చరింగ్ ఇన్ ఇండియా పథకం ద్వారా బడ్జెట్‌లో ఈ రంగానికి ప్రాధాన్యత ఇవ్వాలని మేము భావిస్తున్నాము అని అన్నారు. పిహెచ్ఎఫ్ లీజింగ్ లిమిటెడ్ సిఇఒ శల్య గుప్తా మాట్లాడుతూ 2070 నాటికి నికర జీరో ఉద్గారాలను లక్ష్యంగా చేసుకోవడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అందుకే తేలికపాటి వాణిజ్య విద్యుత్ వాహనాలు ఉపాధిని అందించడమే కాకుండా తక్కువ ఉద్గార పరిష్కారం పాత్రను పోషిస్తున్నాయి. ప్రభుత్వం లపై సబ్సిడీ మద్దతును కొనసాగించడమే కాకుండా వాటి నమోదు ప్రక్రియను కూడా సులభతరం చేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## నగరాల్లో ఇంటి అద్దె బాదుడు.. 2019 నుంచి ఎంత పెరిగాయో? తెలిస్తే షాక్..!



భారతదేశంలో సగటు మధ్యతరగతి ఉద్యోగి కుటుంబంతో సహా అద్దె ఇంట్లో జీవించడం పరిపాటి. అయితే పెరిగిన ఖర్చులతో పాటు ఇంటి అద్దె ఖర్చులు కూడా ఇటీవల కాలంలో గణనీయంగా పెరిగాయి.రియల్ ఎస్టేట్ ధరలకు అనుగుణంగా ఇంటి అద్దెలు కూడా సామాన్యుడికి చుక్కలు చూపుతున్నాయి. నివాసం ఉండే ప్రాంతంతో పాటు నగరానికి అనుగుణంగా ధరలు పెరుగుతున్నాయి. 2019 నుంచి ప్రధాన నగరాల్లోని అగ్రశ్రేణి మైక్రో-మార్కెట్లలో గృహాల అద్దెలు గణనీయంగా 25 నుంచి 30 శాతం పెరిగాయి. అలాగే నివాస ప్రాపర్టీల సగటు నెలవారీ అద్దెలు 2019 కరోనా సమయంతో పోలిస్తే టాప్ 8 నగరాల్లో 15 నుంచి 20 శాతం గణనీయమైన పెరుగుదలను చవిచూశాయని నివేదికలు వెల్లడిస్తున్నాయి.ంటి అద్దెల్లో ఈ పెరుగుదల అద్దె దిగుబడిలో స్వల్ప పెరుగుదలకు దోహదపడింది. ఈ సానుకూల ధోరణులు ఉన్నప్పటికీ న్యూయార్క్, లండన్, దుబాయ్, సింగపూర్ వంటి గ్లోబల్ రియల్ ఎస్టేట్ హబ్‌లతో పోల్చినప్పుడు ప్రస్తుత పెరుగుదలకు గణనీయమైన అంతరం ఉంది. మూలధన విలువల పెరుగుదల కంటే నెలవారీ సగటు అద్దె వృద్ధి ఎక్కువగా ఉందని నివేదికలు పేర్కొంటున్నాయి. 2019కు సంబంధించిన ప్రీ-పాండమిక్ స్థాయిలతో పోలిస్తే అగ్ర నగరాల్లో ప్రాపర్టీ ధరలు 15 నుంచి 20 శాతం పెరిగాయి. సగటు నెలవారీ అద్దెలు 25 నుంచి 30 శాతం పెరిగాయి. సేవా రంగ ఆధిపత్య నగరాల్లోని కొన్ని కీలక ప్రాంతాలు 30 కంటే ఎక్కువ అద్దెలు పెరిగాయి.మధ్యస్థ అద్దెలు మాత్రమే కాకుండా ఐఆర్ఐఎస్ ఇండెక్స్ సూచించిన విధంగా పాండమిక్‌ను తర్వాత అద్దెకు ఉండే వారి సంఖ్య పెరిగింది. ముఖ్యంగా ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లో సెర్చ్ యాక్టివిటీని ట్రాక్ చేయడం ద్వారా రాబోయే డిమాండ్‌ను అంచనా వేసే ఇండెక్స్ ఇంటి అద్దెకు తీసుకునే వారి సంఖ్య పెరిగిందని సూచిస్తుంది. ప్రస్తుతం అద్దెకు ఐఆర్ఐఎస్ ఇండెక్స్ కొనుగోలు సూచిక కంటే 23 పాయింట్లు ఎక్కువగా ఉంది.ముఖ్యంగా కరోనా మహమ్మారి తర్వాత ఇంటి కొనుగోలుతో పాటు అద్దె ప్రయోజనాల కోసం హౌసింగ్ డిమాండ్‌లో మంచి పునరుద్ధరణ ఉందని నిపుణులు అంటున్నారు. హౌసింగ్ మార్కెట్ దాదాపు ఒక దశాబ్దం స్తబ్దత తర్వాత గత రెండేళ్లలో ధరల పెరుగుదలను చూసింది. సగటు ధరల పెరుగుదల నగర స్థాయిలో నిరాడంబరంగా ఉంది. అయితే అగ్రశ్రేణి నగరాల్లోని కొన్ని ప్రధాన స్థానాల్లో తీవ్ర పెరుగుదల ఉంది. అధిక వడ్డీ రేట్లు మరియు సముపార్జన ఖర్చులు వంటి కారణాల వల్ల భారతదేశంలో అద్దె రాబడులు చరిత్రాత్మకంగా గ్లోబల్ కౌంటర్‌పార్ట్‌లతో వెనుకబడి ఉన్నాయి. పెరుగుతున్న ఆస్తి విలువలు, సంభావ్య కొనుగోలుదారులకు స్థోమత సవాళ్లతో పాటు పరిమితంగా ఉన్న ఇళ్ల కారణంగా అద్దెల్లో గణనీయమైన పెరుగుదలకు దారితీసింది. గురుగ్రామ్, బెంగళూరు, పూణె, హైదరాబాద్ వంటి సేవా రంగ ఆధిపత్య నగరాల్లోని సీబీడీల్లో 25 నుంచి 30 శాతం పెరుగుదలను గమనించామని నిపుణులు వివరిస్తున?ఆనరు.అలాగే రాబోయే 2 నుంచి 3 సంవత్సరాల్లో అద్దె పెరుగుదల కొనసాగుతుందని నిపుణులు అంచనావ వేస్తున్నారు. నిరంతర వృద్ధి మధ్య, దీర్ఘకాలిక పెట్టుబడిదారులు ఇళ్లను కొనుగోలు చేయడానికి ఆసక్తిని చూపుతున్నారు. భారతదేశానికి సంబంధించిన కీలకమైన హౌసింగ్ మార్కెట్‌లోని అద్దె రాబడిని ప్రధాన ప్రపంచ నగరాలతో పోల్చడానికి పరిశోధన ధర నుంచి అద్దె నిష్పత్తిని కూడా లెక్కించింది. తక్కువ ధర నుంచి అద్దె నిష్పత్తి అంటే ఆస్తి యజమానులకు అధిక అద్దె రాబడి లేదా పెట్టుబడిపై రాబడి అని అర్థం. ఈ నిష్పత్తి అద్దెకు, ఆస్తిని కొనుగోలు చేయడానికి తులనాత్మక స్థోమతను అంచనా వేయడంలో సహాయపడుతుంది.

# ఓలా ఎస్1 ఈవీ స్కూటర్‌పై కళ్లు చెదిరే ఆఫర్లు



ప్రపంచవ్యాప్తంగా ఈవీ స్కూటర్లకు డిమాండ్ విపరీతంగా పెరుగుతుంది. ముఖ్యంగా అమెరికా, చైనా తర్వాత ఈవీ స్కూటర్ల వాడకంలో భారతదేశం మూడో స్థానంలో ఉంది.పెరుగుతున్న పెట్రోల్ ధరలకు ప్రత్యామ్నాయంగా సగటు వినియోగదారుడు ఈవీ స్కూటర్ల కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నారు. కేం?ద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా పెరుగుతున్న కాలుష్యం నుంచి రక్షణకు ఈవీ కొనుగోలును ప్రోత్సహించాలనే లక్ష్యంతో ప్రత్యేక సబ్సిడీలను అందిస్తూ ఈవీ స్కూటర్ల ధరలను అందుబాటులో తీసుకొస్తున్నాయి. ఈ నేపథ్యంలో టాప్ కంపెనీల దగ్గర నుంచి స్టార్టప్ కంపెనీల వరకూ ఈవీ స్కూటర్లను రిలీజ్ చేస్తున్నాయి. అయితే ఎన్ని స్కూటర్లు అందుబాటులోకి వచ్చిన ఈవీ స్కూటర్ల మార్కెట్ ఓలా తన హస్తగతం చేసుకుంది. ఈ నేపథ్యంలో ప్రత్యేక సందర్భాల్లో ఆఫర్లను అందిస్తూ ఉంటుంది. ప్రస్తుతం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఇటీవల ఓలా ఎస్ 1 స్కూటర్లపై తగ్గింపులను అందిస్తుంది. అలాగే జనవరి 31 వరకూ ఈ తగ్గింపులు అందుబాటులో ఉంటాయని పేర్కొంది. కాబట్టి ఓలా ఎస్ 1 ఈవీ స్కూటర్‌పై అందుబాటులో ఉన్న ఆఫర్ల గురించి ఓ సారి తెలుసుకుందాం.ఓలా కంపెనీ గణతంత్ర దినోత్సవం రోజున ఎస్1 స్కూటర్లపై ఆఫర్లను ప్రకటించింది. రూ.25,000 విలువైన ప్రత్యేక ఆఫర్లను విడుదల చేసింది. ప్రత్యేక ఆఫర్లు జనవరి 31, 2024 వరకు అందుబాటులో ఉంటాయి. అలాగే ఆఫర్లు కంపెనీ ఎలక్ట్రిక్ స్కూటర్ లైనప్ అంతటా వర్తిస్తాయి. ఓలా ఎలక్ట్రిక్ రిపబ్లిక్ డే ఆఫర్లలో పొడిగించిన వారంటీ పై 50 శాతం తగ్గింపు, ఎస్1 ఎయిర్, %ూ%1 ప్రో మోడల్స్‌పై రూ.2,000 వరకు ఎక్స్ఛేంజ్ బోనస్‌ను అందిస్తుంది. ఓలా ఎలక్ట్రిక్ ఎంపిక చేసిన క్రెడిట్ కార్ ఈఎంలపై కొనుగోలుదారులు రూ.5,000 వరకు తగ్గింపును పొందవచ్చని పేర్కొంది. కంపెనీ జీరో డౌన్ పేమెంట్, జీరో-ప్రాసెసింగ్ ఫీజు, 7.99 శాతం నుండి వడ్డీ రేట్లు వంటి అనేక ఫైనాన్స్ ఆఫర్లను అందిస్తోంది.అలాగే ఓలా ఎస్1 ఎక్స్ ప్లస్ స్కూటర్లపై గతేడాది డిసెంబర్లో తొలిసారిగా ప్రకటించిన రూ.20,000 తగ్గింపును అలాగే ఉంచుతుంది. అంటే ఈ స్కూటర్ ఇప్పుడు రూ.89,999 (ఎక్స్-షోరూమ్) వద్ద కొనుగోలు అందుబాటులో ఉంటుంది. ఓలా ఎలక్ట్రిక్ శ్రేణి వివిధ ధరల పాయింట్లలో ఐదు మోడళ్లను కలిగి ఉంది. అన్ని ఎలక్ట్రిక్ స్కూటర్లు ఎస్1 ఎక్స్ (2 కేడబ్లూహెచ్), ఎస్1 ఎక్స్ (3 కేడబ్లూహెచ్), ఎస్1 ఎక్స్ ం, ఎస్ 1 ఎయిర్, ఎస్1 ప్రోతో ప్రారంభమయ్యే రెండో తరం ఎస్1 ప్లాట్ ఫారమ్ పై ఆధారపడి ఉంటాయి. ఎంట్రీ-లెవల్ ఎస్ 1 ఎక్స్ విక్రయాలు ఇంకా ప్రారంభం కాలేదు. అయితే ఈ స్కూటర్‌ను రూ.3999 చెల్లించి ప్రీ బుకింగ్ చేసుకోవచ్చు.

ఆకట్టుకున్న హెరిటేజ్ రైడ్

ఓలా ఎలక్ట్రిక్ 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఓలా యూనిటీ హెరిటేజ్ రైడ్ ను నిర్వహించిందని, ఇందులో కస్టమర్లు దేశంలోని 26 నగరాల్లోని తమ సమీప వారసత్వ ప్రదేశాలకు వెళ్లారని వెల్లడించింది.

## హమాలి కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

### -సుద్దాల పిఏసిఎస్ చైర్మన్ గడ్డం మహిపాల్ రెడ్డి



**సుల్తానాబాద్, జనవరి 28 (నినాదం న్యూస్):**
హమాలి కార్మికుడి కుటుంబానికి సుద్దాల సింగి ల్ విండో చైర్మన్ గడ్డం మహిపాల్ రెడ్డి ఆర్థిక స హాయం అందజేశారు. ఈ మేరకు సుల్తానాబాద్ మండలంలోని సుద్దాల గ్రామానికి చెందిన తంగ ళ్ళ చెంద్రయ్య హమాలీ కార్మికుడు ఇటీవల ఆర్థి క ఇబ్బందులతో మరణించాడు వారి కుటుంబా నికి రెగడిమద్దికుంటకు చెందిన ఎంపీటీసీ గడ్డం రాజమణి,సుద్దాల పిఎ సిఎస్ అధ్యక్షులు గడ్డం మహి పాల్ రెడ్డి 5 వేల రూపాయల ఆర్థిక సహా యం అందజేసి మానవత్వాన్ని నిరూపించు కున్నాడు. ఆయనతోపాటుహమాలీబేతి రాజయ్య , వెంకటేష్,లక్ష్మణ్ లు ఉన్నారు.

## పెద్దపల్లి ఎంపీ టికెట్ కేటాయించాలని వినతి

### -మంథని ఎంపిపి కొండ శంకర్



**మంథని జనవరి 28 (నినాదం న్యూస్):**
పెద్దపల్లి ఎంపీ టికెట్ తమకే కేటాయించాలని మంథని ఎంపీపీ కొండా శంకర్ కోరారు. ఈ సందర్భంగా ఆదివారం ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు వినతిపత్రం అందజేశారు. 31 సంవత్సరాల నుండి నిత్యం ప్రజల కు అందుబాటులో ఉంటూ అనేక పదవులలో ఉండి ప్రజలకు సేవ చేస్తున్నాను. ప్రస్తుతం మండల ప్రజా పరిషత్ అధ్యక్షులుగా ఉన్నాను. కావున టికెట్ తమకే కేటాయించాలని ఆయన కోరారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా రగ్బీ క్రీడాకారుల టీమ్ ఎంపిక

### -జిల్లా రగ్బీ అసోసియేషన్ అధ్యక్షులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్



**సుల్తానాబాద్, జనవరి 28 (నినాదం న్యూస్):**
రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా రగ్బీ క్రీడాకారుల టీమ్ ఎంపిక సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించాలని జిల్లా ర గ్బీ అసోసియేషన్ అధ్యక్షులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్ తెలియజేశారు. ఈ మేరకు మండల కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో పెద్దపల్లి జిల్లా సబ్ జూనియర్స్ బాలబాలికల ర గ్బీ టీమ్ ఎంపిక సుల్తానాబాద్ లో నిర్వహించా మని పోటీలలో బాలుర విభాగం లో ముప్పది మంది ,బాలికల విభాగంలో ఇరువది మంది క్రీ డా కారులు పాల్గొన్నారు. జిల్లా స్థాయికి ఎంపి కైన క్రీడాకారులు 2024,ఫిబ్రవరి మూడు, నాల్గ వ తేదీలలో యాదాద్రి భువనగిరి జిల్లాలో నిర్వ హించే ఆరవ తెలంగాణ రాష్ట్ర స్థాయి రగ్బీ టో ర్నమెంట్ లో పాల్గొంటారు. ఈ కార్యక్రమం లో వ్యాయామ ఉపాధ్యాయులు అంతటి శంకర య్య , జిల్లా ప్రధాన కార్యదర్శి దేశెట్టి నరేష్,బోల్లి సత్యనారాయణ ,ఆకుల అజయ్, ఇక్బాల్, ఎల్లే రాజు,శివ వెంకటేష్,సీనియర్ క్రీడాకారులు ము స్తఫా,సిద్ద తిరుపతి, శ్రీనివాస్ మొదలగు వారు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో పివిఆర్ గార్డెన్



**మంచిర్యాల ప్రతినిధి జనవరి 28 (నినాదం న్యూస్):**
మంచిర్యాల జిల్లా నస్పూర్ మున్సిపాలిటీ లోని18వ వార్డు తీగలపహడ్ గ్రామంలో నూతనంగా నిర్మించిన పివిఆర్ గార్డెన్ ను మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేం సాగర్ రావు ఆదివారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఈ ఫంక్షన్ హాల్ నిర్మించడం అభినందనీయమని అన్నారు. అనంతరం కీర్తిశేషులు కొక్కిరాల రఘుపతి రావు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మంచిర్యాల పట్టణంలోని పద్మనాయక ఫంక్షన్ లో జరుగుతున్న జాతీయ స్థాయి కరాటే చాంపియన్షిప్ పోటీలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అదేవిధంగా తాంద్రపాపరాయుడు వెలమ ఫంక్షన్ హాల్ లో స్థానిక ప్రధానోపాధ్యాయులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ భాదవత్ సంతోష్,అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) రాహుల్ రాజ్ లు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు.

## పట్టణ యాదవ సంఘం అత్యవసర సమావేశం

**మంచిర్యాల ప్రతినిధి జనవరి 28 (నినాదం న్యూస్):**



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని స్థానిక తాపీ సంఘం భవనంలో ఆదివారం పట్టణ యాదవ సంఘం అత్యవసర సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా పలు సమస్యలపై స్థానిక నాయకులు చర్చించారు. ముఖ్యంగా యాదవ సంఘం కమిటీ హాల్ భవనం నిర్మాణం త్వరలోనే ప్రారంభించనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ విషయమై బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ను యాదవ సంఘం పెద్దల ఆధ్వర్యంలో కలిసి భవన నిర్మాణం విషయమై పూర్తి స్థాయిలో చర్చించనున్నట్లు వారు పేర్కొన్నారు. బెల్లంపల్లి పట్టణ యాదవ సంఘం అధ్యక్షులు ఆవుల కొమురయ్య యాదవ్,గెల్లి రాజలింగు యాదవ్,గౌరవ అధ్యక్షులు బండి రాము యాదవ్,ప్రధాన కార్యదర్శి పాల్గొన్నారు.

# ఆదర్శవంతమైన గ్రామం సుల్తాన్‌పూర్

- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు
- జీపిభవనం నుంచి శివపల్లి వరకు బిటి రోడ్డు నిర్మాణానికి నిధుల మంజూరుకు కృషి..
- ఎన్నికల వరకే రాజకీయాలు, ప్రస్తుతం ప్రజా భివృద్ధి,సంక్షేమంపైన ప్రధాన దృష్టి..
- గత ప్రభుత్వం రూపొందించిన మంచి పాలసీలను కొనసాగిస్తాం...
- రైతులను ఆయిల్ పామ్ వంటి ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు ప్రోత్సహించాలి..
- యువత కోసం జిల్లా కేంద్రాల్లో నైపుణ్యం శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు ప్రణాళికలు





**సుల్తానాబాద్, జనవరి 28 (నినాదం న్యూస్):**
సుల్తాన్ పూర్ గ్రామం మంచి అభివృద్ధి సాధించి మిగిలిన గ్రామాలకు ఆదర్శవంతంగా నిలిచింద ని,పట్టుదలతో వివిధ రంగాలలో మంచి పురోగ తి సాధించడం అభినంద నీయమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అ న్నారు. ఆదివారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఎలిగేడు మండలం సుల్తాన్ పూర్ గ్రామంలో పర్యటించి 36 లక్షల రూపాయలతో నిర్మించిన గ్రామపంచాయతీ భవ నాన్ని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ ర మణారావు,ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఐ టీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ జాతీయస్థాయిలో అనేక అవార్డు లు సాధించి ఆదర్శవంతంగా నిలిచిన సుల్తాన్ పూర్ గ్రామ పంచాయతీ పాలక మండలికి,గ్రామ ప్రజలకుప్రత్యేక అభినందనలుతెలిపారు. వ్యవసాయరంగంలోమంచి అభివృద్ధి సాధించా రని, పాఠశాలల్లో సైతం కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసి విద్యార్థులకు మంచి పౌష్టికాహారం అందిస్తు న్నారని, రీడింగ్ రూమ్ ఏర్పాటు చేసి అందరూ చదివేలా చర్యలు తీసుకోవడం వంటి మంచి కార్యక్రమాలను అమలు చేస్తూ సుల్తాన్పూర్ ఆదర్శంగా నిలుస్తుందని మంత్రి అన్నారు. పెద్ద పల్లి ఎమ్మెల్యే పట్టుదల ఉన్న వ్యక్తి అని,పెద్ద పల్లి అభివృద్ధి కోసం ఎంత రాత్రివరకైనా వేచి ఉండి అధికారులతో మాట్లాడి పనులు సాధించ గలుగుతారని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ భవనం నుంచి శివపల్లి వరకు నాలుగు కిలోమీ టర్ల మేర బీటీ రోడ్డు నిర్మాణానికి అవసరమైన నిధులు పంచాయతీరాజ్ శాఖ మంత్రితో మాట్లా డి మంజూరు చేసేలా కృషి చేస్తానని తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రణా ళికలు రూపొందిస్తుందని అన్నారు. ఎన్నికల వ రకే రాజకీయాలు ఉంటాయని తరువాత ప్రజా సంక్షేమం,అభివృద్ధిపై దృష్టి సారించి పాలన అం దిస్తున్నామని, గత ప్రభుత్వం రూపొందించిన మంచిపాలసీలను తప్పనిసరిగా కొనసాగిస్తామ ని మంత్రి పేర్కొన్నారు. నూతన ప్రభుత్వం ఏర్ప డిన రెండు రోజులలోనే రెండు గ్యారెంటీ పథ కాలను అమలు చేశామని,మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం ద్వారా ఇప్పటి వరకు మహిళలకు 10 కోట్ల జీరో టికెట్స్ జారీ చేశామని, ఉచిత బస్సు ప్రయాణం వల్ల మహి ళా సాధికారత సాధ్యమవుతుందని అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచామని, మిగిలిన గ్యారెంటీ పథకాలను సైతం తప్పనిసరిగా అమలు చేస్తామని, ప థకాల అమలు విషయంలో ఎవరికీ ఎలాంటి అ నుమానాలు ఉండాల్సిన అవసరం లేదని మం త్రి తెలిపారు. పాలనలో భాగంగా ప్రజల మేలు కొరకు ఇతరులు చేసే సూచనలు తప్పనిసరిగా పాటిస్తామని, ఇటీవల నిర్వహించిన విదేశీ పర్య టనలో సైతం పారిశ్రామికవేత్తలు గత ప్రభుత్వం పాటించిన పాలసీలు కొనసాగిస్తారా లేదా అని అనుమానం తెలియజేసినప్పుడు,తప్పనిసరి గా రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా మంచి పాలసీల ను కొనసాగిస్తామని స్పష్టం చేశామని మంత్రి అన్నారు. ప్రస్తుత ప్రభుత్వానికి రాష్ట్ర అభివృద్ధి మాత్రమే ముఖ్యమని,ఎలాంటి బేషజాలు లేకుం డా ప్రజా సంక్షేమ పాలనే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. జిల్లాలో రైతులు లాభ దాయక పంటల సాగు దిశగా దృష్టి సారించాల ని, ఆయిల్ పామ్ వంటి ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు రైతులను ప్రోత్సహించాలని మంత్రి వ్యవసాయ శాఖ అధికారికి సూచించారు. ఐటీ పరిశ్రమలను ఆహ్వానించి, వాటి ఏర్పాటు జరిగే దిశగా అవసరమైన కృషి చేస్తామని, పరిశ్రమలు ఏర్పాటు దిశగా సైతం ప్రభుత్వం ప్రణాళికలు రూపొంది స్తుందని మంత్రి తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో వ్యవసాయధారిత పరిశ్రమల ఏర్పాటు ను ప్రోత్సహిస్తున్నా మని,ఫుడ్ ప్రాసె సింగ్ యూ నిట్ల ఏర్పాటుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అం దించే సబ్సిడీలను వినియోగించుకుని రైతులు సైతం చిన్న, చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవాలని మంత్రి సూచించారు. రాష్ట్రంలో ఏర్పా టు చేసే పరిశ్రమలలో మన యువకులకు ఉపా ధి అవకాశాలు లభించేందుకు వారికి అవసర మైన నైపుణ్యాలను అందించే దిశగా,జిల్లా కేం ద్రాలలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు. జ నవరి నెలలో సర్పంచుల పదవి కాలం ముగు స్తుందని,కరోనా కారణంగా అనేక సవాలు ఎదు రవుతూ నిధుల సమస్య వచ్చినప్పటికీ సర్పం చులు పంచాయతీ పాలనలో గత 5 సంవత్స రాల పాటు మంచి కృషి చేశారని మంత్రి అన్నా రు. కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడు తూ రైతులు అధికంగా సుల్తాన్ పూర్ గ్రామంలో ఉంటారని ఇక్కడ వ్యవసాయ పనులు నిరంత రం జరుగుతాయని బాగా పంట పండుతుంద ని, అన్ని రంగాలలో గ్రామం మంచి అభివృద్ధిసాధించిందని అన్నారు. సుల్తాన్ పూర్ పాత రోడ్డు బీటీ రోడ్డు వేయాలని,అదేవిధంగా గ్రామ పంచా యతీ నుంచి శివ పల్లి వరకు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే మంత్రి ని కోరారు. అలాగే టి.భాను ప్రసాద్ రావు మా ట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో సైతం ఐటి పరిశ్రమ ల అభివృద్ధి జరిగే విధంగా మంత్రి చొరవ చూపా లి అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సం స్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ,జిల్లా వ్యవ సాయ శాఖ అధికారి ఆదిరెడ్డి, జిల్లా పంచా యతీ అధికారి చంద్రమౌళి,జిల్లా ఉపాధి అధికా రి వై.తిరుపతిరావు,గ్రామ సర్పంచ్ ఏ వెంకటేశ్వ రరావు, ఎంపీపీ స్రవంతి మోహన్రావు ఇతర ప్ర జా ప్రతిని ధులు,సంభందిత అధికారులు, త దితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి జిల్లా కొనసాగించాలి లేదంటే ఉద్యమిస్తాం


- కాంగ్రెస్ లో సీఎం శ్రీధర్ బాబే అనుకున్నాం
- ఆయన ఎప్పటికైనా సీఎం అవుతారు..
- ఎమ్మెల్సీ భాను ప్రసాదరావు ఆసక్తికర వ్యాఖ్యలు



**పెద్దపల్లి, జనవరి 28: (నినాదం న్యూస్):**
కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం జిల్లాలను కుదించాలని నిర్ణయం తీసుకుందని కానీ ఎట్టి పరిస్థితుల్లో పెద్దపల్లి జిల్లాను కొనసాగించాలని ఎమ్మెల్సీ భాను ప్రసాదరావు మంత్రి శ్రీధర్ బాబును కోరారు. ఆదివారం ఎలిగేడు మండలం సుల్తానాపూర్ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవానికి వచ్చిన మంత్రి శ్రీధర్ బాబు తో కలిసి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ భాను పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. టిఆర్ఎస్ ఓడిపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని కానీ ఒక మూల తమకు ఈ ప్రాంత నేత దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎం అవుతారని ఆశించామని కానీ కొన్ని పరిస్థితుల వల్ల కాలేదని కానీ ఈ ప్రాంత యువకులకు ఉద్యోగాలు కల్పించే ఐటీ పరిశ్రమ శాఖ తనకు రావడం తో ప్రాంత ప్రజలకు ఆశలు చిగురించాయని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో ఐటి హబ్ ని ఏర్పాటు చేయాలని పరిశ్రమలు నెలకొల్పేందుకు ఈ ప్రాంత ప్రజలు సహకరిస్తారని పరిశ్రమల ఏర్పాటుకు ప్రాంతంలో వనరులు కూడా పుష్కలంగా ఉన్నాయని అన్నారు. జిల్లాల మార్పు విషయంలో ఈ ప్రాంత నాయకుడిగా పెద్దపల్లి జిల్లా కొనసాగించేందుకు కృషి చేయాలని మంత్రి శ్రీధర్ బాబుకు ఎమ్మెల్సీ విన్నవించారు.

## ప్రశాంతంగా ముగిసిన అధికారుల సంఘం ఎన్నికలు

**రామగిరి జనవరి 28 (నినాదం న్యూస్):**
సింగరేణి సంస్థ ఆర్జీ-3, ఏపీఏ డివిజన్ లలో కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (అధికారుల సంఘం) ఎన్నికలు ఆదివారం ప్రశాంతంగా ముగిసాయి. సెంటినరీ కాలనీ లోని (సి.ఎన్.సిఓఏ) క్లబ్ లోని పోలింగ్ కేంద్రం నందు సింగరేణి బ్రాంచ్ కమిటీకి మరియు రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల కమిటీలకు నిర్వహించిన ఎన్నికల్లో ఏరియాలో పని చేస్తున్న అధికారులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఏరియాలో మొత్తం 221 మంది అధికారులు ఉండగా 198 మంది అధికారులు ఓటు హక్కు వినియోగించుకున్నారని అన్నారు. బ్రాంచ్ కమిటీలో మొత్తం 8 పదవులు ఉండగా 39 మంది, అదే విధంగా ఏరియా కమిటీలో 8 పదవులు ఉండగా 17 మంది పోటీ పడ్డారని అన్నారు. దీనిలో ఏరియా కమిటీ లోని కోశాధికారి పదవికి ఎన్నిక ఏకగ్రీవం అయ్యిందని, కౌంటింగ్ నిర్వహించిన తర్వాత ముఖ్య ఎన్నికల అధికారి ఫలితాలు వెల్లడిస్తారని తెలియజేశారు.




## మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించాలని వినతి



**మంచిర్యాల ప్రతినిధి జనవరి 28 (నినాదం న్యూస్):**
బెల్లంపల్లి మున్సిపాలిటీలో గత 3నెలలుగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించకపోవడంతో పట్టణంలో నెలకొన్న అనేక సమస్యలతో పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పలువురు కౌన్సిలర్ లు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఏఓ రాజేశ్వర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు జనవరి నెలలోనైనా కౌన్సిల్ సమావేశం నిర్వహించి ప్రజా సమస్యలపై తీర్మానాలు చేయాలని,అదేవిధంగా వార్డు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన నిధులు కేటాయించడానికి కౌన్సిలర్ల సమక్షంలో తీర్మానాలు చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా విధులనుండి తొలగించిన కాంట్రాక్టు పారిశుద్ధ కార్మికులను,నర్సరీ కార్మికులను వెంటనే విధులలో చేర్చుకోవాలని,ప్రతి మున్సిపల్ వార్డుకు శాశ్వతంగా పారిశుద్ధ్య కార్మికుడిని నియమించాలని కోరారు. ముఖ్యంగా క్రమం తప్పకుండా చెత్త తీసుకువెళ్లె వాహనాలను వార్డులలోకి పంపించాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో 20మంది మున్సిపల్ కౌన్సిలర్ లు పాల్గొన్నారు.

## శ్రీరాంపూర్ సిఐగా బన్సిలాల్ బాధ్యతలు స్వీకరణ

**మంచిర్యాల ప్రతినిధి జనవరి 28 (నినాదం న్యూస్):**
మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ సిఐ గా ఆర్ బన్సీలాల్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ సిఐగా పనిచేసిన రమేష్ బాబు బదిలీ కాగా బెల్లంపల్లి వన్ టౌన్ లో ఎస్ హెచ్ ఓ గా పనిచేసిన బన్సీలాల్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. శాంతిభద్రతల పరిరక్షణలో స్థానిక ప్రజల సహకారం పూర్తిస్థాయిలో అందించాలని కోరారు. అదేవిధంగా శాంతి భద్రతలు రక్షించడంలో ఎవరిని ఉపేక్షించేది లేదని ఆయన తెలిపారు. చట్టానికి అందరు సమానులేనని ఆయన తెలిపారు. ముఖ్యంగా గంజాయి సరఫరా చేసే నేరస్తులపై,సేవించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

# ఎన్నికల వరకే రాజకీయాలు

- ప్రజా సంక్షేమం అభివృద్ధి వైపే ప్రభుత్వం దృష్టి
- జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు కృషి
- యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాం..
- గత ప్రభుత్వం చేసిన మంచిని కొనసాగిస్తాం.. చెడుపై ఉక్కు పాదం మోపుతాం..
- జాతీయస్థాయిలో సుల్తాన్‌పూర్ కు అవార్డులు రావడం అభినందనీయం
- మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

**పెద్దపల్లి, డిసెంబర్ 28: (నినాదం న్యూస్):**
ఎన్నికల వరకే రాజకీయాలు ఉంటాయని తరువాత రాష్ట్ర అభివృద్ధి కొరకే కాంగ్రెస్ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. ఆదివారం ఎలిగేడు మండలంలోని సుల్తానాపూర్ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలోని గ్రామపంచాయతీ నిర్వహిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రత్యక్షంగా చూసి అడిగి తెలుసుకున్నారు. జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్న కిచెన్ గార్డెన్ లను వీక్షించి విద్యార్థులకు పౌష్టికాహారం అందించడం పై అధికారులను ప్రశంసించారు. అనంతరం 36 లక్షలతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. పక్కనే ఏర్పాటుచేసిన రీడింగ్ రూమ్, దుకాణ సముదాయం, రైతు వేదిక ని ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడారు. పెద్దపల్లి జిల్లాలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. తొందరలోనే పెద్దపల్లి జిల్లాలో వ్యవసాయ ఆధారిత ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేసి ప్రభుత్వం ద్వారా సబ్సిడీలను ఇచ్చి చిన్న మధ్యతరగతి పరిశ్రమల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం తమ వంతు సహాయం అందిస్తుందని అన్నారు. గత ప్రభుత్వం చేసిన పనులలో మంచిని తీసుకోవడానికి తమకు ఎలాంటి బేషజాలు లేవని చెడుపై మాత్రమే ఉక్కు పాదం మోపుతున్నామని అన్నారు. గత ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణ లేక ఇబ్బడి ముబ్బడిగా కార్యక్రమాలు చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని దానిని సవరించే పనిలో ఉన్నామని అన్నారు. కాంగ్రెస్ చెప్పిన పథకాలను ఒక్కొక్కటిగా ప్రజలకు అందిస్తామని అన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అడిగిన శివ పల్లి గ్రామానికి నాలుగు కిలోమీటర్ల బీటీ రోడ్డును నిర్మాణం చేసేందుకు పంచాయతీ రాజ్ మంత్రి తో మాట్లాడి నిధుల విడుదలకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమం ఎమ్మెల్యే విజయ రమణారావు అధ్యక్షతన జరగగా ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ భాను ప్రసాదరావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ, ఎంపీపీ స్రవంతి మోహన్ రావు, జడ్పీ వైస్ చైర్మన్, మండిగ రేణుక రాజనర్సు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు, గ్రామ సర్పంచ్ ఏ వెంకటేశ్వరరావు, ఉప సర్పంచ్ హరీష్, నాయకులు ఊట్ల వరప్రసాద్, సంతోష్ రావు, అన్నయ్య గౌడ్, ప్రకాష్ రావు, సారయ్య గౌడ్, వెంకటేశ్వరరావు, సామ రాజేశ్వర్ రెడ్డి, స్వామి గౌడ్, ఇతర ప్రజా ప్రతినిధులు, సంభందిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### ఈ నెల చివరి వరకు

# సీఎంఆర్ రైస్ డెలివరీ చెయ్యాలి



**ఖమ్మం జిల్లా ప్రతినిధి, జనవరి 28 (నినాదం న్యూస్) :**
సిఎంఆర్ రైస్ డెలివరికి ప్రభుత్వం ఈ నెల 31 వరకు గడువు విధించిందని, ఆలోగా కేటాయించిన లక్ష్యం మేరకు మిల్లర్లు సిఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. ఆదివారం అదనపు కలెక్టర్, ఖమ్మం రూరల్ మండలం మంగళగూడెంలోని సత్యనారాయణ సిల్కి అండ్ సార్టెక్స్ రైస్ మిల్లును తనిఖీ చేశారు. ఖరీఫ్ సిఎంఆర్ రైస్ డెలివరీ విషయమై, కేటాయించిన లక్ష్యం, ఇంతవరకు అందించిన రైస్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైస్ మిల్లులు పూర్తి సామర్థ్యం మేర నిర్వహించి, రైస్ ఉత్పత్తిలో వేగం పెంచి లక్ష్యం మేరకు సి.ఎం.ఆర్. రైస్ డెలివరీ చేయాలనీ, నిర్దేశిత సమయంలో లక్ష్యాలు చేరుకోని రైస్ మిల్లులపై తగిన చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ తెలిపారు. వానాకాలం పంటకు సంబంధించిన పెండింగ్ ఉన్న సిఎంఆర్ రైస్ డెలీవరి దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. సిఎంఆర్ రైస్ డెలివరికి గడువు పొడిగింపు ఉండదని ఆయన స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా ఇంకనూ 3354.577 మెట్రిక్ టన్నుల సిఎంఆర్ రైస్ డెలివరీ చేయాల్సి ఉందన్నారు. లక్ష్యం చేరని మిల్లర్లను బ్లాక్ లిస్ట్ లో ఉంచనున్నట్లు, తగుచర్యలు తీసుకోనున్నట్లు అదనపు కలెక్టర్ హెచ్చరించారు.

# క్రీడాకారులకు అండగా ఉంటా



**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 28(నినాదం న్యూస్):**
పటాన్చెరువు మండలంలోని ముత్తంగిలో జిల్లాస్థాయి పురుషుల సీనియర్ కబడ్డీ రెసిడెన్షియల్ కోచింగ్ క్యాంపును పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సీనియర్ కబడ్డీ క్రీడాకారుడు గౌతం ఆధ్వర్యంలో కబడ్డీ జాతీయ క్రీడాకారుడు శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో చదువుపై కనబరిచిన శ్రద్ధ క్రీడలపై కనబరచడం లేదని, జీవితంలో క్రీడలు భాగం కావాలని అన్నారు. స్వతహాగా క్రీడాకారుడైన తాను కబడ్డీ క్రీడను ఎంతగానో ఆస్వాదిస్తానని తెలిపారు. తనకు ఇష్టమైన క్రీడల్లో కబడ్డీ ఎల్లప్పుడు మొదటి స్థానంలో ఉంటుందని తెలిపారు. ముత్తంగిలో జిల్లాస్థాయి రెసిడెన్షియల్ కోచింగ్ క్యాంప్ ఏర్పాటు చేయడం పట్ల నిర్వాహకులను అభినందించారు. ప్రతిభ కలిగిన క్రీడాకారులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉపేందర్, కబడ్డీ సంఘం జిల్లా కార్యదర్శి ఎల్లయ్య, ఉప సర్పంచ్ రంగారెడ్డి, స్థానిక నాయకులు, కబడ్డీ క్రీడాకారులు పాల్గొన్నారు.

# బిఎల్ఐఏ చాప్టర్ బ్రహ్మ కార్యక్రమం విజయవంతం





**మల్కాజిగిరి, జనవరి 28(నినాదం న్యూస్) :**
బుద్ధాస్ లైట్ ఇంటర్ నేషనల్ అసోసియేషన్ (బిఎల్ఐఏ) హైదరాబాద్ చాప్టర్ సమావేశంను ఓల్డ్ నేరేడ్ మెట్ అంబేడ్కర్ భవన్ లో 50 మంది బ్లీయా సభ్యులతో ప్రొఫెసర్ శాయజీ రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బ్లీయా హైదరాబాద్ చాప్టర్ వర్కింగ్ ప్రెసిడెంట్ బిక్షుని ఉపేక్ష మాట్లాడారు. ఈ సమాధార్భంగా ఆయన మాట్లాడుతూ బిఎల్ఐఎ వ్యవస్థాపకులు మాస్టర్ సింగ్ యున్ దమ్మసేన కొరకు వివరించారు. పరి నిర్వాణం (తుది శ్వాస విడిచిన) రోజు ఫిబ్రవరి 24 నాడు వారి జ్ఞాపకార్థం అన్నదానం చేయాలని కోరారు. మానవతావాద ఔతాన్ని మన హైదరాబాద్ ప్రాంతంలో విస్తృతంగా తీసుకెళ్లాలని మానవసేవ చేయడమే దీని లక్ష్యమని, నిరుపేద ప్రజల కోసం అనాథల కోసం అనాథ వృద్ధుల కోసం ఇది పనిచేస్తుందని తెలియజేశారు. దమ్మ సాహిత్యాన్ని భవిత ఉపాధికా ఉపాసకులకు సానుభూతిపరుల వద్దకు చేర్చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లీయా హైదరాబాద్ చాప్టర్ ప్రధాన కార్యదర్శి మంత్రి బాలయ్య, బ్లీయా డైరెక్టర్ లు రావుల అంజయ్య, శీలం అనిత రెడ్డి, నిమ్మ నారాయణ, కోకల సంజీవ్, సభ్యులు రాజేశ్వర రావు నల్ల సూర్యప్రకాష్, నల్ల బాబు, భవాని,వాణి, బత్తుల నాంపల్లి, క్రాంతి కిరణ్, ట్రెజరర్ కిషోర్ కుమార్, అంబేద్కర్ భవన్ కమిటీ కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# శివారు మున్సిపాలిటీలను మరింత అభివృద్ధి చేస్తాం

### -ఎమ్మెల్యే కేపీ.వివేకానంద



**కుత్బుల్లాపూర్, జనవరి 28 (నినాదం న్యూస్):**
కొంపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధి జయభేరి ఎన్ క్లేవ్ నందు 75 లక్షల రూపాయల నిధులతో నూతనంగా చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే కేపీ వివేకానంద కొంపల్లి మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత రెండు పర్యాయాలు బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కోట్లాది రూపాయల నిధులతో నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశామన్నారు. రానున్న రోజుల్లో కూడా నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి బిఆర్ఎస్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు లక్ష్మణ్ గౌడ్, లక్ష్మణ్, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# సావిరా గ్రీన్ సిటీ వెంచర్ బ్రోచర్ ఆవిష్కరణ


### - డిటిసిపి, రెరా అనుమతులతో వెంచర్



**రామగిరి, జనవరి 28 (నినాదం న్యూస్) :**
సావిరా గ్రీన్ సిటీ బ్రోచర్ నీ సావిర ప్రాజెక్టు చైర్మన్ నాగేశ్వర్ ఆదివారం ఆవిష్కరించారు. 6.5 ఎకరాలలో సావిరా గ్రీన్ సిటీ ఏర్పాటు చేశామని తెలిపారు.. రామగిరి మండలం కల్వచెర్ల గ్రామం లోని పెద్దపల్లి-మంథని ప్రధాన రహదారిలో 6.5 ఎకరాల డీటీసీపీ , రెరా ఆమోదించబడిన నివాస లేఅవుట్ కరపత్రాలను విడుదల చేశారు... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పుడు గ్రామీణ ప్రాంతంలో పూర్తి పట్టణ లేఅవుట్ సౌకర్యాలు ఇళ్ల స్థలాలు అందుబాటులో ఉన్నాయని,సావిరా గ్రీన్ సిటీ ప్రాంతంలో 33 అడుగుల బ్లాక్ టాప్ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, విద్యుత్, ప్రతి ప్లాట్‌కి నీటి కనెక్షన్, కాంపౌండ్ వాల్ (పూర్తి లేఅవుట్), పిల్లలకి ఆట స్థలం మరియు ఇతర సౌకర్యాలతో కూడిన పార్క్, సెక్యూరిటీ రూమ్‌తో ప్రవేశ ద్వారంతో ఈ ప్రాంతంలో ఇది మొదటి డీటీసీపీ మరియు రెరా లేఅవుట్. , లేఅవుట్ అంతటా సీసీటీవీ కెమెరాలు మరియు అవెన్యూ ప్లాంటేషన్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.. ఓపెన్ ప్లాట్లను సొంతం చేసుకుని మీ సొంత ఇంటి కళను సహకారం చేసుకోండని నిర్వాహకులు తెలిపారు.. ఈ కార్యక్రమంలో కొమ్ము నాగయ్య,బచ్చలి నరేందర్, శ్యామ్, అనిల్ కుమార్, రవికాంత్, కుడిది వేణుగోపాల్, బత్తుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### రెడ్ కలర్ డ్రస్‌లో

# క్రేజీ ఫోటోలు షేర్ చేసింది అందాల అవికా




చిన్నారి పెల్లి కూతురు సీరియల్ తో మంచి క్రేజ్ తెచ్చుకుంది అందాల భామ అవికా గోర్. ఆతర్వాత హీరోయిన్ గా మరి లు చేసింది. ఉయ్యాలా జంపాల తో హీరోయిన్ గా పరిచయం అయ్యింది అవికా గోర్ తొలి తో మంచి విజయాన్ని అందుకుంది.చిన్నారి పెల్లి కూతురు సీరియల్ తో మంచి క్రేజ్ తెచ్చుకుంది అందాల భామ అవికా గోర్. ఆతర్వాత హీరోయిన్ గా మరి లు చేసింది.ఉయ్యాలా జంపాల తో హీరోయిన్ గా పరిచయం అయ్యింది అవికా గోర్ తొలి తో మంచి విజయాన్ని అందుకుంది.ఆతర్వాత చూపిస్తా మామ అనే తో మరో హిట్ అందుకుంది అవికా గోర్. ఆ తర్వాత వరుసగా లు చేసినా కూడా సాలిడ్ హిట్ అందుకోలేదు.తెలుగుతో పాటు హిందీలోనూ లు చేస్తుంది ఈ చిన్నది. లే కాదు వెబ్ సిరీస్ లోనూ నటిస్తుంది అవికా.ఇక సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉండే ఈ అమ్మడు. తాజాగా కొన్ని ఫోటోలు షేర్ చేసింది. ఈ ఫోటోలు కుర్రకారును ఆకట్టుకుంటున్నాయి.

## నినాదం సినిమా

### షూటింగ్ కి ముందే వార్ 2 ఆటంకాలు..

# తారక్ ఎలా ఎదుర్కొనబోతున్నారు..?



వార్ 2 ఇంకా మొదలే కాలేదు అప్పుడే ఆ కు ఎన్నో ఆటంకాలు వస్తూనే ఉన్నాయి. ఓ వైపు జూనియర్ ఎన్టీఆర్ బాలీవుడ్‌లో అడుగు పెడుతున్నారంటూ అభిమానులు సంతోషిస్తున్న వేళ..వార్ 2 కు అసలైన సవాళ్లు ఎదురవుతున్నాయి. అది తలుచుకుంటేనే ఫ్యాన్స్‌కు నిద్ర పట్టట్లేదు. మరి వార్ 2 ముందున్న ఆ సవాళ్ళు ఏంటి.. వాటిని తారక్ ఎలా ఎదుర్కొనబోతున్నారు..?వార్ 2 ఇంకా మొదలే కాలేదు అప్పుడే ఆ కు ఎన్నో ఆటంకాలు వస్తూనే ఉన్నాయి. ఓ వైపు జూనియర్ ఎన్టీఆర్ బాలీవుడ్‌లో అడుగు పెడుతున్నారంటూ అభిమానులు సంతోషిస్తున్న వేళ.. వార్ 2 కు అసలైన సవాళ్లు ఎదురవుతున్నాయి. అది తలుచుకుంటేనే ఫ్యాన్స్‌కు నిద్ర పట్టట్లేదు. మరి వార్ 2 ముందున్న ఆ సవాళ్ళు ఏంటి.. వాటిని తారక్ ఎలా ఎదుర్కొనబోతున్నారు..?జూనియర్ ఎన్టీఆర్ కెరీర్‌కు ఇప్పుడు ఈ పాట అతికినట్లు సరిపోతుంది. డోన్ట్ స్టాప్ అంటూ లక్ష్యం వైపు దూసుకుపోతున్నారు తారక్. వరస విజయాలతో ఈయన మార్కెట్ భారీగానే పెరిగింది. కాకపోతే మునపట్లా జోరు మాత్రం చూపించడం లేదు. గత ఆరేళ్లలో ఎన్టీఆర్ నుంచి వచ్చిన లు అరవింద సమేత, ట్రిపుల్ ఆర్ మాత్రమే. ఇప్పుడు దేవరతో బిజీగా ఉన్నారు ఎన్టీఆర్.దేవర షూటింగ్ వేగంగా జరుగుతుంది. అయితే అనిరుధ్ సంగీతం ఆలస్యం కావడం.. ఏపీలో ఎన్నికలు.. ఇలా రకరకాల కారణాలతో ఎప్రిల్ 5న దేవర రావట్లేదు. 2024లోనే ఈ రావడం ఖాయం కానీ డేట్ ఇంకా కన్ఫర్మ్ కాలేదు.ఇదిలా ఉంటే దీని తర్వాత వార్ 2కు కమిటయ్యారు తారక్. హృతిక్ రోషన్ మరో హీరోగా నటిస్తున్న ఈ చిత్రానికి అయన్ ముఖర్జీ దర్శకుడు.ఒకప్పుడు ఇండియా పాకిస్థాన్ కథలకు కాసుల వర్షం కురిసేది.కానీ ఈ మధ్య దానిపై ఆడియన్స్‌కు ఆసక్తి తగ్గుతుంది. గతేడాది పఠాన్ 1000 కోట్లు వసూలు చేస్తే.. ఇండో పాక్ నేపథ్యంలోనే వచ్చిన టైగర్ 3కి 300 కోట్లు కూడా రాలేదు.. తాజాగా ఫైటర్ ఓపెనింగ్స్ ఏమంత గొప్పగా లేవు. ఈ నేపథ్యంలో వార్ 2 ఇంకో పాక్ నేపథ్యమైతే అయన్ ముఖర్జీ ముందే కాదు.. తారక్, హృతిక్ ముందు కూడా పెద్ద సవాల్ ఉన్నట్లే.

## చిరుని వరించిన మరో అరుదైన గౌరవం

చిరంజీవికి మరో అరుదైన గౌరవం దక్కింది. ఆయన కెరీర్‌లో మరో కలికితురాయి చేరింది.. దేశ రెండో అత్యున్నత పురస్కారం మెగాస్టార్ చెంత చేరింది. మరి ఈ వేడుకను ఇండస్ట్రీ ఎలా సెలబ్రేట్ చేయబోతున్నారు..పద్మ భూషణ్ మాదిరే విభూషణ్‌ను కూడా పండగలా జరపబోతున్నారా..? తెలుగులో చిరు కంటే ముందు పద్మ విభూషణుడు ఎవరు..?చిరంజీవికి మరో అరుదైన గౌరవం దక్కింది. ఆయన కెరీర్‌లో మరో కలికితురాయి చేరింది.. దేశ రెండో అత్యున్నత పురస్కారం మెగాస్టార్ చెంత చేరింది. మరి ఈ వేడుకను ఇండస్ట్రీ ఎలా సెలబ్రేట్ చేయబోతున్నారు.. పద్మ భూషణ్ మాదిరే విభూషణ్‌ను కూడా పండగలా జరపబోతున్నారా..? తెలుగులో చిరు కంటే ముందు పద్మ విభూషణుడు ఎవరు..?మెగాస్టార్ చిరంజీవి.. ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేని పేరు.. తెలుగు చరిత్రలో తనకంటూ ఓ పుస్తకాన్ని రచించుకున్న నటుడు ఈయన.. ఎందరో మహామహులు ఇండస్ట్రీని ఏలేస్తున్న సమయంలో.. ఎలాంటి అండ లేకుండా వచ్చి కోట్లాది మందికి తనే అండగా నిలిచిన శిఖరం చిరంజీవి.



# రౌడీ హీరో విజయ్ దూకుడు

**ఏడాది వ్యవధిలో మూడు సినిమాలు విడుదల.!**

హిట్టు ఫ్లాపులతో మాకు పనిలేదమ్మా.. దర్శకుడు వచ్చాడా.. కథ చెప్పాడా.. ఓకే చేసామా.. పని పూర్తి చేసామా అన్నట్లుండాలి. ఇప్పుడు విజయ్ దేవరకొండ ఫాలో అవుతున్న రూట్ ఇదే.నిర్మాతలు కూడా ఈయన కోసం క్యూ కడుతున్నారు. ప్రస్తుతం ఒకటి రెండు కాదు ఏకంగా అరడజన్ లు చేస్తున్నారు. మరి విజయ్ లైనప్ ఏంటో ఓ సారి చూసేద్దామా..? లైగర్‌కు ముందు రెండేళ్లకు పైగానే గ్యాప్ తీసుకున్నారు విజయ్.. అలాగే అది విడుదలయ్యాక కూడా ఏడాదికి పైగా గ్యాప్ తీసుకున్నారు.హిట్టు ఫ్లాపులతో మాకు పనిలేదమ్మా.. దర్శకుడు వచ్చాడా.. కథ చెప్పాడా.. ఓకే చేసామా.. పని పూర్తి చేసామా అన్నట్లుండాలి. ఇప్పుడు విజయ్ దేవరకొండ ఫాలో అవుతున్న రూట్ ఇదే. నిర్మాతలు కూడా ఈయన కోసం క్యూ కడుతున్నారు. ప్రస్తుతం ఒకటి రెండు కాదు ఏకంగా అరడజన్ లు చేస్తున్నారు.మరి విజయ్ లైనప్ ఏంటో ఓ సారి చూసేద్దామా..? లైగర్‌కు ముందు రెండేళ్లకు పైగానే గ్యాప్ తీసుకున్నారు విజయ్.. అలాగే అది విడుదలయ్యాక కూడా ఏడాదికి పైగా గ్యాప్ తీసుకున్నారు. దాంతో ఈ గ్యాప్ ఇకపై ఉండకూడదని ఫిక్సయ్యారు రౌడీ హీరో.అందుకే వరస మూవీస్ సైన్ చేస్తూనే ఉన్నారు. గతేడాది ఖుషి తో ఓకే అనిపించిన ఈయన.. 2024లో ఎట్టి పరిస్థితుల్లోనూ కనీసం 3 లు విడుదల చేయాలని కంకణం కట్టుకున్నారు. వరస లు సైన్ చేయడమే కాదు.. వాటిని అంతే వేగంగా పూర్తి చేస్తున్నారు కూడా.ఇప్పటికే పరశురామ్‌తో చేస్తున్న ఫ్యామిలీ స్టార్ చివరి దశకు వచ్చేసింది. ఈ ఎప్రిల్ 5న విడుదలయ్యే అవకాశం ఉంది. మరోవైపు గౌతమ్ తిన్ననూరి ప్రాజెక్ట్ సైతం వేగంగానే జరుగుతుంది. ఫ్యామిలీ స్టార్ కోసం దీన్ని హెూల్డ్‌లో పెట్టిన విజయ్.. మార్చ్ నుంచి రీ స్టార్ట్ చేయనున్నారు.ఇందులో శ్రీలీల తప్పుకుందనే వచ్చినా అందులో నిజం లేదని తేల్చేసారు నిర్మాతలు. ముందుగా చెప్పినట్లుగానే శ్రీలీలే ఇందులో హీరోయిన్. గౌతమ్ రెండు భాగాలుగా రానున్నట్లు తెలుస్తుంది. ఇందులో ఫస్ట్ పార్ట్ 2024లోనే విడుదల కానుంది..రెండో భాగం వచ్చే ఏడాది వచ్చే ఛాన్స్ ఉంది. ఈ లో పోలీస్ ఆఫీసర్‌గా నటిస్తున్నారు విజయ్. ఫ్యామిలీ స్టార్, గౌతమ్ లు సెట్స్‌పై ఉండగానే.. విజయ్‌తో మరో రెండు ప్రాజెక్ట్స్ ప్లాన్ చేస్తున్నారు దిల్ రాజు.రాజావారు రాణివారు ఫేమ్ రవికిరణ్ కోలాతో ఓ .. ఇంద్రగంటి ప్రాజెక్ట్ చర్చల్లో ఉంది. దాంతో పాటు మైత్రి మూవీ మేకర్స్‌లో టాక్సీవాలా ఫేమ్ రాహుల్ సంక్రీత్యన్‌తో ఒకటి.. మలయాళం దర్శకుడు టినూ పప్పచ్చన్‌తో మరో ప్లాన్ చేస్తున్నారు. మొత్తానికి మరో మూడేళ్ల వరకు విజయ్ డైరీ ఫుల్ అయిపోయింది.

# నితిన్‌కు సెంటిమెంట్ కలిసొస్తుందా.?



నితిన్‌కు మళ్లీ అదే సెంటిమెంట్ రిపీట్ అవుతుందా..? వరస ఫ్లాపులతో ఇబ్బంది పడుతున్న ఈ మీడియం రేంజ్ హీరో మళ్లీ ఫామ్‌లోకి వచ్చేదెప్పుడు..? ఇన్ని డిజాస్టర్స్ మధ్య కూడా వెంకీ కుడుముల తో కచ్చితంగా గట్టెక్కుతానని అంత ధీమాగా ఎందుకు కనిపిస్తున్నారు..?దానివెనక ఉన్న మర్మమేంటి..? ఓ హిట్ కొడితే రెండు మూడు ఫ్లాపులు ఇచ్చే హీరోలు మన దగ్గర చాలా మంది ఉన్నారు. అందులో అందరికంటే ముందు వచ్చే హీరో నితిన్. ఒక్క హిట్ అలా కొడతారో లేదో వెంటనే ఆ హిట్‌ను మరిపించే ఫ్లాపులు ఇవ్వడం ఈ హీరో స్పెషాలిటీ.నితిన్‌కు మళ్లీ అదే సెంటిమెంట్ రిపీట్ అవుతుందా..? వరస ఫ్లాపులతో ఇబ్బంది పడుతున్న ఈ మీడియం రేంజ్ హీరో మళ్లీ ఫామ్‌లోకి వచ్చేదెప్పుడు..? ఇన్ని డిజాస్టర్స్ మధ్య కూడా వెంకీ కుడుముల తో కచ్చితంగా గట్టెక్కుతానని అంత ధీమాగా ఎందుకు కనిపిస్తున్నారు..?దానివెనక ఉన్న మర్మమేంటి..? ఓ హిట్ కొడితే రెండు మూడు ఫ్లాపులు ఇచ్చే హీరోలు మన దగ్గర చాలా మంది ఉన్నారు. అందులో అందరికంటే ముందు వచ్చే హీరో నితిన్. ఒక్క హిట్ అలా కొడతారో లేదో వెంటనే ఆ హిట్‌ను మరిపించే ఫ్లాపులు ఇవ్వడం ఈ హీరో స్పెషాలిటీ.2020లో భీష్మ తర్వాత మళ్లీ ఇప్పటి వరకు హిట్ కొట్టలేదీయన. 5 లు చేస్తే.. అన్నింటి ఫలితాలు ఒక్కటే.. అదే ఫ్లాప్. భీష్మ తర్వాత నితిన్ నటించిన చెక్, రంగ్ దే, మ్యాస్ట్రో, మాచర్ల నియోజకవర్గం, ఎక్స్ ట్రా ఆర్డినరీ మ్యాన్ ఫ్లాప్ అయ్యాయి.డిసెంబర్‌లో విడుదలైన ఎక్స్ ట్రా ఆర్డినరీ మ్యాన్‌కు టాక్ బాగానే వచ్చినా.. కలెక్షన్లలో మాత్రం అది కనబడలేదు. దాంతో నితిన్ ఆశలన్నీ ఇప్పుడు వెంకీ కుడుముల పైనే ఉన్నాయి. ఈ చిత్రంతో హిట్ కొడతాననే ధీమాతోనే ఉన్నారీయన.నితిన్ కాన్ఫిడెన్స్ వెనక ఓ సెంటిమెంట్ కూడా లేకపోలేదు. వెంకీ కుడుములతో నితిన్‌కు ఇది రెండో . ఈ కాంబినేషన్‌లో వచ్చిన భీష్మ సూపర్ హిట్ అయింది. ఈ కు ముందు కూడా నితిన్ వరస ఫ్లాపుల్లోనే ఉన్నారు.లై, ఛల్ మోహన్ రంగా, శ్రీనివాస కళ్యాణం లాంటి డిజాస్టర్స్ తర్వాత భీష్మ వచ్చి హిట్ అయింది.. ఇప్పుడూ ఇదే రిపీట్ అవుతుందని నమ్ముతున్నారు నితిన్. ఈసారి మూడు కాదు.. ఏకంగా 5 ఫ్లాపులున్నాయి.అప్పుడు ఎలాగైతే తనను ఫ్లాపుల నుంచి వెంకీ కుడుముల గట్టెక్కించారో.. మళ్లీ ఇప్పుడు అదే మ్యాజిక్ చేస్తారని నమ్ముతున్నారు నితిన్. ఇందులో ముందు రష్మిక మందన్నను హీరోయిన్‌గా తీసుకున్నా.. ఆమె డేట్స్ అడ్జస్ట్ కాకపోవడంతో శ్రీలీలను తీసుకున్నారు. సమ్మర్‌లో ఈ విడుదల కానుంది.

### రాబోయే 1000 కోట్ల

# సినిమా ఏది..?




ఒకప్పుడు 1000 కోట్లు అంటే ఆశ్చర్యంగానే కాదు అసాధ్యంగా చూసేవాళ్ళు. కానీ ఇప్పుడది చాలా ఈజీ అయిపోయింది. మరీ ముఖ్యంగా సౌత్ లు 1000 కోట్లు వసూలు చేయడం అలవాటుగా చేసుకున్నాయి.కానీ తర్వాత ఏ కు 1000 కోట్లు రాలేదు.. సలార్ వస్తుందనుకున్నా మిస్ అయిపోయింది. మరి రాబోయే 1000 కోట్ల ఏది..? మన దగ్గర ఏది ఆ క్లబ్‌లో చోటు సంపాదించబోతోంది..?ఒకప్పుడు 1000 కోట్లు అంటే ఆశ్చర్యంగానే కాదు అసాధ్యంగా చూసేవాళ్ళు. కానీ ఇప్పుడది చాలా ఈజీ అయిపోయింది. మరీ ముఖ్యంగా సౌత్ లు 1000 కోట్లు వసూలు చేయడం అలవాటుగా చేసుకున్నాయి. కానీ తర్వాత ఏ కు 1000 కోట్లు రాలేదు.. సలార్ వస్తుందనుకున్నా మిస్ అయిపోయింది. మరి రాబోయే 1000 కోట్ల ఏది..? మన దగ్గర ఏది ఆ క్లబ్‌లో చోటు సంపాదించబోతోంది..?బాహుబలి 2 ఏ ముహూర్తంలో 1000 కోట్లు దాటిందో తెలియదు కానీ అప్పటి నుంచి ఇండియన్ కు.. అది ఒక అలవాటుగా మారిపోయింది. రాజమౌళి ఈ క్లబ్‌లో రెండుసార్లు చేరిపోయారు.దాదాపు 1280 కోట్లు వసూలు చేసింది. దీని తర్వాత కేజీఎఫ్ చాప్టర్ 2.. 1200 కోట్లు కొల్లగొట్టి సౌత్ నుంచి మూడో గా నిలిచింది. కేవలం సౌత్ కు మాత్రమే సాధ్యమైన 1000 కోట్ల రికార్డును పఠాన్, జవాన్ లతో బాలీవుడ్‌కు పరిచయం చేశారు షారుక్ ఖాన్.